13-7Pg1exHMNWJQE.qxdo/p:13-7Pg1exHMNWJQE.qxd 1/1/02 7:17 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
13-7-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 162 పేజీలు: 12 వెల: 8.00

## ఉత్పత్తి రంగమే ఉపాధికల్పనకు మూలం: ప్రధాని

దక్షిణాదిరాష్ట్రాల అభివృద్ధితోనే 'వికసిత్ భారత్' : అమిత్‌షా 5లో

# అత్యద్భుతంగా క్వాంటం వ్యాలీ

### ప్రపంచ దృష్టిని ఆకర్షించే దిశలో నిర్మాణం
### స్టార్టప్‌లు, పరిశోధన సంస్థలు, హార్డ్‌వేర్, వర్సిటీలకు నిలయం
### రూ.30,000 కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా
### త్వరలోనే నూతన డిఫెన్స్ పాలసీ
### వ్యాలీ జనవరి 1న ప్రారంభించేందుకు ఏర్పాట్లు: సీఎం చంద్రబాబు



**విజయవాడ,జూలై12,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిలో క్వాంటం వ్యాలీ భవనాన్ని ఐకానిక్‌గా నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా భవన నిర్మాణం జరుగుతుందన్నారు.ఇందుకు అను గుణంగా వివిధ నమూనాలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.క్వాంటం వ్యాలీని వచ్చే నిర్దేశిత గడువుకల్లా ప్రారంభించాలనే లక్ష్యంలో భాగంగా ఆయా అంశాలకు సంబంధించి సీఎం చంద్రబాబు చర్చలు నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో క్వాంటం వ్యాలీ భవనంపై అధి కారులతో ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు. 40,000 చదరపు అడుగుల్లో చేపట్టే ఈ భవన నిర్మాణానికి సంబంధించిన నమూనాలు పరిశీలిస్తున్నామన్నారు. ప్రపంచ దృష్టిని ఆకర్షించే దిశలో ఈ భవనం ఉంటుందన్నారు. అమరావతి క్వాంటం వ్యాలీ ఆకృతి గురించి విశ్వవ్యాప్తంగా చర్చ జరిగే దిశలో భవనాలు ఉండాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. నమూనా ఎంపికపై 2 సార్లు అధికారులతో చర్చించారు. మరో వారంలో నమూనా ఎంపిక కొలిక్కి తేవాలని ప్రభుత్వం భావిస్తోంది. 2026 జనవరి ఒకటో తేదీన అమరావతిలో క్వాంటం వ్యాలీ ప్రారంభి చనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. 156 క్యూబిట్‌ల క్వాంటం టూ కంప్యూటర్‌ను ఏర్పాటు చేసేందుకు ఐబీఎం సంస్థ డీపీఆర్‌ను ప్రభుత్వానికి అందించింది. అమరావతి క్వాంటం వ్యాలీలో కంప్యూటర్ పరిశోధన అభివృద్ధి కేంద్రాన్ని ఐబీఎం సంస్థ ఏర్పాటు చేయనుంది. దీనికోసం ప్రస్తుతం అమ రావతిలో 40,000 చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్న భవనాన్ని నిర్మిస్తుంది.

**లైటింగ్ శబ్దాలు వినిపించకుండా:** క్వాంటం కంప్యూటర్ గాల్లోని కాంతి కణం ఫోటాన్ ఆధారంగా పనిచేస్తుంది. ఈ దృష్ట్యా ప్రత్యేకమైన భద్రతతో కూడిన వాతావరణం ఉండాలి. క్వాంటం కంప్యూటర్ ఉన్న గదిలోకి వెంట్రుక మందం ఖాళీ నుంచి గాలి వెళ్లినా వేవ్స్ తగిలినా ప్రాసెసర్‌పై ప్రభావం పడి వచ్చే ఫలితం మారిపోతుంది. కంప్యూటర్ ఏర్పాటుచేసే గది చుట్టూ గోడలు నిర్మిస్తూ ఐసోలేట్ చేసుకుంటూ వస్తారు. బయటి నుంచి లైటింగ్ శబ్దాలు వినిపించకుండా ఇన్సులేషన్‌తో గది నిర్మాణం ఉంటుంది. కొన్ని లేయర్ల నిర్మాణాల తర్వాత క్వాంటం కంప్యూటర్ ఉండే ప్రాంతం ఉంటుంది. అందులో 273 డిగ్రీల ఉష్ణోగ్రత నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తారు. కంప్యూటర్‌లో వినియోగించే ప్రతి చిన్న విడిభాగానికి ఒక శాస్త్రవేత్త ఉంటారు. క్వాంటం ఫిజిక్స్, క్వాంటం సెన్సింగ్ వంటి వివిధ సాంకేతికతల మేళవింపుతో క్వాంటం కంప్యూటర్ తయారవుతుంది. ఇక్కడి నుంచే క్లౌడ్ ద్వారా ప్రపంచం మొత్తానికి క్వాంటం సేవలను సంస్థ అందిస్తుంది. ఐబీఎం సంస్థ తయారు చేసే క్వాంటం కంప్యూటర్‌లో వినియోగించే సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ డిజైన్ల తయారీ అనుబంధ యూనిట్లు కూడా ప్రస్తుతం ఏర్పాటు చేసేందుకు వీలుగా స్పేస్‌ను కేటాయించనున్నారు.దశల వారీగా 90లక్షల చదరపు అడుగుల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలన్నదే లక్ష్యమని సీఎం అధికారులకు నిర్దేశించారు. హైద రాబాద్‌లో హైటెక్ సిటి మాదిరే ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో డెవలపర్ల భవనాలను నిర్మించి వివిధ కంపెనీలకు స్పేస్ లీజుకు ఇవ్వనున్నారు. భవనాల నిర్మాణానికి ముందుకు వచ్చే సం స్థలకు క్వాంటంవ్యాలీలో ప్రభుత్వం భూములను ఇస్తుంది. >>2

# 15, 16న సీఎం ఢిల్లీకి

### అమిత్‌షా సహా పలువురు కేంద్ర మంత్రులతో భేటీ
### సిఐఐ బిజినెస్ మీట్‌లో పాల్గొననున్న సిఎం

**విజయవాడ,జూలై 12,ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15,16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతోన్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర గ్రాంట్లపై సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించనున్నారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వశాఖతో సీఎం చర్చలు జరుపనున్నారు. 15వ తేదీ ఉదయం అమరావతి నుంచి ఢిల్లీ వెళ్లనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీ కానున్నారు. అదే రోజు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, ఢిల్లీ మెట్రో రైల్ ఎండీలతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. సాయంత్రం 4.30 గంటలకు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో >>2

# 5 సిటీలకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు

### విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి. గుంటూరు ఎంపిక
### ప్రకటించిన కేంద్రం

**విజయవాడ జులై 12 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం వివిధ కేటగిరీల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులను ప్రకటించింది. ఆంధ్ర ప్రదేశ్‌లోని విశాఖపట్నం, రాజమహేంద్ర వరం,విజయవాడ , తిరుపతి, గుంటూరుకు అవార్డులు దక్కాయి. జాతీయ స్థాయిలో స్పెషల్ కేటగిరీ మినిస్టీరియల్ అవార్డును విశాఖ నగరం దక్కించుకుంది. రాష్ట్ర స్థాయిలో మినిస్టీరియల్ అవార్డుకు రాజమ హేంద్రవరం ఎంపికైంది. స్వచ్ఛ సూపర్‌లీగ్ సిటీస్ విభాగంలో విజయవాడ, గుంటూరు, తిరుపతి నగరాలు >>2

## పోలీసు విచారణకు హాజరైన వల్లభనేని

**విజయవాడ,జూలై12,ప్రభాతవార్తప్రతినిధి:** గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ తీవ్ర జ్వరంలోనూ శనివారం విచారణకు హాజరయ్యారు. మైనింగ్ కేసులో ప్రతి నెలలో రెండవ శనివారం ఆయన పోలీస్ స్టేషన్‌కు హాజరు కావాల్సి ఉంది. ఆయన ముక్కు రంధ్రం పూడిపోవడంతో శ్వాస తీసుకోవడానికి సమస్య ఏర్పడగా ప్రయివేట్ ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించు కున్నారు. ఆపరేషన్ తర్వాత గుండె సమస్య వచ్చినట్లు అనుమానించిన డాక్టర్లు శనివారం ఉదయం ఆయనకు ఎన్జీయోగ్రామ్ చేశారు. ఈ క్రమంలో తీవ్ర జ్వరానికి లోన య్యారు. అయినా కోర్టు ఆదేశాల >>2



నది వద్ద వివరాలు సేకరిస్తున్న పోలీసులు

# తుంగభద్రలో భక్తుల గల్లంతు

### గాలిస్తున్న పోలీసులు

**మంత్రాలయం, జూలై12, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలోని తుంగభద్ర నదిలో ముగ్గురు యువ భక్తులు గల్లంతైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం హాసన్‌కు చెందిన రంగనాథ్, హేమంత్, దర్శన్, నారాయణ, సచిన్, అజిత్, ప్రమోద్ స్నేహితులు. వారు మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనానికి శనివారం వచ్చారు. స్నేహితు లతో కలిసి తుంగభద్ర నదిలో స్నానం చేసేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు సచిన్, ప్రమోద్, అజిత్ అనే యువ భక్తులు గల్లం తయ్యారు. సమాచారం తెలుసుకున్న మంత్రాలయం ఎస్ఐ శివాంజల్, >>2



శనివారం టిటిడి అధికారులతో సమావేశమైన దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

# విజయవాడ దుర్గమ్మ గుడికి మరో రోడ్డు మార్గం

### నిరుద్యోగ అర్చకులకు రూ.3వేలు భృతి
### శ్రీవాణిట్రస్ట్ నిధులు ఆలయాలకు విడుదల చేయాలి
### టిటిడి, దేవాదాయశాఖ సమావేశంలో మంత్రి ఆనం

**తిరుమల.జూలై 12ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని దేవాలయాల అభివృద్ధిలో భాగంగా విజయవాడకనకదుర్గమ్మ ఆలయానికి భక్తులు సులభంగా చేరుకునేందుకు మరోఘాట్‌రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు రాష్ట్రదేవదాయశాఖమంత్రి ఆనంరామనారాయణరెడ్డి తెలిపారు. ఇందుకు టిటిడి సహకారం కావాలని కోరామన్నారు. దేవాదాయచట్టం ప్రకారం గతంలో 5శాతం ఉన్న కామన్ గుడ్‌ఫండ్(సిజిఎఫ్)ను 9శాతానికి పెంచడం జరిగిందన్నారు. 9శాతం సిజిఎఫ్ నిధులను టిటిడి నుండి తీసుకోవాల్సిన నిబంధనలు ఉన్నాయని కీలక వ్యాఖ్యలు >>2

# 15న శుక్లా భూమిపైకి

**ఫ్లోరిడా(నాసా),జూలై 12:** యాక్సియం 4 మిషన్ లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా సహా మరో ముగ్గురు 18 రోజుల యాత్ర అనంతరం జులై 15న భూమ్మీదకు తిరిగి రాను న్నారు. జూలై 15న ఐఎస్ఎస్‌ను వీడి కాలి ఫోర్నియా తీరంలో వ్యోమగాములు ల్యాండ్ అవ్వ నున్నారు. వెంటనే నలుగురు వ్యోమగాములను వారం రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించ నున్నట్లు అధికారులు తెలిపారు. క్రూ డ్రాగన్ అంతరిక్ష నౌకను తొలగించిన జూలై 15న మధ్యా హ్నం 3 గంటలకు కాలిఫోర్నియా తీరం సమీ పంలో ముగ్గురు వ్యోమగాములు ల్యాండ్ అవు తారని ఇస్రో తెలిపింది. ల్యాండింగ్ తర్వాత భూ వాతావరణానికి వారి శరీరాలు అలవాటుపడేం దుకు వీలుగా వైద్యాధికారుల పర్యవేక్షణలో సుమారు 7 రోజులు పునరావాసంలో ఉంటారని పేర్కొంది. వారం రోజుల పాటు ఇస్రోకు చెందిన వైద్యాధికారులు వ్యోమగాముల ఆరోగ్యం, ఫిట్‌నెస్ నిరంతరం పర్యవేక్షిస్తారని వెల్లడించింది. అంతరిక్షం నుంచి భూమికి బయల్దేరే ముందు కూడా వారికి పలు ఆరోగ్య పరీక్షలను నిర్వహిస్తారని స్పష్టం చేసింది. శుభాంశు శుక్లా మంచి ఆరోగ్యంగా, ఉత్సాహంతో ఉన్నారని వెల్ల డించింది. కాగా, శుభాంశు శుక్లా రోదసీ యాత్ర కోసం ఇస్రో సుమారు రూ. 550 కోట్లు ఖర్చు చేసింది. అతడి యాత్ర అనుభవం 2027లో మానవ అంతరిక్ష ప్రయాణ కార్యక్రమం గగన్ యాన్‌ను ప్లాన్ చేయడంలో, అమలుకు పనికొస్తుందని భావిస్తోంది. మరోవైపు, డ్రాగన్ వ్యోమ నౌక 580 పౌండ్ల కంటే ఎక్కువ కార్గోతో భూమ్మీదకు తిరిగి వస్తుందని నాసా తెలిపింది. ఇందులో నాసా హార్డ్ వేర్, మిషన్ అంతటా నిర్వహించిన 60 కి పైగా ప్రయోగాల డేటా ఉందని పేర్కొంది. రీహైడ్రేటెడ్ రొయ్యల కాక్ టెయిల్స్, మంచి సహచరులతో స్పేస్ స్టేషన్‌లో మా చివరి కొన్ని రోజులను ఆస్వాదిస్తున్నాము అని యాక్సియం 4 మిషన్ కమాండర్ పెగ్గీ విట్సన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. కాగా, శుభాంశు శుక్లా తోటి వ్యోమగాములకు పార్టీ ఇచ్చారు. తన వెంట తెచ్చిన క్యారెట్ హల్వా, మామిడి తాండ్ర ను వ్యోమగాములకు వడ్డించారు. అలాగే మైక్రో ఆల్గే అనే సూక్ష్మజీవులపై ప్రయోగం చేశారు. వీటికి జీరో గ్రావిటీలో ఆహారం, ఆక్సి జన్, జీవ ఇంధనాలను ఉత్పత్తి చేసే >>2



కాలిఫోర్నియా తీరంలో వ్యోమగాముల లాండింగ్

### వారం రోజులు క్వారంటైన్‌లోనే

# నిందితుల ఆస్తుల జప్తునకు ఎసిబికోర్టు అనుమతి

### మద్యం కుంభకోణం కేసు
### ప్రతివాదులకు ఆగస్టు 1 లోగా నోటీసు ఇవ్వాలని ఆదేశాలు

**విజయవాడ,జూలై12,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం రేపుతున్న మద్యం కుంభ కోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసులో నిందితులుగా ఉన్నవారి ఆస్థుల జప్తునకు ఏసీబీ కోర్టు అనుమతినిచ్చింది. రూ.32 కోట్ల విలువైన ఆస్థులను సీజ్ చేసేందుకు అనుమతి ఇస్తూ ఈ రోజు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతివా దులకు ఆగస్ట్ ఒకటో తేదీ లోపు నోటీసులు ఇవ్వాలని దర్యాప్తు అధికారిని ఏసీబీ కోర్టు ఆదేశించింది. గతంలో ఎన్నికల సమయంలో చిల్లకల్లు వద్ద పట్టుబడిన రూ.8 కోట్ల నగదు సహా డిస్టిలరీలు,నిందితుల అనుమానాస్పద లావాదేవీలకు సంబంధించిన ఆస్థులు ఉన్నాయి. వైసిపీ ప్రభుత్వ హయాంలో మద్యం సేకరణ,పంపిణీ మరియు ధరల నిర్ణయంలో భారీ అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై సిట్ దర్యాప్తు చేస్తోంది. మద్యం స్కాంలో ఇప్పటికే చాలా మందిని అరెస్ట్ చేసి విచారించింది. విశ్రాంత ఐఎఎస్ అధికారి రజత్ భార్గవకి సిట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. కుంభకోణానికి సంబంధించిన మరిన్న డీటెయిల్స్ వెలికితేసే దిశగా సిట్ ప్రయత్నిస్తోంది. మరోవైపు మద్యం కుంభకోణం కేసులో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట దక్కింది. మద్యం కేసులో తనపై సిట్ నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోరుతూ మోహిత్‌రెడ్డి హైకోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌పై విచారణ జరిపింది. బుధవారం వరకు ఆయనపై ఎలాంటి కఠిన చర్యలేవీ తీసుకోవద్దని సిట్‌ను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ ఈ నెల 16వ తేదీకి వాయిదా వేసింది.

### సిట్ విచారణకు హాజరుకాని విజయసాయి

మద్యం కుంభకోణం కేసులో సిట్ విచారణకు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి హాజరు కాలేదు, మరో రోజు వస్తానని సిట్‌కు విజయసాయిరెడ్డి తెలిపారు.వాస్తవానికి లిక్కరు స్కామ్‌లో మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి శనివారం విచా రణకు హాజరుకావాల్సి ఉంది. అయితే త >>2

# రాష్ట్రంలో ప్రజాస్వామ్య హననం

### కృష్ణా జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారికతో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించిన జగన్

**విజయవాడ,జూలై12,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా జెడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారికపై టీడీపీ.జనసేన కార్యకర్తలు దాడి చేసినట్లు వైకాంగ్రెస్ పార్టీ నేతలు,కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.ఆమె గుడివాడలో జరిగే పార్టీ కార్యక్రమానికి వెళ్తుండగా టీడీపీ, జనసేనకార్యకర్తలు ఆమె కారును చుట్టి ముట్టి అడ్డుకున్నారు.ఆమెను వెనక్కి తిరిగి వెళ్ళాలని ఆందోళన చేసారు. ఈ క్రమంలో పోలీసు వారిని చెదరగొట్టి ఆమె వాహనాన్ని పంపించినట్లు సమాచారం.ఈఘటనను వైకాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా ఆక్షేపిస్తున్నాయి.ఈ క్రమంలో కృష్ణా జిల్లా జెడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారికతో ఫోన్‌లో జగన్ మాట్లాడారు. ఆమెను పరామర్శించారు. ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్న జగన్ దాడిని తీవ్రంగా ఖండించారు. ఉద్దేశపూర్వ కంగా చంద్రబాబు ప్రోత్సాహంతో గుడివాడలో టీడీపీ, జనసేన >>2

# న్యాయాధికారుల ఇంటి పనులు దిగువ సిబ్బంది విధుల్లో భాగమే

**విజయవాడ,జులై 12,ప్రభాతవార్త ప్రతినిధి:** న్యాయాధికారుల ఇంటి పనులు ఆఫీసు సబార్టినేట్ల(దిగువ సిబ్బంది)విధుల్లో భాగం కావంటూ పిటీషనర చేస్తున్న వాదనను అంగీకరించలేమని హైకోర్టు స్పష్టం చేసింది. న్యాయాధికారుల ఇళ్ళల్లో పనిచేసేందుకు కొంత మంది ఆఫీసు సబార్టినేట్లు ఉండే విధానం జిల్లా న్యాయవ్యవస్థలో ఉందని హైకోర్టు పేర్కొంది. ఈ విషయంలో న్యాయాధికారుల నుంచి వేధింపులు ఎదురైతే ఫిర్యాదులు చేయవచ్చని, వాటిపై తగిన చర్యలు తీసుకుంటారని వెల్లడించింది. కొందరు న్యాయాధికారుల అనుచిత ప్రవర్తన కారణంగా ఆఫీసు సబార్టినేట్ల విధులు మార్చలేమని స్పష్టం చేస్తూ వ్యాజ్యాన్ని కొట్టివేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఆర్.రఘునందనరావు,జస్టిస్ జె.సుమతితో కూడిన ధర్మాసనం ఇటీవల ఈ మేరకు తీర్పు ఇచ్చింది. దిగువ కోర్టులలో పనిచేసే నాలుగో తరగతి ఉద్యోగులకు న్యాయాధికారుల ఇళ్ళల్లో పనులు అప్పగించకుండా >>2

# వెలుగులోకి మరో భయానక కొవిడ్ వైరస్

### 30% కేసులకు కొత్త 'స్ట్రాటస్' వేరియంట్ మూలం

**న్యూఢిల్లీ, జూలై 12:** ప్రమాదకరమైన కరోనా వైరస్ మళ్లీ విజృంభిస్తోంది. కొత్తగా స్ట్రాటస్ అనే కొవిడ్-19 ఉపవైరస్ వెలుగులోకి వచ్చింది. వ్యాక్సిన్లద్వారా వచ్చిన రోగనిరోధకశక్తిని కూడా తట్టుకుని వ్యాప్తిచెందుతుందని, అన్ని వయసుల వారిని ఆవహించే ప్రమాదం ఉందని వైద్యరంగ నిపుణులు చెపుతున్నారు. కరోనవైరస్ నిరంతరం పరివర్తనంచెందుతోంది. ప్రపంచ ఆరోగ్యరంగాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. ఎక్స్ఎఫ్‌జి జాతికి స్ట్రాటస్ అనే మారుపేరుపెట్టారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ ఉప వేరియంట్‌ను పర్యవేక్షణలో ఉంచిన వేరియంట్‌గా వెల్లడించింది. ఆగ్నేయాసి యా దేశాల్లో ఈకేసులు విస్తరణకు ఈ స్ట్రాస్ కారణమని తెలిపింది. ఇన్ఫెక్షన్లు వేగంగాపెరుగుతున్నప్పటికీ అనారోగ్యం, మరణాలు తక్కువగా ఉంటాయని చెపుతున్నారు. యుకెలోని ఈకేసుల తీవ్రత ఎక్కువ ఉంది. ఇక్కడ స్ట్రాటస్ కరోనాజాతి అధికా రికంగా ఎక్స్‌ఎఫ్‌జితోపాటు ఎక్స్‌ఎఫ్‌జి.3 >>2

13-7pg2exHMNWJQE.qxd:13-7pg2exHMNWJQE.qxd 1/1/02 7:07 AM Page 1





శనివారం లడాఖ్‌లోని 'లే'లో ప్రసంగిస్తున్న టిబెట్ ఆధ్యాత్మికనేత దలైలామా

## సిద్ధార్థ కౌశల్ రాజీనామాను ఆమోదించిన కేంద్రం



**విజయవాడ,జులై12,ప్రభాతవార్తప్రతినిధి:** సీనియర్ ఐపీఎస్ అధికారి సిద్ధార్థ కౌశల్ రాజీనామాను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. 2012 బ్యాచ్‌కు చెందిన కౌశల్ రెండు రాష్ట్రాల్లో సేవలందించారు. ఇటీవలే వ్యక్తిగత కారణాలతో స్వచ్ఛంద పదవీ విరమణకు నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఇప్పుడు కేంద్రం ఆయన రాజీనామాను అధికారికంగా ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన తీసుకున్న ఈ నిర్ణయం పోలీస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## పీఏసీఎస్‌ల పునర్వ్యవస్థీకరణపై కమిటీ

**విజయవాడ, జులై 12 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల(పీఏసీఎస్‌ల) పునర్వ్యవస్థీకరణ సాధ్యాసాధ్యాలను అంచనా వేయడానికి సహకార శాఖ కమిషనర్ అధ్యక్షతన ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. ఆప్కాబ్ ఎండీ కన్వీనర్‌గా వ్యవహరించే ఈ కమిటీలో నాబార్డు సీజీఎంతో పాటు చిత్తూరు, కృష్ణా జిల్లాల డీసీసీబీ సీఈఓలు సభ్యులుగా ఉంటారు. దేశవ్యాప్తంగా రెండు లక్షల కొత్త బహుళ ప్రయోజన పీఏసీఎస్‌లు డెయిరీ, మత్స్య సహకార సొసైటీలు ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఈ దిశగా రాష్ట్రంలో ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయనున్నారు. నాబార్డు జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా కనీస జనాభా , సాగు విస్తీర్ణం, అనుకూల ప్రాంతం, మౌలిక సౌకర్యాల లభ్యత తదితర అంశాలను కమిటీ పరిశీలిస్తుంది. రాష్ట్రంలో ప్రస్తుతం 2042 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలుండగా, వాటిలో 14 లిక్విడేషన్ దశలో ఉన్నాయి.రాష్ట్రంలోని 2012 పీఏసీఎస్‌లలో కంప్యూటరీకరణ పూర్తయింది. వీటన్నిటినీ ఈ-పీఏసీఎస్‌లుగా మార్చారు. ఇకపై వీటిలో రోజువారీ లావాదేవీలన్నీ ఆన్‌లైన్ విధానంలోనే జరగనున్నాయి.

## ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ల నిలుపుదల గడువు పొడిగింపు

**విజయవాడ,జులై 12,ప్రభాతవార్త ప్రతినిధి:** ఫ్రీ హోల్డ్ భూముల డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ల నిలుపుదల గడువును మరో రెండు నెలలు పొడిగిస్తూ రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి శుక్రవారం ఉత్తర్వులిచ్చారు. వైకాపా హయాంలో నిషిద్ధ జాబితా నుండి ఎసైన్డ్ భూములను తప్పించడంలో భారీగా అక్రమాలు జరిగాయి. వాస్తవంగా ప్రభుత్వం నుంచి భూములు పొంది,20 ఏళ్ళు దాటినవి మాత్రమే నిషిద్ధ జాబితా నుంచి తప్పించాలి. ఆ నిబంధనలకు విరుద్ధంగా సుమారు 5 లక్షల ఎకరాలు తప్పించారు. ఇందులో దాదాపు 25 వేల ఎకరాలకు రిజిస్ట్రేషన్లు జరిగాయి. ప్రభుత్వం వీటిపై లోతుగా విచారణ జరుపుతోంది. మరోవైపు భూ సమస్యల పరిష్కారానికి ఏర్పడిన మంత్రివర్గ ఉపసంఘం ఫ్రీ హోల్డ్ భూముల వ్యవహారంపై ప్రభుత్వానికి అక్టోబరులో తుది నివేదిక అందచేస్తామని తెలిపింది. ఈ క్రమంలో ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ల నిలుపుదలకు ఇంతకుముందు ఇచ్చిన గడువు ముగిసినందున దాని పొడిగింపుపై తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి.

## ఐఐఎం విద్యార్థిని అత్యాచారంకేసులో కొత్త ట్విస్ట్

**కోల్‌కత్తా, జులై 12:** కోల్ కతాలోని ప్రఖ్యాత ఐఐఎం బాయ్స్ హాస్టల్ లో ఓ విద్యార్థి తనపై అత్యాచారం చేశాడంటూ ఓ విద్యార్థిని సంచలన ఆరోపణలు చేయడం తెలిసిందే. తాను మానసిక సమస్యలతో బాధపడుతున్నానని, దాంతో ఆ విద్యార్థి కౌన్సెలింగ్ ఇస్తానని హాస్టల్ కు పిలిచి తనకు మత్తుమందు కలిపిన కూల్ డ్రింక్ ఇచ్చాని ఆ అమ్మాయి తెలిపింది. తాను స్పృహ కోల్పోగా, తనపై అత్యాచారం జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే ఈ వ్యవహారం ఆసక్తికర మలుపు తిరిగింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) కలకత్తా విద్యార్థినిపై అత్యాచారం జరిగిందన్న వార్తలను ఆమె తండ్రి ఖండించారు. తన కుమార్తె ఆటోరిక్షాలో నుంచి పడిపోయిందని, అపస్మారక స్థితిలోకి వెళ్ళిందని ఆయన తెలిపారు. శుక్రవారం రాత్రి 9:34 గంటలకు తనకు ఫోన్ వచ్చిందని, తన కుమార్తెను పోలీసులు రక్షించి ఎస్ఎస్‌కేఎం ఆసుపత్రిలోని న్యూరాలజీ విభాగానికి తరలించారని ఆయన పేర్కొన్నారు. తన కుమార్తెపై ఎటువంటి లైంగిక దాడి జరగలేదని, ఆమెను హింసించలేదని లేదా దురుసుగా ప్రవర్తించలేదని తండ్రి పేర్కొన్నారు.

## యాంటీరేబిస్ వ్యాక్సిన్ కోసం 20 కిలోమీటర్లు నడిచివెళ్లిన 90 యేళ్ల బామ్మ

**నువాపడ(ఒడిశా),జులై 12:** తొంభై ఏళ్ల బామ్మ నడవడమే కష్టం అలాంటిది ఏకంగా 20 కిలోమీటర్లు నడవక తప్పని పరిస్థితి ఏర్పడింది. కుక్క కరవడంతో యాంటీ రేబిస్ వ్యాక్సిన్ కోసం ఆసుపత్రికి నడుచుకుంటూ వెళ్లాల్సి వచ్చింది. వివరాల్లోకి వెళితే ఒడిశాలోని నువాపడ జిల్లాకు చెందిన వృద్ధురాలు మంగల్ బారి మోహరాకు 92 ఏళ్లు అడుగుతీసి అడుగువేయడమే కష్టంగా మారింది. ఈ క్రమంలో మోహరాను ఇటీవల ఓ కుక్క కరిచింది. దీంతో అందుబాటులో ఉన్న వైద్యుడి వద్ద చికిత్స చేయించుకుంది. ప్రాథమిక చికిత్స చేసిన సదరు వైద్యుడు రేబిస్ రాకుండా వ్యాక్సిన్ వేయించుకోవాలని, అ టీకా ప్రస్తుతం తన వద్ద లేదని చెప్పాడు. దీంతో వ్యాక్సిన్ కోసం మోహరా తమ గ్రామానికి సమీపంలోని సీనపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు బయలుదేరింది. దాదాపు పది కిలోమీటర్లకు పైగా దూరం ఉన్న సీనపల్లి వెళ్లేందుకు రవాణా సదుపాయం లేకపోవడంతో చేసేదేంలేక మోహరా కాలినడకనే బయలుదేరింది. ఓవైపు వయోభారం, మరోవైపు కుక్క కరిచిన గాయంతో నడవలేక నడుస్తూ హెల్త్ సెంటర్ ను చేరుకుంది. అక్కడ వ్యాక్సిన్ తీసుకున్నాక తిరిగి నడుచుకుంటూనే గ్రామానికి చేరుకుంది. రాష్ట్రంలో ప్రైవేటు వాహనాల డ్రైవర్లు సమ్మెకు దిగడంతో రెండు రోజులుగా రవాణా సౌకర్యం నిలిచిపోయిందని గ్రామస్థులు తెలిపారు.

## కాలువలోకి దూసుకుపోయిన కారు ముగ్గురు మృతి, ఇద్దరికి తీవ్రగాయాలు

**పాట్నా,జులై 12:** బీహార్‌లోని పాట్నా జిల్లాలోని పాలిగంజ్ సబ్ డివిజన్‌లోని రాణితలాబ్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో శనివారం తెల్లవారుజామున ఒక ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాణితలాబ్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని సరయ్యా గ్రామం సమీపంలో ఒక కారు అదుపు తప్పి కాలువలో పడింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మరణించగా, ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన గురించి సమాచారం అందుకున్న స్థానిక పరిపాలన బృందం, చుట్టుపక్కల ప్రజలు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. జెసిబి సహాయంతో కారును బయటకు తీశారు, కానీ అప్పటికి కారులో ఉన్న ఐదుగురిలో ముగ్గురు చనిపోయారు. ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడగా, వారిని చికిత్స కోసం పాట్నా ఎయిమ్స్‌కు తరలించారు. మృతులను 52 ఏళ్ల నిర్మలా దేవి, 36 ఏళ్ల నీతు సింగ్, 10 ఏళ్ల అస్తితు కుమారిగా గుర్తించారు. వారంతా వైశాలి జిల్లాలోని మహువా ప్రాంతానికి చెందినవారు. గాయపడిన వారిలో నందన్ సింగ్, రిద్ధి సింగ్ ఉన్నారు, వారు చికిత్స పొందుతున్నారు.వారంతా ఒకరి వివాహ వార్షికోత్సవంలో పాల్గొనడానికి ఛత్తీస్‌గఢ్ నుండి వైశాలిలోని హాజీపూర్‌కు వెళుతున్నారు. అప్పుడు ఈ ప్రమాదం జరిగింది. సంఘటన గురించి సమాచారం అందగానే, కుటుంబంలో అరుపులు, ఏడుపులు మిన్నంటాయి. కుటుంబం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది. ఈ సంఘటన గురించి ఎస్‌హెచ్‌ఓ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఉదయం పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని సరయ్యా గ్రామం సమీపంలో కాలువలో కారు బోల్తా పడిందని పోలీసులకు సమాచారం అందిందని, ఆ తర్వాత స్థానికులు, జెసిబి సహాయంతో పోలీసు బృందం కాలువ నుండి కారును బయటకు తీశారని చెప్పారు. కానీ అప్పటికి కారులో ఉన్న ఐదుగురిలో ముగ్గురు చనిపోయారు. ఇద్దరు గాయపడ్డారు. గాయపడిన వారినిఆసుపత్రికి తరలించారు. వారంతా ఛత్తీస్‌గఢ్ నుండి వైశాలికి వెళ్తున్నారని తెలిపారు.

## బంగ్లాదేశ్‌లో తుక్కు వ్యాపారి దారుణ హత్య!

**ఢాకా, జులై 12:** బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో జరిగిన 43 ఏళ్ల స్క్రాప్ వ్యాపారి లాల్ చంద్ సోహాగ్ దారుణ హత్య షాక్‌కు గురిచేసింది. ఈ ఘటన మహ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం దేశంలో చట్టవ్యవస్థ లోపాన్ని బహిర్గతం చేసిందని పలువురు విమర్శిస్తున్నారు. ఈ హత్య జూలై 9న సర్ సలీముల్లా మెడికల్ కాలేజ్ మిట్‌ఫోర్డ్ ఆసుపత్రి ఎదుట జరిగింది. సోహాగ్ 'సోహానా మెటల్ ' అనే తుక్కు సామాను వ్యాపార సంస్థను నిర్వహిస్తున్నారు. స్థానిక మార్కెట్‌లో ఆయన సంస్థ బలమైన పట్టు కలిగి ఉంది.

# అత్యద్భుతంగా క్వాంటం వ్యాలీ

>> ఒక నమూనాలో క్వాంటం వ్యాలీని తీర్చిదిద్దాలని యోచిస్తున్న ప్రభుత్వం అందులో నిర్మించే భవనాల ఆకృతులను తాము ఎంపిక చేసిన రీతిలోనే నిర్మించాలన్న నిబంధన విధించనుంది.

ప్రపంచంలోని ప్రముఖ సంస్థలను అమరావతి క్వాంటం వ్యాలీకి తీసుకువచ్చేందుకు అధికారులు సంప్రదింపులు జరుపుతున్నారు. కంపెనీలు, స్టార్టప్‌లు, పరిశోధన సంస్థలు, క్వాంటం హార్డ్‌వేర్ యూనిట్లు, విశ్వవిద్యాలయాలకు అమరావతి క్వాంటం వ్యాలీలో ప్రభుత్వం భూములు కేటాయిస్తుందన్నారు.ఇక రాష్ట్ర ప్రభుత్వం రక్షణ రంగంలో(డిఫెన్స్) పెట్టుబడులకు కోసం ప్రణాళికలు సిద్ధం చేసింది. రూ.30,000 కోట్ల పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా త్వరలోనే నూతన డిఫెన్స్ పాలసీని ప్రకటించనున్నట్లు సీఎం చంద్రబాబునాయుడు వెల్లడించారు.ఇందుకు సంబంధించి ఏపీ సీఎంవో నుంచి కీలక సమాచారం ప్రకటించింది. డిఫెన్స్ ప్రణాళికలో నాలుగు రక్షణ రంగ పారిశ్రామిక నోడ్‌లు ఏర్పాటు చేసేందుకు మార్గదర్శకాలు దానిలో పొందుపరిచింది. ఈ పాలసీ ద్వారా రాబోయే ఐదేళ్లలో సుమారు 30 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాలని నిర్దేశించింది. ఇందుకు వీలుగా పెట్టుబడులతో వచ్చే పరిశ్రమల కోసం సుమారు 15,000 ఎకరాలను సేకరించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. దేశంలో రెండు రక్షణ రంగ పరిశ్రమల కారిడార్‌లను కేంద్రం అభివృద్ధి చేస్తోంది. ఇప్పటికే వాటిని ఇతర రాష్ట్రాలకు కేటాయించింది. ఈ రంగంలో మరో కారిడార్‌ను కేంద్రం అనుమతించే అవకాశం లేదు. దీంతో కారిడార్‌లకు ప్రత్యామ్నాయంగా డిఫెన్స్ నోడ్‌లను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ పాలసీ ద్వారా ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్, ఏరోస్పేస్ రంగాలకు సంబంధించిన పరిశ్రమల ఏర్పాటుకు వీలుగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలనుకుంటుంది. అనంతపురం జిల్లా లేపాక్షి నుంచి కర్నూలు జిల్లా ఓర్వకల్ మధ్య భారీ నోడ్‌ను అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు. దీన్ని జాతీయ రహదారికి అనుసంధానంగా ఏర్పాటు చేయనున్నారు. నెల్లూరు దొనకొండ మధ్య మరో నోడ్ అభివృద్ధికి అధికారులు ప్రతిపాదించారు. దొనకొండ దగ్గర భారీ విస్తీర్ణంలో ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నాయి. రామాయపట్నం పోర్టుకు దగ్గరగా నోడ్‌ను అభివృద్ధి చేయడం వల్ల ఎగుమతులకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. విశాఖపట్నం దగ్గర మరో నోడ్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తుంది. దీని కోసం కనీసం 2 వేల ఎకరాలను సేకరించాలని భావిస్తున్నారు. జగ్గయ్యపేట దగ్గర మరో డిఫెన్స్ నోడ్‌ను అధికారులు ప్రతిపాదించారు. దీనికోసం సుమారు 2 వేల ఎకరాలను ఇప్పటికే గుర్తించినట్లు అధికారులు చెబుతున్నారు. నవరత్నాల్లో ఒకటిగా ఉన్న భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ శ్రీ సత్యసాయి జిల్లా పాలసముద్రం దగ్గర డిఫెన్స్ సిస్టం ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌ను 14 వందల కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు చేయనుంది. దీనికి అవసరమైన భూములను ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ సంస్థకు అప్పగించింది. రాడార్, వెపన్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్ కేంద్రాన్ని సంస్థ ఏర్పాటు చేయనుంది. భారత్ ఫోర్జ్ అనుబంధ సంస్థ కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్ శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది.ఆ సంస్థ రెండు దశల్లో 2,400 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టనుంది. క్షిపణులు, వార్‌హెడ్స్ తయారీ యూనిట్ ఏర్పాటు కోసం వెయ్యి ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. మడకశిరలో రక్షణ రంగానికి సంబంధించి ఆర్టిలరీ మందుగుండు సామగ్రి షెల్, టీఎన్‌టీ ఫిల్లింగ్, మల్టీమోడ్ హ్యాండ్ గ్రనేడ్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుకు మీడియా మ్యాట్రిక్స్ వరల్డ్‌వైడ్ లిమిటెడ్ సంస్థ 11 వందల 97 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు అన్ని ప్రాధాన్యతా రంగాల్లోను పెట్టుబడులను ఏపీ ప్రభుత్వం ఆహ్వానిస్తోంది.ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం రక్షణ రంగంలో పెట్టుబడులకు కోసం ప్రణాళికలు సిద్ధం చేసింది.

## విజయవాడ దుర్గమ్మగుడికి మరో రోడ్డు మార్గం

>> చేశారు.రాష్ట్రంలోని అర్చకనిరుద్యోగులకు నెలకు 3వేల రూపాయలు భృతి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. శనివారం తిరుమలలోని అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, దేవాదాయశాఖ కార్యదర్శి వాడరేవు వినయ్‌చంద్, దేవాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఉపకార్యదర్శి సుధాకర్‌రావుతో కలసి సుదీర్ఘంగా ఫెండింగ్‌లో ఉన్న సంయుక్త అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనంరామనారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో జరిగిన సమావేశంలో ఆలయాలకు సంబంధించిన కొన్ని సమస్యలు ముందుకు వచ్చాయన్నారు. వాటిని చర్చించుకుని సానుకూలధోరణితో ముందుకు వెళ్ళేందుకు శనివారం తిరుమలలో దేవాదాయశాఖ, టిటిడితో సమావేశమవడం జరిగిందన్నారు. సిజిఎఫ్‌ను 9శాతం పెంచడం. టిటిడి నుండి దీన్ని రాబట్టడంపై చర్చించామన్నారు. శ్రీవాణిట్రస్ట్ ద్వారా రాష్ట్రంలో పున:నిర్మాణంలో ఉన్న ఆలయాలకు 147కోట్ల రూపాయలు విడుదల కాకుండా నిలిచిపోయాయన్నారు. ఈ నిధుల విడుదల పై చర్చించి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ ట్రస్ట్ ద్వారా మరో 11కోట్ల రూపాయలు నిధులు మిగిలిన ఆలయాలకు రావాల్సి ఉందన్నారు. విజయవాడ దుర్గమ్మగుడికి మరో ఘాట్‌రోడ్డునిర్మాణంపై కూడా చర్చించి,టిటిడి సహకారం ఇవ్వాలని కోరడం జరిగిందన్నారు. టిటిడిలో అన్యమత ఉద్యోగులు ఉన్నారని, అయితే ఎంతమంది ఉన్నారనే అంశంపై విచారణ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. టిటిడి విద్యాసంస్థల్లో 192 పోస్టులను ఒప్పంద అధ్యాపకులతో భర్తీచేసేందుకు చర్చించామన్నారు. ఈ సమావేశంలో టిటిడి సిఇ సత్యనా రాయణ, దేవాదాయశాఖ సిఇ జివిఆర్ శేఖర్, టిటిడి,దేవాదాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

## పోలీసు విచారణకు హాజరైన వల్లభనేని

>> మేరకు గన్నవరం పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఆయనను సిఐ శివ ప్రసాద్ విచారించారు. హనుమాన్ జంక్షన్, ఆత్కూర్ పోలీస్ స్టేషన్లకు వెళ్లి సంతకాలు చేశారు. అనంతరం వంశీ వైద్యం కోసం విజయవాడలోని ప్రయివేట్ ఆస్పత్రికి వెళ్లారు.



## తుంగభద్రలో భక్తుల గల్లంతు

>> మఠం మేనేజర్ ఎస్.కె.శ్రీనివాసరావు, సర్పంచ్ భీమయ్య సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అనంతరం నదిలో స్నానానికి ఎవరూ వెళ్లకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పాతికేళ్లు పైగా విడిగా ఉన్న జంటకు విడాకులిచ్చిన హైకోర్టు

**విజయవాడ,జులై12,ప్రభాతవార్తప్రతినిధి:** పాతికేళ్ళకు పైగా విడిగా ఉంటున్న ఒక జంటకు విడాకులు ఇస్తూ సంచనల హైకోర్టు తీర్పు ఇచ్చింది. పెళ్లి జరిగిన రెండేళ్లకు (1998 నుంచి) ఆ జంట వేర్వేరుగా ఉంటున్నందున ఇక కలిసే అవకాశం లేనందున విడాకులు ఇస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. చట్ట ప్రకారం ఆరు నెలలపాటు వేచి ఉండాలనే నిబంధన వారికి విధించినా ఉపయోగం లేదంది. వివాహ బంధం పునరుద్ధరణకు ఆస్కారం లేదని తేల్చింది. పరస్పర అంగీకారంతో విడాకులు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు జస్టిస్ రవినాథ్ తిల్హారీ, జస్టిస్ మండవ కిరణ్మయితో కూడిన డివిజన్ బెంచ్ తీర్పు చెప్పింది. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి ప్రకాశం జిల్లాకు చెందిన మహిళతో 1996లో పెళ్లి జరిగాక పాప పుట్టింది. వారి మధ్య విభేదాలు రావడంతో తల్లి తన చిన్నారిని తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. 2000లో విడాకుల కోసం ఆమె భర్త విజయవాడ ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించాడు. తన భర్త మానసికంగా వేధిస్తూ, క్రూరంగా వ్యవహరిస్తున్నాడని, ఆఫీసులోని సహోద్యోగినితో వివాహిత వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని, విడాకులు ఇవ్వొద్దని కౌంటర్ వేశారు. ఈ నేపథ్యంలో పిటిషన్‌ను కింది కోర్టు కొట్టేసింది. కింది కోర్టు ఆదేశాలను సవాల్ చేస్తు వివాహిత భర్త 2007లో హైకోర్టులో అప్పీల్ చేశాడు. తుది విచారణ దశలో భార్యాభర్తలు ఇద్దరూ వివాహ బంధాన్ని కొనసాగించబోమని తేల్చి చెప్పారు. దీనిపై డివిజన్ బెంచ్ హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 13(1) (1ఏ) కింద క్రూరత్వం కారణంతో విడాకులివ్వాలనే పిటిషన్‌ను సెక్షన్ 13బి కింద పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకునే వ్యాజ్యంగా మార్పు చేస్తూ పైవిధంగా తీర్పు వెలువరించింది.చివరికి 27 ఏళ్ల క్రితం పెళ్లయిన జంటకు హైకోర్టు విడాకులు మంజూరు చేసింది.



శనివారం అసోంలోని నాగావ్ జిల్లాలో నిరసన ప్రదర్శనలు జరిపిన విద్యార్థులు

## ఎయిడెడ్ విద్యాసంస్థల్లో సిబ్బంది నియామకానికి మార్గదర్శకాలు

**విజయవాడ,జులై12,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎయిడెడ్ విద్యాసంస్థల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ మేరకు జిఒ 30ను పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ విడుదల చేశారు. నియామకానికి సంబంధించిన అంశాన్ని ముందుగా పత్రికల ద్వారా తెలపాలని ప్రభుత్వం తెలిపింది. సిబ్బందికి 100 మార్కులకు పరీక్ష నిర్వహించాలంది. 80 మార్కులకు కంప్యూటర్ ఆధారిత పరీక్షను, మిగిలిన 20 మార్కులను టెట్ వెయిట్‌ను తీసుకోవాలని పేర్కొంది. ఎయిడెడ్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న వారికి ఏడాదికి 0.5 మార్కుల చొప్పున పదేళ్లకు మించి ఇవ్వకూడదని తెలిపింది. డిఎస్‌సిలో అమలు చేస్తున్న మెరిట్ కమ్ రోస్టర్ విధానాన్ని అనుసరించాలని వెల్లడించింది. అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించాలని పేర్కొంది. మైనార్టీ విద్యా సంస్థలకు మాత్రం దీని నుంచి మినహాయింపు ఇచ్చింది.

# 15న శుక్లా భూమిపైకి

>> సామర్థ్యాన్ని పరిశీలించినట్లు యాక్సియం స్పేస్ తెలిపింది. అలాగే వ్యోమగాముల బృందం వాయోజర్ డిస్ప్లేస్ అధ్యయనాన్ని చేసింది. ఇది అంతరిక్ష ప్రయాణం కంటి కదలికలు, సమన్వయాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో తెలియజేస్తుంది. అలాగే ఐఎస్ఎస్‌లో మానవ రక్త ప్రవాహంపై పరీక్షలు జరిపారు. మైక్రోగ్రావిటీ, పెరిగిన కార్బన్ డయాక్సైడ్ స్థాయిలు హృదయనాళ పనితీరును ఎలా ప్రభావితం చేస్తాయో పరిశీలించారు. యాక్సియం4 మిషన్ ద్వారా శుభాంశుతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీవిస్నియెస్కీ, టిబర్ కపు ఫ్లోరిడాలోని కెన్నడీ అంతరిక్ష కేంద్రం నుంచి గతనెల 25న అంతరిక్షంలోకి వెళ్లారు. ఐఎస్ఎస్‌లో దాదాపు 60కి ప్రయోగాలు నిర్వహించారు. ఈ క్రమంలో 18 రోజుల రోదసి యాత్ర అనంతరం జూన్ 15న తిరిగి భూమ్మీదకు వస్తున్నారు. దాదాపు గత 2 వారాలుగా ఐఎస్ఎస్‌లో ఉన్న శుభాంశు శుక్లా ఏకంగా 96.5 లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణించినట్లు యాక్సియం స్పేస్ ఇటీవలే వెల్లడించింది. వ్యోమగాములు ఇప్పటివరకు దాదాపు 230 సార్లు భూమిని చుట్టి వచ్చారని స్పష్టం చేసింది.

# ఎసిబి కోర్టు అనుమతి

>> తాను విచారణకు రాలేనని సిట్ అధికారులకు సమాచారం ఇచ్చారు మాజీ ఎంపీ. తనకు ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలు ఉండటం వలన రాలేకపోతున్నట్లు విజయసాయి సమాచారం పంపారు. తాను రేపో మాపో విచారణకు వచ్చే తేదీని తెలియజేస్తానని చెప్పారు. కాగా.. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఒకసారి సిట్ ముందు మాజీ ఎంపీ విచారణకు హాజరయ్యారు. ఈరోజు సిట్ ముందుకు విజయసాయి రావాల్సి ఉంది .రాలేదు. ఈ సందర్భంలో సామాజిక మాధ్యమం ఎక్స్‌లో విజయసాయిరెడ్డి ఆసక్తికరమైన పోస్ట్ చేశారు. ఎవరైతే కర్మను చేస్తారో వారు అనుభవించక తప్పదు అనే విధంగా భగవద్గీతకు సంబంధించి ఓ శ్లోకాన్ని ఆయన పోస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి ఏప్రిల్ 18న విజయసాయిని తొలిసారి సిట్ అధికారులు ప్రశ్నించారు. గత విచారణలో కీలక సూత్రధారులు, పాత్రధారుల పేర్లను మాజీ ఎంపీ వెల్లడించారు. ఈ క్రమంలో ఈ కేసులో మొత్తం 11 మందిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. వీరంతా ప్రస్తుతం జైలులో ఉన్నారు.

## వెలుగులోకి మరో భయానక కోవిడ్ వైరస్

>> కింద వర్గీకరించారు. ఈ రెండు వేరియంట్లు ఇపుడు ఇంగ్లండ్‌లో 30శాతం కొవిడ్‌కేసులకు కారణం అవుతున్నట్లు వైద్యనిపుణులు చెప్పారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదికలప్రకారం ప్రపంచ వ్యాప్తంగా గతనెలనాటికి ప్రపంచంలో 23శాతం కొవిడ్19 కేసులకు ఈస్ట్రాటస్ ఉపవేరియంట్‌కారణమైనట్లు నిర్ధారించారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు

>> ఎంపికయ్యాయి.రాష్ట్రంలోని ప్రధాన నగరా లు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులకు ఎంపిక కావడంపై ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్ స్పందించారు సీఎం చంద్రబాబు చేపట్టిన స్వచ్ఛాంధ్రకార్యక్రమాల వల్లే ఈ అవార్డులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా కృషి చేసిన అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది,ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు.

## 15, 16న సిఎం ఢిల్లీకి

>> పాల్గొని సీఎం ప్రసంగించనున్నారు.16వ తేదీన కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. అనంతరం నార్త్ బ్లాక్‌లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ కానున్నారు. సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రి హాజరవుతారు. 17వ తేదీ ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతి బయలుదేరుతారు.

## ప్రజాస్వామ్య హననం

>> గూండాల ఈ దాడి పాల్పడ్డారని వ్యాఖ్యానించారు.ఇక ఎక్స్‌వేదికగా ఈ ఘటన పోలీసుల సహకారంతో ప్రభుత్వం తమ పార్టీనేతలు,కార్యకర్తలపై దాడి చేస్తుందని జగన్ వ్యాఖ్యానించారు. కృష్ణా జిల్లా జెడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారికపై టీడీపీ, జనసేన మూకలు దాడి చేసిన విషయం పార్టీ నాయకులు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. దాడిని తీవ్రంగా ఖండించారు. ఒక బీసీ మహిళ, జిల్లా ప్రథమ పౌరురాలు భయంతో వణికిపోయే పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయంటే ఇంతకంటే దారుణం ఉంటుందా అని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో ఆటవిక పాలన సాగుతోందని వైయస్ జగన్ మండిపడ్డారు. హారిక ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని ఆయన భరోసా నిచ్చారు.

### వారం - వర్జ్యం

13-07-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, కృష్ణ పక్షం
తదియ రా.1.03
శ్రవణం ఉ.6.53
వర్జ్యం : ఉ.8.11-9.40
దు.సా.4.18-5.05
శుభసమయం:ఉ.6.30-7.15, సా.6.30-7.30
రాహుకాలం - సా.4.30-6.00

### వారఫలం

**మేషం :** విద్యార్థి విద్యార్థులకు నూతన విద్యావకాశాలు పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాలలో నిదానం చాలా అవసరం.

**వృషభం :** స్థిరాస్తి వివాదాలు పరిష్కార దశకు చేరుకొంటాయి. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. మిత్రులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు.

**కర్కాటకం:** స్థిరాస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో ఎదురైన ఆటుపోట్లు కొంతవరకు తీరుతాయి.

**సింహం:** ప్రముఖ వ్యక్తులతో పరిచయాలు ఏర్పడి కొన్ని ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**కన్య :** జీవిత భాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకొంటారు. వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

**తుల :** సంఘంలో ఆదరణ పొందుతారు. ఉద్యోగాలలో స్వల్ప స్థానచలనం పొందుతారు.

**వృశ్చికం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలు డబ్బు అందుతుంది. సోదరుల నుండి శుభవార్తలు.

**ధనుస్సు:** పట్టుదలతో ముందుకు సాగుతారు. తొందరపాటు నిర్ణయాలు తగదు.

**మకరం:** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. తలచినదొకటి జరిగేది మరొకటిగా ఉంటుంది.

**కుంభం:**కొత్త కార్యక్రమాలు చేపట్టినా ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు.

**మీనం :** కీలక నిర్ణయాలలో ఆచితూచి మసలుకోండి. సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విధుల్లో భాగమే

>> ఉండేలా సబార్డినేట్ జ్యుడీషియల్ అధికారులను ఆదేశించాలని ఏపీ జ్యుడీషియల్ ఆఫీస్ సబార్డినేట్స్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి టి. విజయలక్ష్మి హైకోర్టులో వ్యాజ్యం వేశారు. 1992 ఫిబ్రవరి 24న హైకోర్టు రిజిస్ట్రార్(పరిపాలన) జారీ చేసిన సర్క్యులర్,ఏపీ జ్యుడీషియల్, మినిస్టీరియల్,సబార్డినేట్ సర్వీసు రూల్స్-2019నిఅమలు చేయాలని కోరారు. ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన ధర్మాసనం. ఓ న్యాయాధికారి తనకు ఇంటిపనులు చెబుతున్నారంటూ ఓ ఆఫీసు సబార్డినేట్ దాఖలు చేసిన వ్యాజ్యాన్ని ఉమ్మడి హైకోర్టు గతంలో కొట్టివేసిందని గుర్తు చేసింది. హైకోర్టుగతంలో ఇచ్చిన తీర్పుల నేపథ్యంలో 1992లో జారీ చేసిన సర్క్యులర్‌లో పేర్కొన్నవిధులనే తుదిజాబితాగా పరిగణించలేమని, అవసరమైనప్పుడు ఆఫీసుసబార్డినేట్లకు ఇతర పనులూఅప్పగించవచ్చని స్పష్టం చేసింది.

# ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించాలనే ప్రతిపాదనను తక్షణమే ఉపసంహారించుకోవాలి

## - ప్రజారోగ్య వేదిక రాష్ట్ర కమిటీ డిమాండ్

**విజయవాడ,జూలై12,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రైవేటు వైద్య కళాశాలల్లో బయట పడిన అవినీతిని దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరించాలనే ప్రతిపాదనను తక్షణమే ఉపసంహారించుకోవాలని ప్రజారోగ్య వేదిక రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, వేదిక రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు ఎంవి రమణయ్య, టి కామేశ్వర రావు లేఖ రాశారు. విశాఖపట్నంలోని గాయత్రి విద్యా పరిషత్ మెడికల్ కాలేజీతో సహా ప్రైవేటు వైద్య కళాశాలల్లో అవినీతి జరిగినట్లు సిబిఐ దర్యాప్తులో బయటపడిందన్నారు. ఈ కళాశాలలు ఎన్ఎంసి తనిఖీల సమయంలో లంచాలు ఇచ్చాయని తేలిందని చెప్పారు. వరంగల్ లోని పాదర్ కొలంబో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వంటి 40కు పైగా ప్రైవేటు కళాశాలల్లో ఫేక్ రికార్డులు, గెస్ట్ ఫ్యాకల్టీ, నకిలీ రోగులు, హవాలా లావాదేవీలు వంటి అక్రమాలు చోటు చేసుకున్నాయని తెలిపారు. ఈ సంఘటన వల్ల ప్రైవేటు సంస్థల లాభాపేక్షతో నడుస్తూ, వైద్య విద్య నాణ్యత, ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని స్పష్టమవుతుందని తెలిపారు. ప్రజారోగ్య వేదిక (పిఎవి) ఈ విషయంపై ఎన్నోసార్లు లేఖ సమర్పించినట్లు చెప్పారు. వైద్య విద్యను ప్రైవేటీకరించడం వల్ల వచ్చే ప్రమాదాలపై హెచ్చరించినట్లు తెలిపారు. అనేక ప్రాంతాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు, సెమినార్లు నిర్వహించి, విద్యావేత్తలు, వైద్యరంగ నిపుణులతో, ప్రజలతో చర్చించిన అనంతరం అందరూ ఏకగ్రీవంగా ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకించారని లేఖలో పేర్కొన్నారు. పిఏవి నిర్వహించిన ప్రజా ఉద్యమాల్లో రాష్ట్రానికి చెందిన వేలాది మంది ప్రజలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేశారని తెలిపారు. ప్రైవేటీకరణ వల్ల అవినీతి, లాభాపేక్ష వంటి అంశాలు మరింత తీవ్రం అవుతాయని చెప్పారు. ఇవి నాణ్యమైన వైద్య సేవలను, వైద్యుల శిక్షణను దెబ్బ తీస్తాయని పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రజలకు ముఖ్యమైన సంపదగా వెల్లడించారు. ఇవి వివిధ నేపథ్యాల నుంచి వచ్చే విద్యార్థులకు తక్కువ ఖర్చుకే విద్యను, అట్టడుగు వర్గాలకు మంచి వైద్య సేవలను అందిస్తాయన్నారు. వీటిని ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే, ఫీజులు భారీగా పెరిగి, జవాబుదారీతనం తగ్గి రోగుల సేవ కంటే లాభార్జనే ప్రాధాన్యతగా నడుస్తాయని చెప్పారు. ఈ విషయం సిబిఐ దర్యాప్తుల్లో కూడా స్పష్టమైందన్నారు. వైద్య సేవలు ప్రాథమిక హక్కుగా ఉండాలనే రాష్ట్ర బాధ్యతను వమ్ము చేస్తోందన్నారు. విద్యావేత్తలు, వైద్యరంగ నిపుణులు, ప్రజల వ్యతిరేకతను గౌరవిస్తూ.. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ ప్రతిపాదన విరమించుకోవాలని కోరారు. ప్రైవేటు వైద్య కళాశాలలపై నిఘా, నియంత్రణను బలోపేతం చేసి, అవినీతిని అరికట్టాలని, ఎన్ఎంసి ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాలల్లో మౌలిక సదుపాయాలు, ఫ్యాకల్టీ, వైద్య సేవలను మెరుగు పరచడానికి పెట్టుబడులను పెట్టి అందరికీ నాణ్యమైన విద్య, సేవలను అదించాలని కోరారు. అవినీతి ప్రక్రియలపై సిబిఐ దర్యాప్తుకు సహకరించి, దోషులైన సం స్థలు, వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకో వడంతోవిశ్వాసాన్ని పునరుద్ధరించాలన్నారు.



రైల్వే లాబీలో జరిగిన కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యుడు వి.పి సింగ్

# ఏకాగ్రతతో పనిచేయండి

## - రైల్వే బోర్డు ట్రాక్షన్ విభాగం సభ్యుడు వి.పి సింగ్

**గుంతకల్లు రైల్వే, జూలై 12,ప్రభాతవార్త** ప్రస్తుత స్పీడ్ యుగంలో అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ నిబద్ధత ఏకాగ్రతలతో పనిచేయాలని రైల్వే బోర్డు విద్యుత్ ట్రాక్షన్ విభాగం అదనపు సభ్యుడు విజయ ప్రతాప్ సింగ్ పేర్కొనా న్నరు. ఆధునిక గుంతకల్లు రైల్వే స్టేషన్ రూపశిల్పిగా ఖ్యాతి గాంచిన పి.వి సింగ్ అధికారిక పర్యటనలో భాగంగా శనివారం గుంతకల్లు డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన తన మానస పుత్రిక అయిన గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో అధిక సమయం తిరుగాడుతూ తన కాలం నాటి పరిస్థితులను, మధురస్మృతులను నెమరు వేసుకున్నారు. స్థానిక రైల్వే స్టేషన్‌లోని క్ర్యూ లాబీలో డివిజనల్ కంట్రోల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో కాలంతో పాటు పరిగెత్తాల్సి న అవసరం ఉందని, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా చిత్తశుద్ధితో ఏకాగ్రతలతో పనిచేస్తూ ప్రయాణికుల విశ్వసనీయతలను కాపాడుకోవాల్సి న బాధ్యత ఎంతైనా ఉందన్నారు. నిర్ణీత కార్యక్రమం ప్రకారం ఆయన డీజిల్ షెడ్, విద్యుత్ లోకో షెడ్, కోచ్ రెస్టారెంట్, రైల్వే ఉన్నత పాఠశాల తదితర ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితులను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో రైల్వే ఉన్నతాధికారులు థౌర్యా, సుధాకర్,వీరయ్య, సుదర్శన్ రెడ్డి, మంగాచార్యులు,ఆర్ నాగేశ్వర్‌రావు, సీనియర్ సబార్డినేట్లు దాదాహయాత్,మనీష్,జాన్ మౌనిష్,నారాయణస్వామి,ఎంఎల్ మీనా, జాఫర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా కృషి

### - సామాన్యభక్తులకు సౌకర్యాల కల్పనలో పెద్దపీట - శ్రీవారి సేవలో మంత్రి ఆనం



**తిరుమల.జూలై 12ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్‌ను ఆధ్యాత్మిక వాతావరణం వైపు నడిపించేందుకు, రాష్ట్రవ్యాప్తంగా ఆధ్యా త్మికశోభ వెల్లివిరిసేలా ఆలయాలను అభివృద్ధి చేయడం జరుగుతోందిన రాష్ట్రదేవాదాయ శాఖమంత్రి ఆనం రామ నారాయణరెడ్డి తెలిపారు. ఆ దిశగా ప్రక్షాళన మొదలైందన్నారు. రాష్ట్రంలోని అన్ని ఆలయాల్లో భక్తులకు దర్శనాలు సులభతరం చేయడం, ప్రసాదాలు నాణ్యతగా ఉండేలా చూడటం, ఆలయాల పరిశుభ్రత విషయంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. దేవదాయశాఖద్వారా 300 ఆలయాలకు సిజిఎఫ్ నిధులు,ధూపదీపనైవేద్యాల స్కీమ్‌లకు సంబంధించి నిధులను కేటాయించడం జరిగిందన్నారు. టిటిడి ఆలయాల అభివృద్ధి, భక్తులకు అందుతున్న సదుపాయాలు,భద్రత పరిపాలన అంశాలపై దేవాదాయశాఖ, టిటిడి సమన్వయంతో పనిచేస్తున్నాయన్నారు. భక్తులకు మెరుగైన సేవలందించేందుకు కార్యాచరణ సిద్ధంచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 160 ఆలయాల్లో భక్తులకు దర్శనాలను సులభతరం చేశామన్నారు. టిటిడిలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. 200కుపైగా ఆలయాల పున:నిర్మాణం కోసం కామన్ వెల్ఫేర్ ఫండ్ నుండి నిధులు మంజూరుచేశామని తెలిపారు. శనివారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. కుటుంబంతో కలసి ఆలయం వద్దకు చేరుకున్న మంత్రికి టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ఏవిఎస్ఒ రాజశేఖర్ స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేయించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.


## అంతర్జాతీయ క్రీడల్లో టిటిడి ప్రతిష్టను ఇనుమడింపజేశారు

### - విజిలెన్స్‌అధికారులకు టిటిడి ఛైర్మన్ నాయుడు అభినందనలు



**తిరుమల, జూలై 12ప్రభాతవార్తప్రతినిధి:** అమెరికా బర్మింగ్‌హామ్ నగరంలో జరిగిన ప్రపంచ పోలీస్, ఫైర్ గేమ్స్-2025 పోటీల్లో ప్రతిభ కనబరిచి కాంస్య,స్వర్ణపతకాలు అందుకోవడం టిటిడి ప్రతిష్టను మరింత ఇనుమడింపజేసిందని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు హర్షం వ్యక్తం చేశారు. పోలీసు క్రీడల్లో టిటిడి విజిలెన్స్ సెక్యూరిటీ విభాగం వీఎస్ఒ (వింగ్)నెట్టెం తులసీవెంకట రామ్‌కుమార్, వీఎస్ఒ అల్లంసురేంద్ర 55,45ఏళ్ళ సింగిల్ టెన్నీస్ పోటీల్లో అద్భుతంగా ఆడి సత్తా చాటారని అభినందించారు. శనివారం తిరుమలలోని ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఇద్దరు అధికారులు ఛైర్మన్ నాయుడును కలసి తమ పతకాలను చూపారు. ప్రపంచవ్యాప్తంగా 80దేశాల నుండి పోలీస్,ఫైర్ విభాగాల నుండి 9వేలమంది అథ్లెట్లు పాల్గొన్న పోటీల్లో వీఎస్ఒలు పతకాలు అందుకుని భద్రత పరంగా టిటిడి ప్రతిష్టను ప్రపంచవ్యాప్తంగా చాటేలా క్రీడల్లో ఆడారని అన్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో శుభాలు కలగాలి :ప్రముఖులు



**తిరుమల,జూలై 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతోఉండాలని దేవుని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయం హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ కృష్ణమోహన్,నటుడు అశోక్‌కుమార్, నటుడుసంతోష్‌శోభన్, బిసిసిఐ కోచ్ అంకిత్‌కలియార్ వారివారి కటుంబాలతో కలసి తిరుమలకు చేరుకున్నారు. వీరంతా వేర్వేరుగా ఉదయం విఐపి బ్రేక్‌లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పి4తో రాష్ట్రంలో పేదరికం నిర్మూలన : మంత్రి కొల్లురవీంద్ర



**తిరుమల,జూలై 12ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజలు ఆర్థికంగా అభివృద్ధిచెందడానికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంచి ఆలోచనతో పి4 విధానం అమలు చేయడం పేదరికం నిర్మూలన జరుగుతుందని రాష్ట్రమంత్రి కొల్లురవీంద్ర తెలిపారు. ఇప్పటికే ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం అమలుచేస్తోందన్నారు. ఆర్థికపరిస్థితిని ముఖ్యమంత్రి గట్టెక్కించి ప్రజల జీవితాల్లో ఆనందం చూడాలనే ఆశయంతో ప్రణాళికలు అమలుచేస్తున్నారన్నారు. ఏడాదిపాలనలో ప్రజలకు సంక్షేమం అందుతోందన్నారు. కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధిచెందాలని కోరుకున్నానన్నారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని దేవదేవుని ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భక్తజనసంద్రంగా తిరుమల - కిలోమీటర్లు బారులుతీరిన భక్తులు



**తిరుమల,జూలై 12 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం..వరుసగా మూడురోజులు సెలవులు రావడంతో శనివారం కూడా కలియుగవైకుంఠం తిరుమల భక్తజనసంద్రంగా మారింది. రెండవశని ,ఆదివారాలు ,తెలంగాణాలో సోమవారం కూడా సెలవుతో ఏడుకొండల స్వామి దర్శనానికి భక్తులు మూడురోజులుగా భారీగా కొండపైకి చేరారు. శనివారం ఉదయానికే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ లలోని 61 కంపార్టుమెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల శిలాతోరణం వరకు క్యూలైన్లలో బారులుతీరారు. దీంతో స్వామివారి సర్వదర్శనానికి ఉదయానికి 24గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఎనిమిది గంటలపైగానే భక్తులు నిరీక్షిస్తున్నారు. టైమ్‌స్లాట్ భక్తులు 12గంటల సమయం పడుతుంది. సాయంత్రం 5గంటల వరకు 47వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా 20వేలమంది భక్తులు పైగానే అర్ధరాత్రివరకు దర్శనం చేసుకునే వీలుంది. వెలుపల క్యూలైన్లలో భక్తులకు శ్రీవారి సేవకులు అన్నప్రసాదాలు, పాలు,మజ్జిగ నిరంతరాయంగా పంపిణీ చేస్తున్నారు. శుక్రవారం రాత్రివరకు 70వేలమంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు. మొక్కుబడుల రూపంలో హుండీ కానుకల ద్వారా 3.84కోట్ల రూపాయలు ఆదాయం చేకూరింది. మరో మూడురోజులు రద్దీ ఇలాగే కొనసాగే అవకాశం ఉంది.

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**
Gr. & 1st Floor, Sri Narayana Bhavan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam - 530 020.

**M.A. 83/2023 in O.A. 94/2013**

Summons under sub-section(4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

IDBI Bank, Siripuram Branch, Visakhapatnam
Vs
Sri Uppalapathi Venkata Satyanarayana and another

To
**R1 - Sri Uppalapati Venkata Satyanarayana,** S/o. U. Gangadhara Rao, resident of D.No. 55-14-116, SF-2, Sri Varshini Residency, APSEB Colony, Seethamadhara, Visakhapatnam.
**R2 - Smt. Uppalapati Veera Naga Lakshmi,** W/o. U. Venkata Satyanarayana, resident of D.No. 55-14-116, SF-2, Sri Varshini Residency, APSEB Colony, Seethamadhara, Visakhapatnam.

**NOTICE**

Please take notice that the above named Petitioner/Applicant Bank has filed set aside petition in the above matter. You are hereby summoned to appear in the above Tribunal in person or through an Advocate duly instructed and the matter stands posted to **01-08-2025** at **10:30** A.M., for your appearance, in default of your appearance on that day the Petition will be heard and determined in your absence basing on the material available in the Tribunal.

Given under my hand and the seal of this Tribunal on this 16th day of June, 2025 at Visakhapatnam.

Signature of the officer
Authorized to issue Summons

# రాజధానికి ఆర్థిక సలహాదారుగా ఎన్ఎబిఎఫ్ఐడి

## - సిఎం చంద్రబాబు సమక్షంలో ఒప్పందం చేసుకున్న సిఆర్డీఏ

**విజయవాడ,జూలై12,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి అభివృద్ధికి...ఆర్థిక వ్యవహారాల సలహాదారుగా వ్యవహరించేందుకు జాతీయ ఆర్థిక,మౌలిక వసతుల అభివృద్ధి బ్యాంకు (ఎన్ఏబీఎఫ్ఐడీ)తో రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ)ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఈ ఒప్పందంపై బ్యాంక్ ఎండి రాజ్ కిరణ్‌రాయ్, సీఆర్‌డీఏ కమీషనర్ కె.కన్న బాబు సంతకాలు చేశారు. ఈ బ్యాంకు సీఆర్‌డీఏ 'ట్రాన్సాక్షన్ అడ్వైజరీ సర్వీసులు (టీసీఎస్)' అందచేస్తుంది. సీఆర్‌డీఏకి బ్యాంకు వ్యూహాత్మక సలహాదారుగా వ్యవహరిస్తూ... రాజధానిలో చేపట్టే కీలకమైన మౌలిక వసతుల ప్రాజెక్టులకు సంబంధించి ప్రభావంతమైన ఆర్థిక నమూనా (బ్లూప్రింట్)రూపొందించడంలో తోడ్పడుతుంది. ఈ ప్రాంతంలో చేపట్టే బహుళ మౌలిక వసతుల ప్రాజెక్టులకు ఎలాంటి ఆర్థిక వ్యూహాలు అనుసరించాలి... పీపీపీ సహా ఎలాంటి విధానాలు అనుకూలం వంటి అంశాలపై సూచనలు,సలహాలు అందచేస్తుందని సీఆర్డీఏ అధికారులు తెలిపారు.

# దక్షిణ మధ్య రైల్వే జిఎంగా బాధ్యతలు చేపట్టిన ఎస్‌కె శ్రీవాత్సవ



**గుంతకల్లు రైల్వే, జూలై 12,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా సంజయ్ కుమార్ శ్రీవాత్సవ బాధ్యతలు చేపట్టారు. తెలుగు రాష్ట్రాల రైల్వే జీఎంగా పనిచేసిన ఎకె జైన్ జూన్‌లో పదవీ విరమణ చేశారు. ఆయన స్థానంలో దక్షిణ కోస్తా రైల్వే జీఎంగా పనిచేస్తున్న సందీప్ మాథూర్‌కు తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు అదనపు బాధ్యతలు చేపట్టాలని రైల్వే బోర్డు ఆదేశించింది. కాగా అలహాబాద్‌లోని సెంట్రల్ రైల్వే విద్యుదీకరణ సంస్థ(కోర్) జీఎంగా పనిచేస్తున్న సంజయ్ కుమార్ శ్రీవాత్సవను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా నియమించేందుకు కేంద్ర నియామకాల కమిటీ ఆమోదించడంతో ఈమేరకు రైల్వే బోర్డు శుక్రవారం శ్రీవాత్సవను దక్షిణ మధ్య రైల్వే జీఎంగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేయడంతో ఆయన ఈ మేరకు బాధ్యతలు చేపట్టారు. రూర్కీ ఐఐటీలో సివిల్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసిన ఆయన ఢిల్లీ ఐఐటిలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1988లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా రైల్వే సర్వీస్‌లో 1990లో చేరారు. ప్రారంభంలో పశ్చిమ రైల్వేలోని వల్సద్‌లో ఎఇఎన్‌తో తన సర్వీసు ప్రారంభించిన ఆయన ముంబై డివిజన్ ట్రాక్, రేఖా చిత్రాల రూపకర్త ఇంజనీర్‌గా, ముంబై నిర్మాణాల విభాగం, బరోడా బ్రిడ్జిల డిప్యూటీ ఇంజనీర్‌గా, రైట్స్ జీఎంగా, బీకనీర్ డిఆర్ఎంగా, రైల్వే బోర్డు మొబిలిటీ ఈడిగా, 2024 డిసెంబరు 11నుంచి అలహాబాద్‌లోని సెంట్రల్ రైల్వే విద్యుదీకరణ సంస్థ(కోర్) జీఎంగా పనిచేస్తూ,ప్రస్తుతం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌గా నియమితులై పదవి బాధ్యతలు స్వీకరించారు.

# ఎంబిబిఎస్ ప్రవేశాలకు వచ్చేవారం నోటిఫికేషన్

**విజయవాడ,జూలై12,ప్రభాతవార్త పతినిధి:** ప్రస్తుత2025 -26 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని ప్రభుత్వ,ప్రైవేటు వైద్య కళాశాలల్లో అందుబాటులో ఉన్న కన్వీనర్ కోటా ఎంబీబీఎస్/ బిడీఎస్ సీట్ల భర్తీకి వచ్చేవారం నోటిఫికేషన్ విడుదల కానుంది. ఇప్పటికే నీట్ యూజీ తాత్కాలిక ర్యాంకులను వర్సిటీ ప్రకటించగా, ధరఖాస్తు చేసుకున్న వారి జాబితాలో తుది ప్రాధాన్య క్రమాన్ని ఈ నెలాఖరులోగా వెల్లడించనుంది. ఏటా ప్రత్యేక కేటగిరిలో క్రీడాకారులు, ఈ డబ్ల్యూఎస్ అర్హత కలిగిన అభ్యర్థుల ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియ కారణంగా కౌన్సిలింగ్ ప్రక్రియ ఆలస్యమవు తోందిని, ఈ జాప్యాన్ని నివారిం చడానికి ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం తాజాగా నోటీసులు జారీ చేసింది. ఇందులో అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర, అంతర విశ్వవిద్యాలయాలు/ కళా శాలల్లో విద్యార్థులు సాధిం చిన క్రీడా ధృవపత్రాలను ఆయా ఫెడరేషన్ల నుంచి ముందస్తుగానే తెచ్చుకోవాలని పేర్కొంది.



రోజ్ గార్ మేళాలో కేంద్ర ప్రభుత్వంలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందచేస్తున్న కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ

# యువతకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

## - రోజ్‌గార్ మేళాలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ

**గుంతకల్లు రైల్వే, జూలై 12,ప్రభాతవార్త** సువిశాల భారతావణిలో నిరుద్యోగాన్ని పారద్రోలి, ప్రతిఒక్కరికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయం అని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. కేంద్రప్రభుత్వం చేపట్టిన రోజ్‌గార్ మేళా కార్యక్రమాన్ని రైల్వే డివిజనల్ సిబ్బంది వ్యవహారాల విభాగపు అధికార యంత్రాంగం శనివారం స్థానిక రైల్వే ఆఫీసర్స్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ శనివారం వీడియో కాన్ఫరెన్సిర్ ద్వారా వివిధ ప్రభుత్వ విభాగాలు, సంస్థలలో కొత్తగా నియమితులైన 51వేల మందికిపైగా అభ్యర్థులకు నియామక పత్రాలను అందచేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. యువత సాధికారత, దేశ నిర్మాణంలో పాల్గొనడానికి అర్థవంతమైన అవకాశాలను అందించడంలో రోజ్‌గార్ మేళా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. రోజ్‌గార్ మేళాలు నిర్వహించడం ద్వారా ఇప్పటివరకు 10లక్షలకు పైగా నియామక పత్రాలు జారీ చేశామన్నారు. ప్రస్తుతం జరుగుతున్న 16వ రోజ్‌గార్ మేళా దేశవ్యాప్తంగా 47ప్రదేశాలలో నిర్వహిస్తున్నామని రాష్ట్రంలో గుంతకల్లు, గుంటూరు, విశాఖలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుంతకల్లులో నిర్వహించిన కార్యక్రమంలో రైల్వే శాఖలో-61మందికి, కేంద్ర గణాంకాలలో ఇద్దరికి,తపాలా శాఖలో మరో పాతిక మందికి కలిపి మొత్తంగా 88మందికి ఉద్యోగ నియామక పత్రాలను కేంద్రమంత్రి అందచేశరు. సమావేశంలో డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డిఆర్ఎం ఎం సుధాకర్, సిఎంఎస్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి,డిపిఓ కో-ఆర్డినేషన్ హెచ్ఎల్ఎన్ ప్రసాద్, పర్సనల్ విభాగం అధికారులు, వివిధ విభాగాలకు చెందిన అధికారులు, కార్మిక సంక్షేమం, వాణిజ్య తదితర విభాగాల ఇన్‌స్పెక్టర్లు, సీనియర్ సబార్డినేట్లు, ఉద్యోగార్థులు తదితరులు పాల్గొనా న్నరు.

# నైతిక విలువలు పెంచేదే భగవద్గీత

## - శ్రీవారికి కానుకగా గజల్‌శ్రీనివాస్ ధ్వనిముద్రణం సమర్పణ



శనివారం తిరుపతిలో గజల్‌శ్రీనివాస్ శ్రీమద్భగవద్గీత ధ్వని ముద్రణను విడుదల చేసిన దృశ్యం

**తిరుమల,జూలై 12ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీమద్భగవద్గీత చదవడం, వినడం వల్ల మానవుని జీవితంలోని వివిధ సమస్యలకు పరిష్కారాలను అందిస్తుందని పలువురు వక్తలు తెలిపారు. జ్ఞానాన్ని పొందడం ద్వారా మోక్షం లభిస్తుందని, ధర్మం అంటే ఏమిటో దానిని ఎలా పాటించాలో భగవద్గీత గ్రంథం తెలియజేస్తుందన్నారు. గాయకుడు డాక్టర్ గజల్‌శ్రీనివాస్ తన గాత్రంతో ధ్వనిముద్రణం చేసిన "శ్రీమద్భవద్గీత"విడుదల కార్యక్రమం శనివారం సాయంత్రం తిరుపతిలోని కచ్ఛపి ఆడిటోరియంలో జరిగింది. అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి జస్టీస్ బి.కృష్ణమోహన్, టిటిడి బోర్డు సభ్యు డు భాను ప్రకాశ్‌రెడ్డి, స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వి కుమార్, మాజీ టిటిడి ఛైర్మన్ చదల వాడ కృష్ణ మూర్తి, మాజీ బోర్డు సభ్యుడు డాక్టర్ హరిప్ర సాద్, సంస్కృత విశ్వ విద్యాలయం కులసచివులు ఆచార్య కె.సాంబశివ మూర్తి, సభానిర్వహణ డాక్టర్ ఆకెళ్ళ విభీషణశర్మ, అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ అధినేత, కార్యక్రమం సభాధ్యక్షుడు పాంద్ర సురేంద్రనాయుడు హాజరై శ్రీమద్‌భగవద్గీతపై తమతమ అనుభవాలను అనుగ్రహించేశారు. కర్మ,యోగం, జ్ఞానయోగం ,భక్తియోగం వంటి వివిద మార్గాల ద్వారా మోక్షాన్ని ఎలా పొందాలో ఇందులో వివరించబడిందన్నారు. నైతిక విలువలను బోధిస్తుందన్నారు. సులభంగా వినేందుకు ప్రస్తుతం గజల్ శ్రీనివాస్ తెలుగు,సంస్కృతంలో భగవద్గీత స్వరపరిచాడన్నారు. అనంతరం గజల్‌ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. తిరుపతిలో ఈ బగవద్గీత విడుదల చేయడం తనకెంతో ఆనందాన్నిచ్చిందని శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు.

### సంపూర్ణ భగవద్గీతను వందభాషల్లో విడుదల చేస్తా : గజల్ శ్రీనివాస్

### తెలుగు సంస్కృతం భాషలవి టిటిడికి కానుక

సమాజాన్ని ఆధ్యాత్మికవైపు నడిపించేలా, యువతలో సనాతనధర్మంపై విశ్వాసం, ఆధ్యాత్మిక భావన కలిగించేలా శ్రీమద్ భగవద్గీ తను వందభాషల్లో విడుదల చేయనున్నట్లు గాయకుడు గజల్ శ్రీనివాస్ తెలిపారు. గత ఏడాది కాలంగా అందుకు కృషి చేస్తున్నా నన్నారు. ప్రస్తుతానికి తెలుగు,సంస్కృత భాషల్లో మాత్రమే సంపూర్ణ భగవద్గీతను రూపొందించడం జరిగిందన్నారు. వీటిని టిటిడికి, జాతీయ సంస్కృత విశ్వ విద్యా లయాలకు అందించడం జరుగుతుం దన్నారు. శనివారం సాయంత్రం తిరుపతిలోని కచ్ఛపి ఆడిటోరియంలో తెలుగు,సంస్కృత భాషల్లో స్వర కల్పనచేసిన భగవద్గీత ఆడియోలను విడుదల చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం 25 భాషల్లో భగవద్గీత విడుదల చేయునున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది వందభాషల్లో విడుదల చేయాలని నిర్ణయిం చుకున్నట్లు గజల్ శ్రీనివాస్ తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ చేతులమీదుగా త్వరలోనే 23 భాషల్లో భగవద్గీతను విడుదల చేయనున్నట్లు ఆయన చెప్పారు.

# జర్నలిస్టుల కుటుంబాల కోసం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం



ఉచిత క్యాన్సర్ క్యాన్సర్ నిర్ధారణ శిబిరం ప్రారంభ సందర్భంగా సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా

**విజయవాడ, జూలై 12, ప్రభాతవార్తప్రతినిధి:** సమయపాలన లేని వృత్తి జర్నలిజం అని, నిద్రాహారాలు మానేసి ప్రజాసేవలో నిమగ్నమైన పాత్రికేయులు ఆరోగ్యాన్నీ కాపాడుకోవడంలో జాగ్రత్తలు తీసుకోవడం లేదని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. ఆరోగ్యసమస్యలను నిర్లక్ష్యం చేయకండి, హెల్దీగా ఉంటే మరింతగా సేవలు అందించవచ్చునన్నారు. బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, విజయవాడ ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని బొండా ఉమా ప్రారంభించారు ఈ సందర్భం గా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో ఎన్నో హాస్పిటల్స్ ఉన్నప్పటికీ బసవతారకం ఇండో అమెరికన్ హాస్పిటల్ కి ఒక ప్రత్యేకత ఉందన్నారు. కోట్లాది రూపాయల విలువైన పరికరాలు ఉన్న ఈ హాస్పటల్లో ఆదాయ ఆర్జనలో కాకుండా సామాజిక సేవలో ప్రముఖ పాత్ర పోషిస్తుందని ప్రశంసించారు. గతంలో క్యాన్సర్ మహమ్మారి కారణంగా ఎన్నో మరణాలు సంభవించేవన్నారు ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం క్యాన్సర్ కి ఎన్నో రకాల టెస్టులు, ఔషధాలు వచ్చాయని తెలిపారు. సీఆర్డీఏ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించగా ఇప్పుడు ప్రెస్ క్లబ్లో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు జరగడం సంతోషకరమన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ కింద 140 రకాల వ్యాధులకు వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు సెంట్రల్ నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ ఉన్న దృష్ట్యా దాని అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ కన్సల్టెంట్ డాక్టర్ శ్రవణ కుమారి మాట్లాడుతూ లైఫ్ స్టైల్ కు అనుగుణముగా రోజు రోజుకి క్యాన్సర్ వ్యాధి పెరిగిపోతుందన్నారు. ప్రతి ఒక్కరిలోనూ క్యాన్సర్ నిర్ధారణ అవగాహన కలిగి ఉండాలని కోరారు. ప్రాథమికంగానే రోగ నిర్ధారణ జరిగితే క్యాన్సర్‌ను నియంత్రించవచ్చుని ఆమె తెలిపారు. మమోగ్రాఫ్, గర్భాశయ స్కానింగ్ , పాప్సియర్, అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఊపిరితిత్తుల ఎక్స్ రే పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కంచల జయరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కార్యదర్శి డి.సోమసుందర్, యూనియన్ సీనియర్ నాయకులు, ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె బాబు, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపకులు చందు జనార్దన్ , ఏపీయూడబ్ల్యూజే విజయవాడ యూనిట్ అధ్యక్షుడు చావా ర వి, కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

13-7pg4.qxd:13-7pg4.qxd 1/1/02 6:38 AM Page 1



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యాశాఖ సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. గాడి తప్పిన విద్యా వ్యవస్థను సరిదిద్దేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రయత్నాలు ప్రారంభించారు. గతంలో విద్యాశాఖలో ఎన్నో ఒడిదుడుకులు ఉండటంతో సిబ్బంది ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా బదలీల్లోభాగంగా చేపట్టిన కౌన్సిలింగ్‌లో లోపాలు ఉండటం వారికి శాపంగా మారింది. అంతేకాక గతప్రభుత్వంలో మునుపెన్నడూ లేని విధంగా ఉపాధ్యాయుల చేత బోధనేతర పనులు చేయించారు. దీంతోఅప్పటి ప్రభుత్వం విధానాలతో విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు గత ఎన్నికల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పుఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మంత్రి నారా లోకేష్ విద్యా శాఖను తన వద్ద ఉంచుకొని మార్పులు చేర్పులకు సన్నాహాలుచేస్తున్నారు. ముఖ్యంగా విద్యాశాఖలో ప్రిన్సిపల్ సెక్రటరీగా సీనియర్ ఐఏఎస్ అధికారి కోన శశిధర్‌ను నియమించారు. కోన శశిధర్‌కు ఏ శాఖ అప్పగించిన తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి ఆ శాఖకి న్యాయం చేస్తారన్న అభిప్రాయం సర్వత్రా ఉంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ముఖ్యంగా మెగా డిఎస్సి నిర్వహించారు. అలాగే ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్ పారదర్శంగా నిర్వహించారు. లోకేష్ మార్క్ పాలనకు అద్దంపట్టారు. విద్యను అత్యంత ప్రాధాన్యత రంగాలలో ఒకటిగా గుర్తించింది. ఈ క్రమంలో పాఠశాల విద్యలో సంస్కరణలకు తెరతీసింది. మొదటిసారి మెగా పేరెంట్, టీచర్స్ సమావేశాలునిర్వహించారు. కార్యక్రమంలో 44,956పాఠశాలల్లో 25.46 లక్షలమంది తల్లిదండ్రులు, 27,395మంది పూర్వవిద్యార్థులు, 22,200 మందిదాతలు, 36,918 మంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈసమావేశంలో తమ పిల్లల అవకాశాల గురించి చర్చించారని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.

# విద్యాశాఖలో సంస్కరణల శకం

**ఎం రఘునాథ**

విద్యారంగంలో సంస్కరణలకు కూటమి ప్రభుత్వం జోరుగా ప్రయత్నాలు సాగిస్తోంది. ప్రస్తుతం ఈ వ్యవస్థలో ఉన్న లోపాలు గుర్తించడంతోపాటు వాటి పరిష్కారానికి మార్గాలను అన్వేషిస్తోంది. విద్యారంగానికి గొడ్డలి పెట్టుగా మారిన జీవో 117కు కూటమి ప్రభుత్వం స్వస్తి పలికింది. విద్యారంగంలో సంస్కరణల పేరుతో గత వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ జీవోతో ప్రాథమిక విద్యా నిట్టనిలువునా చీలిపోయింది. 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడంతో తల్లిదండ్రులు ప్రైవేటుబడుల బాట పట్టారు. నాటి సీఎం జగన్ తీసుకున్న ఈ నిర్ణయం ఊరిబడికి ఉరిగా మారింది. ఈ జీవోతో ప్రాథమిక విద్యావ్యవస్థకు నష్టం వాటిల్లుతుందని ఉపాధ్యాయులు, మేధావులు ఆందోళన చేసినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ వివాదాస్పద జీవోను రద్దు చేస్తామని ఇప్పటికే ప్రకటించగా, దాన్ని ఉపసంహరించిన తర్వాత ప్రత్యామ్నాయం తీసుకొచ్చేందుకు అవసరమైన ప్రక్రియను పాఠశాల విద్యాశాఖ ప్రారంభించింది. దీనిలో భాగంగా ఆ శాఖ డైరెక్టర్ వి.విజయరామరాజు మార్గదర్శకాలపై ఉత్తర్వులు విడుదల చేశారు. గతంలో ఉన్న ఆరు రకాల పాఠశాలలకు బదులు 10రకాల పాఠశాలల విధానాన్ని కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకువచ్చింది. గతంలో ప్రవేశపెట్టిన శాటిలైట్ ఫౌండేషనల్( పిపి1, పిపి2) స్కూళ్ల నిర్వహణ బాధ్యతను రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు అప్పగించింది. ఫౌండేషనల్ (పిపి1, పిపి2, 1,2, తరగతులు) స్కూళ్లను అలానే కొనసాగించింది. ఒకటి నుండి ఐదు తరగతులలో 60 లోపు విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలను బేసిక్ ప్రైమరీ పాఠశాలలుగా, 60పైన విద్యార్థులున్న పాఠశాలలను మోడల్ ప్రైమరీ పాఠశాలలుగా ఏర్పాటు చేసింది. ఈ పాఠశాలలకు ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎంతో పాటు తరగతికి ఒక ఉపాధ్యాయుడు చొప్పున ఐదుమంది ఉపాధ్యాయులను కేటాయించడం జరిగింది. 60మంది విద్యార్థుల కంటే ఎక్కువ ఉన్న ప్రాథమికోన్నత (యూపీ) పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అప్‌గ్రేడ్ చేయడం జరిగింది. ఉన్నత పాఠశాలల కాంపౌండ్ లోని ప్రాథమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలలో విలీనం చేసి 1నుండి 10 తరగతుల వరకు గల ఉన్నత పాఠశాలలుగా మార్పు చేసింది. కొన్నిచోట్ల 6 నుండి 10 తరగతుల వరకు ఉండే ఉన్నత పాఠశాలలను కూడా ఏర్పాటు చేసింది. 1 నుండి 12 వరకు, 6 నుండి 12 వరకు తరగతులు ఉండే హైస్కూల్ ప్లస్‌లోరెండు రకాలుగా పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగింది.పాఠశాలల వారీగా వాస్తవ పరిస్థితిని తెలుసుకునేందుకు ఒక పాఠశాలకు ఒక



యాప్ పేరుతో సమగ్ర డాష్‌బోర్డును సిద్ధం చేశారు.ప్రభుత్వం లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ పేరుతో సమగ్ర యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఉపాధ్యాయులు నిత్యం ముఖ ఆధారిత హాజరు వేసే గుర్తింపు సంఖ్య (ఐడీ), పాస్‌వర్డ్‌తో యాప్‌లో లాగిన్ కావొచ్చు. ఈ యాప్‌లో స్కూల్, టీచర్, స్టూడెంట్, గవర్నెన్స్, కమ్యూనికేషన్, డ్యాష్‌బోర్డు అనే ఆరు విభాగాలున్నాయి. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు అందజేత. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు ఈ కిట్‌లో ఒక్కో విద్యార్థికి అవసరమైన పాఠ్యాంశాలు (టెక్స్ బుక్స్) అలాగే వర్క్ బుక్స్, నోట్ బుక్స్, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ కూడా ఇస్తారు. విద్యార్థికి మూడు జతల యూనిఫాం, ఒక బ్యాగ్, బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్ట్ కూడా ఇస్తారు. ఒకటో తరగతి పిల్లల కోసం బొమ్మలతో కూడిన డిక్షనరీని ప్రత్యేకంగా తయారు చేశారు.ఈ కిట్‌ల కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం రూ.953.71 కోట్లు ఖర్చు చేస్తోంది. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లోని విద్యార్థులకు అందించే ఒక్కో కిట్కు ప్రభుత్వం రూ.2,279 ఖర్చుచేస్తోంది. 2025-26 విద్యా సంవత్సరానికి 35,94,774 మంది విద్యార్థులకు కిట్లు కొనుగోలు చేసారు.ఇందులో కేంద్రం రూ.175.03 కోట్లు, రాష్ట్రం రూ.778.68 కోట్లు భరించనున్నాయి. 1 నుంచి 8 తరగతి విద్యార్థులకు ఏకరూప దుస్తులకుకుట్టుకూలి కింద రూ.120, 9, 10 తరగతుల వారికి రూ.240 చెల్లించనున్నారు. తల్లికి వందనంతో రికార్డు సృష్టించారు. తల్లికి వందనం పథకం కోసం మొత్తం రూ.10,091 కోట్లు ఖర్చు విడుదల చేసినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఇందులో రూ.1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి వెళతాయని వెల్లడించారు. అప్పట్లో ఒకరికి మాత్రమే ఇస్తే.. ఇప్పుడు ఎంత మంది పిల్లలుంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తున్నామని ఆయన తెలిపారు. అంతేకాక విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించడానికి ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా విలువలపై పుస్తకాలను తీసుకొచ్చారు. 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఒకటి నుంచి ఇంటర్మీడియట్ వరకు పాఠ్యాంశాల్లో సమూల మార్పులు తీసుకొస్తున్నారు. ఇంటర్మీడియట్ సిలబస్‌ను మార్పు చేయ దంతోపాటు ప్రశ్నాపత్రాల విధానాన్ని మార్చనున్నారు. వెను కబడిన విద్యార్థులతోపాటు పిల్లలకు అదనపు బోధన అం దించేందుకు ఐఐటీ మద్రాస్‌తో కలిసి విద్యాశక్తి కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనున్నారు. అకడమిక్ క్యాలెండర్ ను సమర్థవంతంగా అమలు చేయడంతోపాటు డిజిటల్ మౌలిక సదుపాయాల్ని మెరుగుపర్చడం, ఫిజికల్, వర్చువల్ విద్యను ఏకీకృతం చేయడం ద్వారా మెరుగైన బోధన విధానాలను అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇంటర్మీడియట్‌లో వృత్తి విద్య విద్యార్థులకు ద్యుయల్ ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. జాతీయ నైపుణ్య విద్య అర్హత ఫ్రేమ్‌వర్క్, జాతీయ వృత్తి విద్య, శిక్షణ మండలితో కలిసి వీటిని ఇవ్వనున్నారు. పాఠశాల విద్యా శాఖలో కీలకమైన స్కూల్ కాంప్లెక్స్ విధానాన్ని ప్రభుత్వం రద్దుచేసింది. వాటి స్థానంలో క్లస్టర్ విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఇటీవల రాష్ట్రవిద్యాశాఖ ముఖ్యకార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు.వాటిని అనుసరించిన ప్రస్తుతస్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలు వాటి దూరం, ఆయా స్కూళ్లలో విద్యార్థులు, టీచర్ల సంఖ్యను క్షేత్ర స్థాయిలో పరిశీలించి 4,034 క్లస్టర్ కాంప్లెక్స్ లను ఏర్పాటు చేసింది. పాఠశాల విద్య డైరెక్టర్ వి. విజయరామరాజు పర్యవేక్షణలో అత్యంత సమర్థవంతంగా ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలను పూర్తి చేయడం జరిగింది. మొత్తం 67,732 బదలీలు, 4,477పదోన్నతులు అమలు చేయబడ్డాయి. వారిలో, 1,494 మంది గ్రేడ్॥ ప్రధానో పాధ్యాయులు బదలీకాగా, 1,375 మంది స్కూల్ అసిస్టెంట్‌లు ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు పొందారు. అదే విధంగా, 5,717 మంది మోడల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బదిలీ పొందారు. అందుకోసం స్కూల్ అసిస్టెంట్లను బదిలీ చేయడమే కాకుండా 1,592 మంది ఎస్జీటీలు మోడల్ స్కూల్స్ హెచ్ ఎమ్స్‌గాపదో న్నతులు పొందారు. స్కూల్ అసిస్టెంట్ విభాగంలో 27,804 మంది ఉపాధ్యాయులు బదిలీలు పొందగా, అదే విధంగా 1,510 మంది స్కూల్ అసిస్టెంటలుగా ఎస్‌జిటిల నుండి పదోన్నతి పొందారు. అదనంగా, 31,174 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లు, 1,199 మంది లాంగ్వేజ్ స్కాలర్లు 344 మంది ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లను బదిలీ చేశారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతుంది. ఇందులో భాగంగా విద్యా బోధనలో నాణ్యతను పెంపొందించేందుకు నిర్వహిస్తున్న వినూత్న కార్యక్రమం పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్. ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుండి 9 తరగతుల విద్యార్థులు గణితం, ఇంగ్లీష్, తెలుగు పాఠ్యాంశాల్లో వెనకబడి ఉంటే, సాంకేతికత సాయంతో విద్యార్థుల సవాళ్లను పరిష్కరించి, తరగతి గదిలో అభ్యసన ఫలితాలు మెరుగుపరచడమేలక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్షా శ్రీకారం చుట్టింది.ప్రభుత్వ పాఠశాలలకు స్టార్ రేటింగ్ ఇవ్వాలనివిద్యా శాఖ నిర్ణయించింది.విద్యార్థుల్లో క్రీడానైపుణ్యాలు పెంచేందుకు ఆటలకుసంబంధించిన సామగ్రి అందించనున్నారు. ప్రభుత్వ బడుల్లో కంప్యూటర్స్ ల్యాబ్‌లను

---

రాష్ట్రం

మహారాష్ట్ర

# ఒకే ఒరలో రెండు..

**ఎ.వి.వి ప్రసాద్**

నేనీదరిని.. నువ్వాదరిని అంటూ రెండు దశాబ్దాలుగాఎడమొగం, పెడమొగంగా ఉన్న 'అపూర్వ సహోదరులు' మరాఠీ కలిపింది మన ఇద్దరినీ అంటూ గతవారం చేతులు కలపడం మహారాష్ట్ర రాజకీయాలను కొత్త మలుపు తిప్పిందనే చెప్పాలి. బాలా సాహెబ్ ఠాకరే స్థాపించి పెంచి పోషించిన శివసేనలోనే తన రాజకీయ జీవితం ప్రారంభమైనా, 20సంవత్సరాల క్రితం 2005లో సొంత బాట వేసుకొని 'మహారాష్ట్ర నవ నిర్మాణ సేన' (ఎంఎన్ఎస్) అనే కొత్త పార్టీని స్థాపించి తనకు తానుగా ఎదుగుతున్న రాజ్ ఠాకరే తన పెదనాన్న కుమారుడైన ఉద్ధవ్‌ఠాకరేతో కలిసి ఒకే వేదికను ఎక్కడం,కలిసి ఉండేందుకే కలిసి వచ్చామని చెప్పడం రాష్ట్రంలోని అధికార బిజెపి కూటమికి వెన్నులో వణుకు పుట్టించిందని కూడా చెప్పాలి. ఎవరి కారణాలు వారికి ఉన్నా, శివసేన నుంచి రాజ్ విడిపోవడానికి, ఇప్పుడు కలవడానికి కూడా మరాఠీయే కారణం. అప్పట్లో శివసేన విద్యార్థి విభాగమైన'భారతీయ విద్యార్థి సేన' ను ప్రారంభించినవాడు రాజ్. మొదట్లో ఉద్ధవ్ కంటె పార్టీలో రాజ్‌కే ఎక్కువ ప్రాధాన్యం కనిపించడంతో బాలాసాహెబ్ కుమారునిగా ఉద్ధవ్‌ముందుకు వెళ్లడానికి చాలా ప్రయత్నాలే చేశారు. కానీ పదవుల పంపకంలో అలిగిన రాజ్ 2005లో శివసేన నుంచి నిష్క్రమించి 2006మార్చిలో ఎంఎన్ఎస్‌ను స్థాపించారు. ఆతర్వాత ఆయన మనసు మార్చి శివసేనలోకి తిరిగి రప్పించడానికి బాలా సాహెబ్ ఉన్నప్పుడే చాలా ప్రయత్నాలు జరిగాయి. కానీ ఏవీ ఫలించకపోగా, ఉద్ధవ్‌కు గట్టి ప్రత్యర్థిగా రాజ్‌బలాన్ని పెంచుకోవడంతో వారిద్దరిమధ్య రగిలిన సెగలు తర్వాత కాంగ్రెస్‌కు, బిజెపికి ఎంతో ఉపయోగించాయి. శివసేన కొన్నిసార్లు కాంగ్రెస్‌తోను, మరోసారి బిజెపితోను జతకట్టింది కానీ ఆ పొత్తును నిలుపుకొనలేక పోయింది. చివరికి అధికారానికి దూరమై బిజెపి కూటమికి రాష్ట్రాన్ని అప్పగించింది.. శివసేన గ్రాఫ్ పడిపోవడం, ఎంఎన్ఎస్ రేటింగ్ పెరగడంతో అన్నదమ్ములిద్దరిని తిరిగి కలపడానికి గతంలో కూడా కొన్ని ప్రయత్నాలు జరిగాయి.హిందీవ్యతి రేక ఉద్యమం జరిగినప్పుడల్లా ఇద్దరు వేర్వేరుగా ఆందోళనలు జరపడంతో వాటివల్ల తగినంత ప్రయోజనం లభించకుండా జారిపోయింది.ఇద్దరిలో రాజ్‌కు హిందీ వ్యతిరేకత చాలా అధికం. బిజెపి, కాంగ్రెస్‌తో చేతులు కలపడంతో ఉద్ధవ్‌ది సర్దుకుపోయే మనస్తత్వం. వారిద్దరూ ఇంతకాలం కలవకపోవడానికి అది కూడా ఒక కారణం. కానీ ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ హిందీని తప్పనిసరిచేసే త్రిభాషా విధానం అమలుచేయడానికి ప్రయత్నించడం, దానికి వ్యతిరేకంగా సోదరు లిద్దరూ వేర్వేరుగానే తొలుత ఆందోళనలు ప్రారంభించినా, చివరికి చేతులు కలపడంతో ప్రభుత్వ నిర్ణయం కూడా రాత్రికిరాత్రి మారిపోయి జూన్ 29న హిందీ అధ్యయనం తప్పనిసరి కాదంటూ ఫడ్నవిస్ కొత్త ఉత్తర్వులుజారీ చేయవలసి వచ్చింది.ఫడ్నవిస్ హిందీ విధానానికి నిరసనగా జులై 6,7 తేదీల్లో భారీఆందోళనలు జరపాలని సోద రులిద్దరు ప్లాన్ చేయడం తెలిసిన ముఖ్యమంత్రి వెంటనే కొత్త ఉత్తర్వులు జారీ చేయడంతో సమస్య తాత్కాలికంగా సద్దుమణిగినా వారిద్దరూ కలిసి విక్టరీ ర్యాలీ జరపాలనుకోవడంతో ఫడ్నవిస్‌కు పచ్చివెలక్కాయ గొంతులో పడినట్లయింది. తాను అమలు చేద్దామనుకున్న త్రిభాషా విధానం ఠాకరే సోదరులిద్దరినీ తిరిగి కలపడంతో ఇప్పుడు బిజెపి కూటమికి కొత్త సమస్య మొదలయింది. శివసేన షిండే వర్గం, ఎన్సీపి అజిత్ వర్గం బిజెపి కూటమిలోని ప్రధాన మిత్రపక్షాలు.అవి అవసరం కొద్దీఏర్పడిన పొత్తులే కావడంతో సమీకరణాలు మారితే ప్రభుత్వం మనుగడకు ముప్పు ఏర్పడే అవకాశాలే అధికం. డిప్యూటీ సిఎంగా ఉన్న అజిత్‌పవార్, ఒక కాలు కూటమిలోను, మరో కాలుశరద్‌పవార్ నాయకత్వంలోని ఎన్సీపీలోను పెట్టి ఉంచారన్నది అందరూ ఎరిగినదే.షిండేకు బిజెపితో



ఉద్ధవ్, రాజ్ ఠాక్రే

కలిసి సాగవలసిన అవసరం ఎక్కువఉంది. అధికారకూటమి లో లేకపోతే ఆగ్రూపులో ఎవరూ మిగలకపోవచ్చు. వారు మళ్లీ శివసేనలోకి వెళ్లే అవకాశాలే ఎక్కువ. అందువల్ల మిత్ర పక్షాలు జారిపోకుండా కాపాడుకోవడం ఫడ్నవిస్ మొదటి బాధ్యత. ఒక దశలో అజిత్‌వర్గం కూడా హిందీ వ్యతిరేకఆందోళనలకు మద్దతు ఇస్తుందని తెలియడం వల్లనే ఫడ్నవిస్ తనవిధానంలో మార్పు చేశారని అంటున్నారు. కానీ అది ఠాకరే సోదరులిద్దరు తిరిగి కలవడానికి ఉపయోగపడడంతో ఫడ్నవిస్‌కు కొత్త తలనొప్పి మొదలయినట్లయింది. అసెంబ్లీ ఎన్ని కలకు ఇంకా చాలా వ్యవధి ఉన్నా, డిసెంబర్ లేదా జనవరిలో బృహన్ముంబయి ఎన్నికలుజరు గబోతున్నాయి. ఆ ఎన్నికల్లో గెలిచిన వారికి మరాఠా రాజకీయంమీద ఎక్కువ పట్టు ఉంటుంది. ఠాకరే సోదరులిద్దరు చేతులు కలపడం వల్ల ముంబయి వారి ఖాతాలోకి వెళ్తే ఏంచేయాలన్న ది ఫడ్నవిస్‌కు మరో సమస్య. గత ఎన్నికల్లో ఉద్ధవ్ శివసేన గ్రూప్‌కు 84 సీట్లు వస్తే, బిజెపి కి రెండు తక్కువగా 82సీట్లు వచ్చాయి. ఎంఎన్ ఎస్‌కు ఏడు మాత్రమే లభించాయి.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి (బిజెపి,షిండే శివసేన, అజిత్ ఎన్సీపీ) విజయం సాధించడంతో ఎన్నికలు జరిగితే ముంబయి కూడా తమ అధీనంలోకి వస్తుందనే ధీమాతో వారు ఉన్నారు. కానీ ఇప్పుడు రాజ్, ఉద్ధవ్ చేతులు కలపడంతో సమీకరణాలు పూర్తిగామారిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. అసెంబ్లీఎన్ని కల్లో ఉద్ధవ్ కూటమికి 10 శాతం ఓట్లు వస్తే, రాజ్ ఎంఎన్ఎస్ కు 1.56 శాతం ఓట్లు వచ్చాయి. వారిద్దరితో పాటు షిండే గ్రూపు నుంచి కూడా కొంత ఓట్ల శాతం బదలీ అయితే వారి విజయాన్ని ఎవరూ నిరోధించలేకపోవచ్చు. ఇప్పుడు హిందీ కంటె ఫడ్నవిస్ ముందున్న ప్రధాన సమస్య ఇదే. రాజ్, ఉద్ధవ్ నిజంగా ఒకే ఒరలో ఇమడగలిగితే నిజంగానే అద్భుతాలు సృష్టించగలుగుతారు. హిందీ విధానంలో వెనక్కి తగ్గితే తనకు మద్దతు పెరుగుతుందనుకొన్న ఫడ్నవిస్ కు చుక్కెదురైనట్లే కనిపిస్తోంది.

---

దేశం

పాకిస్థాన్

# పాక్ కంట్లో నలుసుగా 'బెలూచ్'!

**గన్ని మోహన్**

భారత్‌పైకి నిత్యం కాలుదువ్వుతూ చొరబాట్లు, ఉగ్రవాదం ఇలా తనకు అందివచ్చిన ప్రతి అస్త్రాన్ని ప్రయోగించిన దాయాది పాకిస్థాన్‌కు ఇప్పుడు బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ అదే బిఎల్ఏ పక్కలో బల్లెంగా మారింది. మానీళ్లు, మావనరులు, మా సంపద మాకే దక్కాలంటూ ప్రత్యేక దేశంగా ఆవిర్భవించాలని దశాబ్దాలుగా జరుపుతున్న పోరాటం మరింత ఉద్రిక్తంగా మారింది. ప్రత్యేకించి పాక్‌లో సంకీర్ణకూటమి వచ్చిన తర్వాత ఈ డిమాండ్ మరింత పెరిగింది.తరచూ బెలూచ్ విముక్తి సైన్యం చేస్తున్న ఈ పోరాటంలో అనేక దాడులు చేసి తన లక్ష్యాలను సాధించింది. ఈ బిఎల్ఎను కట్టడిచేసేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నా బెలూచ్ సైన్యం మాత్రం తన దాడులు నిరంతరం కొనసాగిస్తూనే ఉంది.షెహబాజ్‌షరీఫ్ పదవిలోకి రావడం, ఆపై సైనిక చీఫ్‌గా మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ఆసిమ్‌మునీర్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత బెలూచ్ సైన్యం దాడులు మరింత ఉధృతం చేసింది. ప్రత్యేక దేశంగా తాము ఏర్పడి తీరుతామంటూ బెలూచిస్తాన్ ప్రజలు ఎప్పటి నుంచో చేస్తున్న డిమాండ్ ఈసారి ఖచ్చితంగా సాధించుకుంటామన్న ధీమాతో ఉన్నారు. అందుకు సాయుధ పోరాటం ఒక్కటే మార్గం అన్నట్లు వారుచేస్తున్న దాడులు స్పష్టం చేస్తున్నాయి.బెలూచ్ జాతీయ విముక్తి పోరాటం పేరిట చేస్తున్న ఈ సాయుధ పోరును ముందుండి నడిపిస్తున్నది బెలూచిస్తాన్ లిబరేషన్ ఫ్రంట్ మరికొన్ని స్వతంత్ర పోరాట శక్తులు మాత్రమే. అయినా కూడా సైన్యానికి సైతం అంతుబట్టకుండా దాడులు చేయడంలో వీటికవే సాటిగా నిలుస్తున్నాయి. బెలూచిస్తాన్ ప్రావిన్స్‌లో తాజాగా ఆపరేషన్ బామ్ పేరిట నిర్వహించిన దాడుల్లో ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం అయ్యాయి. 17 చోట్ల చేసిన దాడుల్లో అక్కడ ప్రభుత్వ ఆస్తులు మాత్రమే టార్గెట్‌గా నిలిచాయి. పంజ్‌గూర్, సురాబ్, కెచ్, ఖరన్ వంటి ప్రాంతాలతో పాటు అనేక జిల్లాల్లో దాడులు చేసింది. మక్రాన్ తీరం నుంచి కోహ్-ఎ-సులేమాన్ పర్వతశ్రేణివరకూ తమ పోరాటం విస్తరించిందని బిఎల్ఎఫ్ చెపుతోంది. సైనిక చెక్‌పోస్టులుసైతం ఈ దాడుల్లో ధ్వంసం అయ్యాయి. దాడులు చేయడం బిఎల్ఎఫ్‌కు కొత్తేమీ కాదు. రెండునెలలక్రితమే పాక్‌లో పర్వతశ్రేణుల మధ్య నుంచి వెళ్లే రైలు మార్గంలో జాఫర్‌రైలును హైజాక్ చేసారు. రైలులో ఉన్న పాక్ జవాన్లందరినీ బందీలుగాచేసారు. 90 మందిని కాల్చివేసినట్లు బిఎల్ఎఫ్ ప్రకటించింది. భారత్‌లో పహల్గాం దాడి తర్వాత పాక్ ఉగ్రస్థావరాలపై నిర్వహించిన ఆపరేషన్‌సింధూర్ అనంతరం ఈ బెలూచిస్తాన్ స్వాతంత్ర్య పోరాటం మరింత పెరిగింది. తాము ప్రత్యేక దేశంగా ప్రకటించుకుంటున్నామని, తమ దేశకరెన్సీ,తమ దేశ జెండా, తమ భౌగోళిక స్వరూపంగుర్తించాలంటూ ఇటు భారత్‌తోపాటుఅటు ఐక్యరాజ్యసమితిని కూడా కోరిన సంగతి తెలిసిందే. మరోపక్క ఈ పోరాటాన్ని అణిచివేయాలంటే పాకిస్థాన్‌కు సైనిక పాలన ఒక్కటే మార్గం అన్న ప్రచారం కూడా తెరపైకి వచ్చింది. అందుకు అనుగుణంగానే ఇటీవలి కాలంలో సైనిక చీఫ్ ఆసిమ్ మునీర్ వ్యవహారశైలి కూడా కనిపిస్తోంది. భారత్‌పై తలుచుకున్నపుడల్లా కాలు దువ్వడం, అంతర్జాతీయ వేదికలపై కాశ్మీర్ ఎప్పటికీ మాదే అంటూ ప్రగల్భాలు పలకడం అలవాటైన పాకిస్థాన్ తన దేశంలో ఎదురవుతున్న ముప్పును మాత్రం సర్దుబాటు చేసుకోలేని స్థితిలో ఉంది. ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయిన తరుణంలో బెలూచిస్తాన్‌లో ఉన్న అపారమైన వనరులన్నింటినీ చైనాకు తాకట్టుపెట్టి పబ్బం గడుపుకుంటున్నదన్న భావన బెలూచ్ ప్రజల్లో నిలిచింది. వాస్తవానికి బెలూచిస్తాన్‌లో అపారమైన ఖనిజ వనరుల సంపద ఉంది. రాగి, బంగారం, క్రోమైట్, బొగ్గు, ముడి ఇనుముతో పాటు లిథియం వనరులు కూడా అపారంగా ఉన్నాయి. అలాగే బెరైట్, సల్ఫర్, మార్బుల్, లెడ్, జింక్ వంటివి అనేక వనరులున్నాయి. రేఖో డిఖ్ ప్రాజెక్టు పరంగా చూస్తే ప్రపంచంలోనే అతిపెద్ద రాగి, బంగారం నిల్వలున్న ప్రాంతంగా నిలిచింది. ముస్లింబాగ్ ప్రాంతంలో క్రోమైట్, ఛాగాయ్, ఖుజ్‌దార్ ప్రాంతాల్లో అపారమైన లిథియం నిల్వలున్నట్లు పాక్‌కు దగ్గరవుతున్న చైనా గుర్తించింది. అందుకే ఈ ప్రాంతంలోనే వివిధ ప్రాజెక్టులు, కారిడార్లు నిర్మించేందుకు పాక్ ప్రభుత్వానికి ఆర్థికవనరులు దండిగా అందిస్తోంది. రానురాను ఈ ప్రాంతంపై పట్టు సాధిస్తున్నది. ఈ ధోరణులు గుర్తించిన తర్వాతనే బెలూచిస్తాన్‌లో స్వాతంత్ర్యపోరాటం, విముక్తి పోరాటం పేరిట ఆందోళనలు పెరిగిపోయాయి. ఇటు బెలూచ్ విముక్తి పోరాటంతో పాటు పాకిస్థాన్‌కు ఇప్పుడు అఫ్ఘాన్ సరిహద్దు వైపు నుంచిమరో ఉగ్రవాదసంస్థ నుంచి ముప్పుపొంచి ఉంది.టిటిపి పేరిట ఈసంస్థ ఒకవిధంగా మారణహోమాన్ని సృష్టిస్తున్నదనే చెప్పాలి. ఈ ఒండు అంతర్గత ముప్పును అధిగమించలేని పాకిస్థాన్ భారత్ పైకి మాత్రం అటు చైనా,ఇటు బంగ్లాదేశ్‌లను కలుపుకుని కయ్యానికి కాలు దువ్వుతోంది. నిజానికి వ్యవసాయం,పశుసంపద కూడా అపారంగా ఉంది. సహజవాయువు, బొగ్గు, ఇతర ఖనిజ వనరుల తవ్వకాలతో ఆర్థిక వ్యవస్థకు ఈ ప్రావిన్స్ మూలస్తంభంగా నిలిచింది. పాక్ నైరుతి భాగంలో ఉన్న బెలూచిస్తాన్‌కు సరిహద్దు ఇరాన్, అఫ్ఘానిస్థాన్‌లతోపాటు ఖైబర్ ఫఖ్తూన్‌క్వా, పంజాబ్, సింధ్‌రాష్ట్రాలు ఉన్నాయి. అపారమైన ఖనిజ వనరులున్న ఈ ప్రాంతాన్ని పాక్ వదులుకునేందుకు సిద్ధంగా లేకపోయినా అగ్రరాజ్యాలు అంటే చైనా,అమెరికా వంటి దేశాలు మాత్రం ఈ ప్రాంతంపైనే ఫోకస్ పెంచాయి. తమ ప్రాంతం అభివృద్ధికి స్థానిక వనరులే కీలకం అని భావించిన బెలూచ్ పౌరుల పోరాటం సాయుధ పోరాటంగా మారటానికిఇదే కారణం.ఈస్థాయిలో ఉద్రిక్తతలు, హింస పెరిగి పోవడానికి కారణం కూడా పాక్ పాలకులేనని చెప్పకతప్పదు. ఇప్పటికైనా తప్పులు తెలుసు కుని ప్రాయా శ్చిత్తం లేకుంటే పాక్ పాలకులు మరింతగా ముప్పును ఎదుర్కొనాల్సి వస్తుందని నిస్సందేహంగా చెప్పవచ్చు.



బెలూచ్

---

# ప్రజల జీవితాలతో కల్తీ కల్లు దళారుల చెలగాటం!



మన్నారం నాగరాజు

పొద్దంతా కష్టపడే కార్మికులు, రైతులు సాయంత్రం ఓ గ్లాసు మంచి కళ్ళు తాగి అలసట మరిచిపోవాలని ఆశ పడతారు.సహజమైన కల్లు ఒక్కసారైనా జీవానికి ఊపిరిలా కావాలి. కానీ వారికి కల్తీ కల్లు నీటికి బాదం వాసనలు కలిపి, రసాయనాలు మిక్స్‌చేసి వాసన వచ్చేలా చేసి, అసలు ఆరోగ్యాన్ని నాశనం చేసే ద్రవ్యాలను కలిపి ప్రజల జీవితాలతో దళారులు ఆడుకుంటున్నారు. కల్లును తాటి చెట్టు లేదా ఈత చెట్టు నుంచి నేరుగా తీసుకుంటారు. దీన్ని త్రాగుట వలన కొంత ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని భావించబడుతుంది. అయితే, కల్లును మితంగా తీసుకుంటే మంచిదే కాని, అధికంగా తీసుకుంటే అనారోగ్యానికి దారితీస్తుంది. కల్లు తయారీలో స్వచ్ఛత లేదనేది మరో సమస్య. అయినప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో కల్లు ఆదాయ మూలంగా మారినప్పటికీ, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కల్లుపై నియంత్రణ అవసరం. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కల్తీకల్లు అనేది ఒక పెద్ద ముప్పుగా మారింది. ఇది నేరగాళ్లకు లాభాన్ని తెస్తున్నా, సామాన్య ప్రజలకు మాత్రం విషపూరిత జీవనాన్ని అందిస్తోంది. కల్తీకల్లు ఉత్పత్తి, వ్యాప్తికి అనేక కారణాలు ఉన్నాయి. వీటిని సమగ్రంగా విశ్లేషించాల్సిన అవసరం ఉంది. ప్రధానంగా ఈ కారణాలు సామాజిక, ఆర్థిక, పాలనా విధానాలలో లోపాలు కలిగినవిగా చెప్పవచ్చు.అసలైన మద్యం ధరలు అధికం కావడం. రోజువారీ కూలీలు, చిన్న ఉద్యోగాలు చేసే వారు ఎక్కువ ఖర్చు చేయలేరు. అందువల్ల చవకగా దొరికే కల్తీ కల్లు వైపు మొగ్గు చూపుతారు.కల్తీ కల్లు కారణంగా ఎందరో జీవితాలు అర్థంతరంగా ముగిసిపోతున్నాయి. ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. కల్లు ప్రియుల బలహీనతలను ఆసరాగా చేసుకుని కల్లు డిపో నిర్వాహకులు కల్లులో నిషేధిత మత్తు పదార్థాలు మోతాదుకు మించి కలిపి విక్రయిస్తున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని రాబట్టుకునేందుకు ఈ విధంగా అడ్డదారి ఫార్ములాను వాడుతున్నారు. దీంతో కొద్దికొద్దిగా మత్తుకు అలవాటు పడి, ఒక్కరోజు కూడా కల్లు మత్తు లేకుండా ఉండలేని స్థితిలోకి వెళ్లిపోతున్నారు. కల్తీ కల్లుకు బానిసలవుతున్నారు. డిపో నిర్వాహకులు తమ వ్యాపారాన్ని పెంచుకోవడానికి నిరుపేదలు, రోజువారీ కూలీలనే టార్గెట్ చేసుకుంటున్నారు.ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కల్లు గీసే చెట్లు, వాటి నుంచి ఉత్పత్తయ్యే కల్లుకు, ప్రతిరోజూ కల్లు సేవించే కల్లు క్వాంటిటీకి ఎక్కడా పొంతన ఉండదు. దీంతో కృత్రిమంగా కల్లు తయారు చేయడం పైనే దృష్టి సారిస్తున్నారు కల్లు డిపో నిర్వాహకులు. నీళ్లలో తెల్లగా నురుగు వచ్చేలా ఓ లిక్విడ్ కలిపి కల్లులా కనపడేలా కృత్రిమ కల్లును తయారు చేస్తారు. దానిలో మత్తు కోసం డైజోఫాం, ఆల్ప్రాజోలం వంటి నిషేధిత మత్తు పదార్థాలు కలుపుతారు. కల్లు తాగే వారి అవసరాలను బట్టి కొంచెం మోతాదుకు మించి కూడా డైజోఫాం, ఆల్రాజోలం, మిథైల్ ఆల్కహాల్, యాసిడ్లు, రంగు పదార్థాలు వేసి నకిలీగా తయారుచేసి అమ్ముతారు. ఈత చెట్ల నుండి తీసే కల్లు మాదిరిగా కనిపిస్తున్నప్పటికీ సహజసిద్ధమైన కల్లు కాదని తెలిసినా, కృత్రిమంగా మత్తు పదార్థాలు కలిపి తయారుచేసిన కల్లు అని తెలిసినా కల్లు ప్రియులు దాన్నే ఇష్టంగా తాగుతున్నారు. క్రమక్రమంగా కృత్రిమ కల్లుకు బానిసలుగా మారిపోతున్నారు. కల్తీ కల్లు విక్రయాలు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా యధేచ్ఛగా జరుగుతున్నా సంబంధిత ఎక్సైజ్ అధికారులు తమకేం పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. కల్లు డిపో నిర్వాహకుల నుంచి తమకు రావాల్సిన నెలవారీ ముడుపులు ఠంచనుగా వారి జేబుల్లోకి వెళితే ఎవడెలా చస్తే తమకేంటనే ఉద్దేశంతో ఎక్సైజ్ అధికారులు పనిచేస్తున్నట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసు, ఎక్సైజ్ అధికారులు కొన్ని సందర్భాల్లో పట్టించుకోకపోవడం, లేదంటే లంచాల విషయంలో రాజీపడటం వల్ల ఈ వ్యాపారం పెరుగుతోంది. ఇది కల్తీకల్లు వ్యాపారులకు మరింత ధైర్యాన్ని



ఇస్తోంది. హైదరాబాద్ నగరంలో కల్లు తాగుతున్నవారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ముఖ్యంగా మురికివాడలలో నివసించే పేదలు ఎక్కువగా కల్లు తాగుతున్నారు. కల్లుకు ఉన్న డిమాండును దృష్టిలో ఉంచుకొని కల్లు అమ్మేవారు సింథటిక్ కల్లు తయారుచేయడం మొదలుపెట్టారు. దానిలో మత్తు రావడానికి ప్రమాదకరమైన క్లోరల్ హైడ్రేట్, డైజోపామ్, ఆల్రజోలం వంటివి కలపడంతో ప్రజల ఆరోగ్యంపై చాలా ప్రభావం పడడం మొదలైంది. క్లోరల్ హైడ్రేట్ నాడీమండలంపై ప్రభావం చూపుతుంది. కడుపులోని పేగులలో మంటలకు కారణమవుతుంది. లివర్ డామేజ్ చేస్తుంది. కంటిచూపు మందగించడం, గుండెపై ప్రభావం చూపుతుంది.ఈ పరిస్థితులను గమనించి 2004లో అప్పటిప్రభుత్వం హైదరాబాద్ నగరంలో 50కి.మీ. లోపు ఈత, తాటి చెట్లు లేనందున దుకాణ దారులు సింథటిక్ కల్లు తయారుచేస్తున్నారని కల్లు దుకాణాలన్నీ మూయించారు. దీనిపై గీత సహకార సంస్థ వారు హైకోర్టును ఆశ్రయించారు. (డబ్ల్యుపి. సంఖ్య 18181 /2004). రాష్ట్ర ప్రభుత్వం ఆబ్కారీ శాఖ పాలసీ ప్రకారం హైదరాబాద్ నగరం చుట్టూ 50 కి.మీ. లలోపు తాటి,ఈత చెట్లు లేవని, హానికరమైన రసాయనాలతో కల్తీ కల్లు తయారుచేసి అమ్ముతున్నారని, 2002 నుంచి 2004 సంవత్సరాలలో కల్తీకల్లు అమ్మకంపై3,100 కేసులు నమోదు చేయడం జరిగిందని, సుమారు 100 మంది కల్తీ కల్లు బారినపడి చనిపోయినారని కోర్టుకు తెలిపింది. ప్రజల ఆరోగ్య దృష్ట్యా హైదరాబాద్ నగరంలో కల్లు దుకాణాలు మూయించినట్లు వెల్లడించింది. ప్రభుత్వ చర్యను కోర్టు సమర్థిస్తూ కేసు కొట్టివేసింది. 2004 నుంచి 2014 వరకు హైదరాబాద్ నగరంలోని కల్లు దుకాణాలు మూతపడ్డాయి. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత మూతపడ్డ కల్లు దుకాణాలను ప్రభుత్వం జీఓ 24 ప్రకారం 49 2014న మళ్లీ తెరిపించింది. ప్రభుత్వం నీరా అమ్మకం అంటూ కొత్త రాగం అందుకుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గుడుంబాను 2015లో ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేసింది. కానీ, కల్తీకల్లు హానికరమని తెలిసినా మూతపడ్డ దుకాణాలు తెరిపించికల్లు తాగడాన్ని ప్రోత్సహించింది. నిజానికి ప్రస్తుత సీజన్లో తాటి చెట్లకు ఆశించిన స్థాయిలో కల్లు ఉత్పత్తి కాదు. ఒకటి రెండు తాటి చెట్ల నుంచికల్లును సేకరించినా, ఇది వారి సొంత అవసరాలకు కూడా సరిపోదు. కానీ జిల్లాలోని ఏ ప్రధాన రోడ్డువెంట చూసినా కృత్రిమ కల్లు దుకాణాలే దర్శనమిస్తున్నాయి. ఎప్పటికప్పుడు ఆయా దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి, నమూనాలు సేకరించాల్సిన ఎక్సైజ్ అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తుండటంపై అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈవిషయంపై సరియైన నిర్ణయం తీసుకోవాలి. ఇక తమిళనాడురాష్ట్రంలో తాటి చెట్టు రాష్ట్ర వృక్షం అక్కడ కల్లు అమ్మకం పై నిషేధముంది. తాటికల్లును బెల్లంగా తయారుచేసి గీత పని వారు అధిక లాభాలు పొందుతున్నారు. కేరళ రాష్ట్రంలో కల్లును మత్తు పానీయంగా ప్రకటించారు. దీనిపై గీత కార్మికులు సుప్రీంకోర్టును ఆశ్రయించగా కేరళ ప్రభుత్వం కల్లులో 8.1శాతం ఆల్కహాలు ఉంటుందని, మామూలు బీరులో 6 శాతం మాత్రమే ఆల్కహాలు ఉంటుందని అందుకే కల్లును మత్తుపానీయంగా ప్రకటించామని కోర్టుకి తెలుపగా కేసు కొట్టివేసింది. ఇక మొన్న కూకట్‌పల్లిలో కల్తీ కల్లు తాగి అవస్థకు గురైన వారిలో ఐదుగురు చనిపోయారు. దాదాపు 15 మందిని నిమ్స్,గాంధీ హాస్పిటల్‌లకు తరలించారు. కూకట్‌పల్లి ఉషా ముల్లపూడి రోడ్డులో ఎల్లమ్మబండ ప్రాంతంలోని కళ్ల దుకాణాల్లో కళ్ళు తాగిన వారికి సోమవారం ఉదయం వాంతులు విరోచనాలు అయినట్టు తెలుస్తుంది. కల్తీకల్లు నిర్మూలన ఒకటే ప్రభుత్వ బాధ్యత కాదు. ఇది సమాజం మొత్తం కలిసి చేయాల్సిన బాధ్యత. దీన్ని అరికట్టేందుకు కొన్ని ముఖ్యమైన కల్తీకల్లు తయారీదారులపై జీవిత ఖైదు లేదా మరణశిక్ష విధించాలి. నేరస్తులకు బెయిల్ అవకాశాలు తగ్గించాలి. పోలీసులు, ఎక్సైజ్ అధికారులు నిర్లక్ష్యం చేస్తే వారిపై సస్పెన్షన్‌తో పాటు విచారణ జరిపించాలి. అధిక ధరల వల్ల ప్రజలు కల్తీవైపు వెళ్లకూడదు. చౌక ధరలోహాని కర రసాయనాలు లేని మద్యం అందుబాటులో ఉండేలా చూడాలి. గ్రామీణ ప్రాంతాల్లో నాటకాల ద్వారా, విద్యార్థుల కు కథానికల ద్వారా కల్తీకల్లు ప్రమాదాలను తెలియజేయా లి. మీడియా, సోషల్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహిం చాలి.బాధిత కుటుంబాలకు తక్షణపరిహారం మాత్రమే కాదు దీర్ఘకాలిక

13-7Pg5.qxd:13-7Pg5.qxd 1/1/02 6:03 AM Page 1



# దక్షిణాదిరాష్ట్రాల అభివృద్ధితోనే 'వికసిత్ భారత్'

## కేరళలో బిజెపి మొరార్జీభవన్ ప్రారంభించిన హోంమంత్రి అమిత్‌షా



**తిరువనంతపురం, జూలై 12:** దక్షిణాది రాష్ట్రాలు బలోపేతం కాకుండా వికసిత్ భారత్ సాధ్యం కాదు అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. శనివారం కేరళలో బీజేపీ రాష్ట్ర కమిటీ కార్యాలయాన్ని, మొరార్జీ భవన్‌ను ప్రారంభించిన ఆయన, అక్కడి అధికార, ప్రతిపక్ష పార్టీలపై విమర్శల వర్షం కురిపించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నిర్వహించబోయే నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాల ఆందోళనను గమనించామని, వాటిని కూడా పరిగణనలోనికి తీసుకునే పునర్విభజన జరుగుతుందని ఆయన అన్నారు. సీపీఎం నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్, ప్రతిపక్ష కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్‌లు రాష్ట్రంలో అవినీతిని సృష్టించాయని, బుజ్జగింపు రాజకీయాలను అనుసరిస్తున్నాయని దుయ్యబట్టారు. ఈ రెండు పార్టీలు కేరళను పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్‌ఐ) లాంటి దేశ వ్యతిరేక శక్తులకు సురక్షితమైన స్వర్గధామంగా మార్చాయని ఆరోపించారు. పుత్తారికండం మైదానంలో జరిగిన వార్డు స్థాయి నాయకుల సమావేశంలో, పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులతో బీజేపీ పెద్ద సమావేశాన్ని నిర్వహించింది. అందులో పాల్గొన్న అమిత్ షా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ మాత్రమే కేరళ రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకురాగలదు. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ వల్ల ఇది సాధ్యంకాదు. బలమైన దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి లేకుండా వికసిత్ భారత్ సాకారం కాదు. వికసిత్ భారత్‌కు మార్గం వికసిత్ కేరళం ద్వారానే ఉంటుంది. కనుక ఇప్పటి నుంచి బీజేపీ ప్రాథమిక లక్ష్యం వికసిత్ కేరళం అవుతుందని అన్నారు. వికసిత్ కేరళ మిషన్ లోగోను ఆవిష్కరించిన అమిత్ షా ఇదే సభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి పీఠం కంటే కేరళ రాష్ట్ర అభివృద్ధే (వికసిత్ కేరళం) తమ ధ్యేయమని అన్నారు. 2022లో కేంద్ర ప్రభుత్వం పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాఖి (పీఎఫ్ ఐ)తోపాటు, దాని అనుబంధ సంస్థలను చట్టవిరుద్ధమైనవిగా ప్రకటిం చింది. అయితే పీఎఫ్‌ఐపై కేరళ ప్రభుత్వం నిషేధం విధించలేదు. దీనిపై కూడా అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు. పీఎఫ్‌ఐ సంస్థపై నిషేధం విధించే అన్ని అధికారాలు కేరళ ప్రభుత్వానికి ఉన్నప్పటికీ, ఎందుకు అలా చేయ డంలేదని ప్రశ్నించారు. కానీ మోదీ సర్కార్ దేశ వ్యతిరేక శక్తులపై ఉక్కుపాదం మోపిందని, అందులో భాగంగా వివిధ ప్రాంతాలకు వ్యాపించిన పీఎఫ్‌ఐపై నిషేధం విధించి, దాని అగ్ర నాయకులను అరెస్ట్ చేయించిందని అమిత్ షా పేర్కొన్నారు. బీజేపీ, సీపీఎం రెండూ కేడర్ ఆధారిత పార్టీలు. అయితే ఈ రెండు పార్టీల మధ్య ప్రధానమైన వ్యత్యాసం ఉంది. బీజేపీ కేడర్ కోసం కాకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తుంది. కానీ సీపీఎం రాష్ట్ర అభివృద్ధి కంటే కార్యకర్తల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తుందని అమిత్ షా అన్నారు. అసోం, త్రిపురల్లో బలమైన పార్టీలు ఉన్నప్పటికీ, అక్కడ బీజేపీ ప్రభుత్వాలను ఏర్పాటు చేసిందని, అలాగే తమిళనాడులో కూడా తమ పార్టీ అధికారంలోకి వస్తుందని అమిత్ షా అన్నారు. ఇక 2026 కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి, ప్రభుత్వం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా బీజేపీ బరిలోకి దిగుతుందని ఆయన ప్రకటించారు. కేరళలో ఈ ఏడాది చివర్లలో స్థానిక సంస్థల ఎన్నికలు, వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోనే అమిత్ షా కేరళలో బీజేపీ రాష్ట్ర కమిటీ కార్యాలయాన్ని, మొరార్జీ భవన్‌ను ప్రారంభించారు.

# ఉత్పత్తిరంగమే ఉపాధికల్పనకు మూలం



## రోజ్‌గార్‌మేళా 16వ ఎడిషన్‌లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జూలై 12:** ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు భారత్ వేగంగా అడుగులు వేస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన గత 11 ఏళ్లలో ప్రతి రంగంలోనూ దేశం పురోగతి సాధించిందని పేర్కొన్నారు. రోజ్‌గార్ మేళ 16వ ఎడిషన్‌లో మాట్లాడిన ప్రధాని మోడీ ఈసందర్భంగా కొంతమందికి రోజ్‌గార్ నియామకపత్రాలను అందచేసారు. భారతదేశానికి ఉన్న గొప్ప బలాల్లో తయారీ రంగం ఒకటని అన్నారు. తమ ప్రభుత్వం ప్రైవేట్ రంగంలో ఉపాధి పెంచడానికి చర్యలు చేపడుతోందని వెల్లడించారు. భారత ప్రభుత్వం ప్రైవేట్ రంగంలో కొత్త ఉపాధి అవకాశాలను సృష్టించడంపై దృష్టి పెట్టింది. ఇందుకోసం ఇటీవలే ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకం (పీఎల్‌ఐ) ను ఆమోదించింది. ఈ పథకం కింద, ప్రైవేట్ రంగంలో మొదటిసారి ఉద్యోగాన్ని పొందినవారికి ప్రభుత్వం మొదటి నెల రూ.15,000 అందిస్తుంది. ఇందుకోసం ప్రభుత్వం దాదాపు రూ.1లక్ష కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. ఈ పథకం సుమారు 3.5 కోట్ల ఉద్యోగాలు సృష్టించడంలో సహాయపడుతుందని మోడీ అన్నారు. తమ ప్రభుత్వం తయారీ రంగాన్ని ప్రోత్సహిస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. నేడు భారతదేశపు గొప్ప బలాల్లో తయారీ రంగం ఒకటి. దీని ద్వారా పెద్ద సంఖ్య ఉద్యోగాలు సృష్టించబడుతున్నాయి. అందుకే తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఈ సంవత్సరం బడ్జెట్లో మిషన్ మాన్యుఫాక్చరింగ్‌ను ప్రకటించాం. అంతేకాదు మేము మేక్ ఇన్ ఇండియా ప్రచారాన్ని బలోపేతం చేశాము. భారత్‌లో ఎలక్ట్రానిక్స్, మొబైల్ ఫోన్ తయారీ, రక్షణ తయారీ రంగాలు భారీ స్థాయిలో వృద్ధి సాధించాయని మోడీ తెలిపారు. పీఎల్‌ఐ స్కీమ్ కింద దేశంలో 11 లక్షల ఉద్యోగాలు సృషించామన్నారు. ముఖ్యంగా ఇటీవలి సంవత్సరాల్లో మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్స్ రంగాలు బాగా విస్తరించాయి. నేడు దేశంలో రూ.11 లక్షల కోట్ల విలువైన ఎలక్ట్రానిక్స్ తయారవుతున్నాయి. గత 11 ఏళ్లలో ఈ రంగం 5 రెట్లు ఎక్కువగా వృద్ధిని సాధించింది. గతంలో మొబైల్ ఫోన్ తయారీలో 24 యూనిట్లు మాత్రమే ఉండేవి. కానీ ఇప్పుడు ఇవి 300 యూనిట్లకు పెరిగాయి. ఇందులో లక్షలాది మంది యువత పనిచేస్తున్నారు అని మోడీ చెప్పారు.

ఆపరేషన్ సిందూర్ తర్వాత రక్షణ ఉత్పత్తుల తయారీలో వేగవంతమైన వృద్ధి జరుగుతోందని మోదీ అన్నారు. రక్షణ ఉత్పత్తుల తయారీలో భారత్ కొత్త రికార్డులు సృష్టిస్తోందని మన డిఫెన్స్ ప్రొడక్షన్ ఏకంగా రూ.1.25 లక్షల కోట్లు దాటిపోయిందన్నారు.

# చిరాగ్‌పాశ్వాన్‌ను హత్య చేస్తామని ఇన్‌స్టా పోస్టులు!

## సైబర్‌సెల్‌కు ఫిర్యాదులు చేసిన ఎల్జేపీ నాయకులు



**పాట్నా,జూలై 12:** కేంద్ర మంత్రి లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్‌కు సోషల్ మీడియాలో హత్యా బెదిరింపులు వచ్చాయని, ఆయన పార్టీ ప్రతినిధి రాజేష్ భట్ శుక్రవారం తెలిపారు. చిరాగ్‌ను చంపేస్తానని బెదిరిస్తూ టైగర్ మెరాజ్ ఇడిసి పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ పెట్టారని ఆయన తెలిపారు. ఈ సంఘటన బిహార్ రాజకీయాల్లో కలకలం రేపింది. ఈ విషయంపై భట్ పాట్నాలోని సైబర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పాశ్వాన్‌కు పెరుగుతున్న ప్రజాదరణ కారణంగానే ఈ బెదిరింపులు వచ్చాయని పేర్కొన్నారు. పోలీసులు వెంటనే ఈ విషయంపై స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. గతవారం సారన్‌లో జరిగిన సభలో పాశ్వాన్ ప్రసంగించారు. అందులో రాబోయే బిహార్ ఎన్నికలకు తాను పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. బిహార్ ప్రజలు, సోదర సోదరీమణుల కోసం పోటీ చేస్తానని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఈ క్రమంలోనే ఆయనకు హత్యా బెదిరింపులు రావడం గమనార్హం. ఈ ఏడాది చివర్లో అక్టోబర్ లేదా నవంబర్‌లో బిహార్ ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఇందుకు సంబంధించి భారత ఎన్నికల కమిషన్ అధికారిక తేదీని ప్రకటించలేదు. ఎన్నికల్లో నేను ఏ స్థానం నుంచి పోటీ చేయాలనేది ప్రజలే నిర్ణయిస్తారు. నేను ఏ నిర్ణయం తీసుకున్నా అది ప్రజల మంచి కోసమే" అని చిరాగ్ పేర్కొన్నారు. చిరాగ్ పాశ్వాన్ రాష్ట్ర రాజకీయాల్లోకి తిరిగి రావడం కీలక పరిణామంగా మారబోతోంది.

# ఉక్రెయిన్ రక్షణ వ్యవస్థలు ధ్వంసం: రష్యా రక్షణ శాఖ వెల్లడి



**మాస్కో, జూలై 12:** ఉక్రెయిన్‌పై రష్యా భారీ స్థాయిలో దాడులు కొనసాగిస్తోంది. తాజాగా కీవ్‌లోని ఆయుధ పరిశ్రమలపై మాస్కో 600 డ్రోన్లు, క్షిపణులతో వైమానిక దాడులకు పాల్పడింది. ఉక్రెయిన్‌కు చెందిన ఆర్మీ రిక్రూట్‌మెంట్ కేంద్రాలు, సైనిక వైమానిక స్థావరాలపైనా దాడులు నిర్వహించినట్లు రష్యా రక్షణ శాఖ వెల్లడించింది. ఈ దాడుల్లో పలువురు ప్రాణాలు కోల్పోగా నివాస భవనాలు, మౌలిక సదుపాయాలు, విశ్వవిద్యాలయాలు దెబ్బతిన్నాయి. పదులుసంఖ్యలో ప్రజలు గాయాలపాలయ్యారు. రష్యా ప్రయోగించిన 319 డ్రోన్లు, 25 క్రూజ్ క్షిపణులను నేలకూల్చినట్లు ఉక్రెయిన్ ఎయిర్ డిఫెన్స్ ఫోర్స్ వెల్లడించింది. కీవ్ చేపట్టిన ఎదురుదాడుల్లో మాస్కోలోని పలు భవనాలు ధ్వంసమయ్యాయి. తమతో జరుగుతున్న యుద్ధంలో రష్యా వాడుతున్న 40 శాతం బాలిస్టిక్ క్షిపణులు, ఫిరంగి వ్యవస్థలు ఉత్తరకొరియా నుంచే రష్యాకు అందుతున్నాయని ఉక్రెయిన్ ఆరోపించిన కొన్ని గంటల్లోనే పుతిన్ సేనలు ఈ దాడులకు పాల్పడడం గమనార్హం. పుతిన్ సేనలు కొనసాగిస్తున్న యుద్ధానికి గట్టిగా బదులు చెప్తామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ శుక్రవారం పేర్కొన్నారు. యుద్ధం విషయంలో త్వరగా ఓ నిర్ణయానికి రావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్‌కు తాత్కా లికంగా నిలిపివేసిన కొన్ని ఆయుధాల సరఫరాను తిరిగి ప్రారంభించినట్లు అమెరికా అధికారులు తెలిపారు. ఇందులో 155 ఎంఎం మందుగుండు సామాగ్రితో పాటు జిఎంఎల్‌ఆర్ ఎస్‌గా పిలిచే ప్రెసిషన్ గైడెడ్ రాకెట్లు ఉన్నట్లు పేర్కొన్నారు.

## వీసా వస్తే సరిపోదు.. నిబంధనలు పాటించాల్సిందే

# 'బహిష్కరణ ముప్పు'పై యుఎస్ హెచ్చరిక




**వాషింగ్టన్, జూలై 12:** అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టిన నాటినుంచి వలసదారులపై కఠిన వైఖరి అనుసరిస్తున్నారు. ఇప్పటికే వీసాల జారీకి 'సోషల్ మీడియా వెట్టింగ్'ను తప్పనిసరి చేసిన సంగతి తెలిసిందే. అయితే, వీసా పొందిన తర్వాత కూడా నిబంధనలు పాటించకపోతే 'బహిష్కరణ ముప్పు' తప్పదని అగ్రరాజ్యం తాజాగా హెచ్చరించింది. ఈ మేరకు భారత్‌లోని యుఎస్ రాయబార కార్యాలయం 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేసింది. 'వీసా మంజూరుతోనే వలసదారులపై స్క్రీనింగ్ ఆగిపోదు. వారి ప్రతి కదలికను నిశితంగా గమనిస్తూనే ఉంటాం. అమెరికా చట్టాలు, ఇమిగ్రేషన్ నిబంధనలను వీసాదారులు తప్పనిసరిగా పాటించాల్సిందే. వాటిని అతిక్రమిస్తే మాత్రం తక్షణం వీసాలను రద్దుచేసి దేశం నుంచి వెళ్లగొడతాం' అని ఎంబసీ తమ పోస్టులో స్పష్టం చేసింది. వీసా దరఖాస్తుదారులు తప్పనిసరిగా తమ ఐదేళ్ల సోషల్ మీడియా ఖాతాలను సమర్పించాల్సి ఉంటుందని ఇటీవల అమెరికా వెల్లడించిన విషయం తెలిసిందే. ఫేస్‌బుక్, లింక్డిన్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్‌ఖాతాలనూ,అందులో అభ్యర్థులు చేసిన పోస్టులు, కామెంట్లు, వెల్లడించిన అభిప్రాయాలనూ అగ్రరాజ్య అధికారులు పరిశీలిస్తారు. అలా అని వాటిలో ఉన్న పోస్టులు ఏవీ ఇప్పుడు డిలీట్ చేయడానికివీల్లేదు. ఒకవేళ అలా చేసినట్టు కనిపిస్తే పరిశీలన మరింత లోతుగా వెళ్లి తనిఖీచేసే అవకాశం ఉంటుంది. ఈ వివరాలను ఇవ్వకపోతే వీసా తిరస్కరిస్తారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకమైన ఆలో చనలు ఉన్నట్లు కనిపించిన వ్యక్తులను దేశంలోకి రాకుండా చూడటంకోసం ఈ 'సోషల్ మీడియా వెట్టింగ్'ను అగ్రరాజ్యం తీసుకొచ్చినట్లు తెలు స్తోంది.

# ప్రేమకోసం సరిహద్దులు దాటి కటకటాల పాలు!



**ఐజ్వాల్, జూలై 12:** ప్రేమ కోసం సరిహద్దు దాటిన యువతి భారత్‌లో కటకటాల పాలైంది. తమ ప్రేమను పంచుకోవడానికి అక్రమంగా దేశంలోకి ప్రవేశించిన బంగ్లాదేశ్ యువతి గుల్నానా అఖ్తర్‌ను త్రిపుర పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. ఈ ఘటన త్రిపురలోని సెపాహిజాల జిల్లాలో చోటుచేసుకుంది. ఆమె కోసం కర్ణాటక నుంచి వచ్చిన ప్రియుడు దత్తా యాదవ్‌ను కూడా త్రిపుర పోలీసులు అరెస్ట్ చేశారు. గుల్నానా అఖ్తర్ బంగ్లాదేశ్‌లోని బొగురా జిల్లాలోని పల్సా గ్రామానికి చెందిన యువతి. ఆమెకు 8నెలల క్రితం ఇన్‌స్టాగ్రామ్ ద్వారా భారతదేశానికి చెందిన దత్తా యాదవ్ అనే యువకుడితో పరిచయం ఏర్పడింది. అది ప్రేమగా మారింది. దత్తా యాదవ్ కర్ణాటకలోని బెంగళూరులో నివసిస్తున్నాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో వారి పరిచయం టెక్స్ట్ మెసేజ్‌లు, ఫోటోలు, వీడియో కాల్స్ ద్వారా కొనసాగింది. ఈ వర్చువల్ పరిచయం క్రమంగా గాఢమైన ప్రేమగా మారింది, చివరికి వారు వ్యక్తిగతంగా కలుసుకోవాలనే తీవ్రమైన కోరికను పెంచుకున్నారు. ఈ కోరికతోనే గుల్నానా గురువారం సరిహద్దు దాటడానికి ప్రమాదకరమైన నిర్ణయం తీసుకుంది. అదే సమయంలో, దత్తా బెంగళూరు నుండి త్రిపురలోని సెపాహిజాల జిల్లాలో ఉన్న హరిహోర్దులా సరిహద్దు గ్రామానికి చేరుకున్నాడు. వారిద్దరూ సరిహద్దు వద్ద కలుసుకున్నప్పటికీ, వారి ఆనందం ఎక్కువసేపు నిలవలేదు. సమాచారం అందుకున్న భారత సరిహద్దు భద్రతా దళం (బీఎస్‌ఎఫ్) ఆ జంటను అదుపులోకి తీసుకుంది. వెంటనే వారిని మధుపూర్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. గురువారం వారిని న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయమూర్తి వారికి 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించారు. గుల్నానా మరియు దత్తాలపై పోలీసులు పాస్‌పోర్ట్ చట్టం, విదేశీయుల చట్టం, మరియు భారతీయ న్యాయ సంహిత (బీఎన్‌ఎస్) కింద కేసులు నమోదు చేశారు.

# సెల్ఫీతీసుకుందామని భర్తను నదిలోకి తోసేసిన భార్య

**బెంగళూరు, జులై 12:** కర్ణాటకలోని రాయచూర్ జిల్లా కద్లూరు వద్ద సెల్ఫీ తీసుకునే నెపంతో భర్తను కృష్ణా నదిలోకి తోసివేసిన ఘటన కలకలం రేపింది. కర్ణాటకతెలంగాణ సరిహద్దు ప్రాంతంలో ఈ అమానుష ఘటన చోటు చేసుకుంది. నదిలో పడిపోయిన భర్తను గ్రామస్థులు చాకచక్యంగా రక్షించడంతో పెను ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే తాయప్ప, చిన్ని అనేదంపతులు కృష్ణానది ఒడ్డున విహార యాత్రకు వచ్చారు. ఇద్దరూ సెల్ఫీలు తీసుకుంటుండగా, భార్య చిన్ని తన భర్త తాయప్పను ఒక్కసారిగా నదిలోకి తోసివేసింది. ఊహించని ఈ పరిణామంతో తాయప్ప నీటిలో పడిపోయి ప్రాణాలకోసం అల్లాడాడు. అయితే, అతడు నీట మునుగుతుండడాన్ని గమనించిన స్థానికులు వెంటనేస్పందించి, తాళ్ల సాయంతో సురక్షితంగా బయటకు తీశారు. ఈఘటనపై తాయప్ప స్పందిస్తూ, తన భార్య తనను చంపడానికి పథకం ప్రకారం నదిలోకి తోసిందని ఆరోపించాడు.

# 8వ పేకమిషన్ సిఫారసులపైనే ఉద్యోగుల ఫోకస్




**న్యూఢిల్లీ,జూలై 12:** కేంద్రం అమలుచేయనున్న 8వ వేతన సంఘం సిఫారసులకోసం 1.12 కోట్ల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఇది 7వ వేతన సంఘం గడువు డిసెంబర్ 2025తో ముగిసిన వెంటనే ప్రారంభమవుతుంది. 8వ వేతన సంఘం ప్రాథమిక వేతనం, అలవెన్సులు, పెన్షన్లు, పదవీ విరమణ ప్రయోజనాలను పెంచే అవకాశం ఉన్నందున, ఇది వచ్చే ఏడాది జనవరి 2026 నుంచి అమల్లోకి వస్తుందా లేదా ఆలస్యం అవుతుందా అని చాలా మంది ఆందోళన చెందుతున్నారు. 8వ వేతన సంఘం 2027లో అమలులోకి వచ్చే అవకాశం ఉందని ఒక నివేదిక పేర్కొంది. దీనికి కారణం జనవరి 2025లో కేంద్ర ప్రభుత్వం 8వ వేతన సంఘాన్ని ప్రకటించినప్పటికీ, జులై 2025 వరకు దాని ఛైర్మన్, సభ్యులు లేదా నిబంధనలకు సంబంధించిన వివరాలను వెల్లడించలేదు. మరోవైపు ఇప్పటికే 8వ వేతన సంఘం ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల జీతాలు, పెన్షన్లను 3034 శాతం వరకు పెంచే అవకాశం ఉందని అంబిట్ క్యాపిటల్ నివేదిక అంచనా వేసింది. ఈదృష్ట్యా 2027వరకు అమలులోకి వచ్చే అవకాశం లేదు. కమిషన్ ఏర్పాటు నుంచి అమలు వరకు చాలా సమయం పడుతుంది. 7వ వేతన సంఘం ఫిబ్రవరి 2014లో ఏర్పాటైతే, అది జనవరి 2016 నుంచి మాత్రమే అమలులోకి వచ్చింది. సుప్రీంకోర్టు న్యాయవాది సందీప్ బజాజ్ అభిప్రాయం ప్రకారం, 8వ వేతన సంఘం జనవరి 2025లో అధికారికంగా ప్రకటించినప్పటికీ, దాని పురోగతి నెమ్మదిగా ఉంది. కమిషన్ ఛైర్‌పర్సన్, సభ్యుల నియామకం, నిబంధనల ఖరారు వంటి ముఖ్యమైనవి ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. వేతన సంఘాలు సాధారణంగా వాటి ఏర్పాటు నుంచి అమలు వరకు 2 సంవత్సరాలు తీసుకుంటాయని బజాజ్ తెలిపారు. దీని ప్రకారం, 8వ వేతన సంఘం జనవరి 2026 నుంచి అమలులోకి వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఇది 2027 వరకు వాయిదా పడే అవకాశం ఉందని తెలుస్తోంది. 2025-26 కేంద్ర బడ్జెట్‌లో 8వ వేతన సంఘానికి ఎటువంటి నిధులు కేటాయించలేదని బజాజ్ ప్రస్తావించారు. యాంబిట్ క్యాపిటల్ డేటా ప్రకారం, జీతాలు, పెన్షన్లలో అంచనా వేసిన 3034 శాతం పెంపును పరిగణనలోకి తీసుకోవడానికి ప్రభుత్వానికి అదనంగా రూ. 1.8 లక్షల కోట్లు అవసరం అవుతాయి.

# సోషల్ మీడియాలో విడియో చేస్తే రోడ్డు రాదు!

## గర్భిణులు వైరల్‌చేసిన విడియోపై మధ్యప్రదేశ్ మంత్రి వ్యాఖ్యలు



**సిద్ధి(ఎంపీ)జూలై 12:** మధ్యప్రదేశ్‌లోసిధి జిల్లాలోని ఒక గ్రామానికి చెందిన కొంతమంది గర్భిణీ స్త్రీలు తమ గ్రామానికి రోడ్డు కావాలంటూ ఓ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా అది వైరల్‌గా మారడం, ఆపై ఎంపీ మంత్రి స్పందించిన తీరు అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఖడ్డీ ఖుర్ద్ గ్రామానికి సరైన రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గర్భిణీలు ఆస్పత్రులకు వెళ్లాలంటే అరిగోస అనుభవిస్తున్నారు. ఈ క్రమంలో లీలా సాహు అనే మహిళ గ్రామంలోని కొంతమంది గర్భిణీలతో కలిసి తమకు రోడ్డు కావాలంటూ 2023లో ఓ వీడియో చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఆ పోస్ట్‌ను ప్రధాని మోడీతో పాటు నితిన్ గడ్కరీకి ట్యాగ్ చేసింది. మధ్యప్రదేశ్ నుంచి 29మంది ఎంపీలను గెలిపించాం. కానీ మేం రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని రాసుకొచ్చింది. లీలాకు సోషల్ మీడియాలో లక్ష మంది ఫాలోవర్లు ఉండడంతో అది వైరల్‌గా మారింది. దీంతో తగిన చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరిస్తామని స్థానిక కలెక్టర్ సహా ఎంపీ హామీ ఇచ్చారు. కానీ ఏడాది గడిచినా ఆ గ్రామానికి రోడ్డు రాలేదు. ఈ క్రమంలో బీజేపీ ఎంపీ రాజేశ్ మిశ్రా చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. మహిళ డెలివరీ డేట్‌కు వారం ముందు రోడ్డు వేస్తామని అన్నారు. అంతేకాకుండా ఆమె కోరుకుంటే మా వద్దకు రావచ్చు. ఆమెకు అన్నీ సౌకర్యాలు కల్పిస్తాం. కానీ ఇలా బహిరంగంగా మాట్లాడడం కరెక్ట్ కాదు. అత్యవసరమైతే తమ వద్ద హెలికాప్టర్లు ఉన్నాయి. ఆశా కార్యకర్తలతో పాటు అంబులెన్స్‌లు ఉన్నాయని అన్నారు. అటవీశాఖ అనుమతుల వల్ల రోడ్డు వేయడం ఆలస్యం అవుతుందని చెప్పారు. ఆన్ లైన్‌లో వీడియో పెట్టగానే సమస్యలు పరిష్కారం కావని మంత్రి రాకేశ్ సింగ్ అన్నారు. సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టగానే వారి వద్దకు సిమెంట్, కాంక్రీట్‌తో చేరుకోవాలా అని ప్రశ్నించారు. బడ్జెట్ పరిమితంగా ఉంటుందని నిబంధనల ప్రకారం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని తెలిపారు. ఎంపీ, మంత్రి వ్యాఖ్యలపై నెటిజన్లు మండిపడుతున్నారు.

# ప్రాచీన వైద్యపద్ధతులు కృత్రిమ మేధతో విలీనం

## తొలిదేశంగా భారత్: ప్రపంచ ఆరోగ్యసంస్థ వెల్లడి



**జెనీవా,జూలై 12:** భారత్ మరో అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ప్రాచీన వైద్య పద్ధతుల సమాచారాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో సమీకృతం చేసిన తొలి దేశంగా భారత్ అవతరించింది. ఈ విషయాన్ని స్వయంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ఆయుష్ చికిత్సా పద్ధతుల వివరాలను కూడా ఏఐతో భారత్ సమీకృతం చేసిందని తెలిపింది. ఈ నేపథ్యంలోనే తాము మ్యాపింగ్ ది అప్లికేషన్ ఆఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్ ట్రెడిషనల్ మెడిసిన్ శీర్షికన సంప్రదాయ వైద్య విధానాలపై ఏఐ కార్యాచరణ ప్రణాళికను ప్రకటించామని వెల్లడించింది. ఆయుర్వేద, సిద్ధ, యునాని, సోవా రిగ్పా, హోమియోపతి వంటి ప్రాచీన వైద్య విధానాలను ట్రెడిషనల్ నాలెడ్జ్ డిజిటల్ లైబ్రరీ ద్వారా డిజిటల్ రూపంలోకి తెచ్చిన తొలి దేశం భారతేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ కొనియాడింది. ఇందులోని విలువైన ప్రాచీన సమాచారాన్ని ప్రతీ వైద్య నిపుణుడు అర్థవంతంగా తెలుసుకునేందుకు ప్రత్యేక ఏఐ టూల్స్ ఉన్నాయని తెలిపింది. డిజిటల్ ఆరోగ్య ఆవిష్కరణలతో పాటు ప్రాచీన వైద్య విధానాల సమాచారాన్ని భావితరాలకు చేర్చే విషయంలో ప్రపంచంలో అగ్రగామిగా భారత్ నిలవాలనే నరేంద్రమోదీ సర్కారు సంకల్పానికి ఈ పురోగతి నిదర్శనమని తెలిపింది. సంప్రదాయ ఔషధాల వినియోగ సమాచారాన్ని ఏఐతో సమీకృతం చేయాలనే డబ్ల్యూహెచ్ఓ కార్యాచరణ ప్రణాళికకు భారత్ మార్గదర్శిగా నిలిచిందని పేర్కొంది. ప్రాచీన వైద్య పద్ధతులను ప్రోత్సహించేందుకు ఒక శాస్త్రీయమైన వ్యవస్థను అందుబాటులోకి తేవాలనే బలమైన సంకల్పంతో కేంద్ర సర్కారు ముందుకుసాగుతోందని ఆయుష్ శాఖ వెల్లడించింది. ప్రపంచ సంప్రదాయ ఔషధ చికిత్సా మార్కెట్‌లో భారత్ ప్రభావం పెరుగుతోందని, ఏఐ, ఆయుష్ విభాగాల్లో భారత్ కీలక పురోగతిని సాధించిందని, ఆయుర్వేద, సిద్ధ, యునాని, సోవా రిగ్పా, హోమియోపతి వంటి చికిత్సా పద్ధతులపై ఏఐ సాఫ్ట్‌వేర్లను భారత్ అందుబాటులోకి తెచ్చింది. ఈ చికిత్సలు అందించే క్రమంలో రోగి నాడిని పరిశీలించడం, నాలుకను పరీక్షించడం వంటి రోగ నిర్ధరణ పద్ధతులను ఎలా అనుసరించాలనే సమాచారం ఆయా సాఫ్ట్‌వేర్లలో ఉందని డబ్ల్యూహెచ్ఓ వెల్లడించింది. రోగులకు ఆయుర్వేద చికిత్సను అందించే క్రమంలో వాత, పిత్త, కఫ దోషాలను గుర్తిస్తారు. ఇందుకోసం ప్రకృతి మదింపు పరీక్ష చేస్తారు. మెషీన్ లెర్నింగ్ అల్గారిథమ్‌లు, డీప్ న్యూరల్ నెట్‌వర్క్‌లతో ఈ మదింపును చేసేలా టెక్నాలజీని భారత్ అందుబాటులోకి తెచ్చింది. భారత్ తీసుకొచ్చిన ఆయుర్ జీనోమిక్స్ కాన్సెప్ట్‌ను డబ్ల్యూహెచ్ఓ కొనియాడింది. ఆయుర్వేద సిద్ధాంతాలతో జీనోమిక్స్‌ను మిళితం చేయడం గొప్ప విషయమని పేర్కొంది. జీనోమిక్స్ అనేది జీవరాశుల డీఎన్ఏలు, జన్యువుల గురించి అధ్యయనం చేస్తుంది. ఏయే వ్యాధులు ఎందుకు వస్తాయి, ఎలాంటి ఆరోగ్య సమస్యలకు ఏవిధమైన పరిష్కారాలు ఉంటాయి, అనే ప్రశ్నలకు ఆయుర్వేదం ప్రకారం సమాధానాలను అందించే ఏఐ సాఫ్ట్‌వేర్‌లను భారత్ అందు బాటులోకి తెచ్చింది.

# సంక్షిప్తంగా..

## ఇరాన్‌లో బాలికపై హత్యాచారం: దోషికి బహిరంగ మరణశిక్ష



**టెహ్రాన్, జూలై 12:** ఓ బాలికను హత్యాచారం చేసిన కేసులో దోషిగా తేలిన వ్యక్తికి ఇరాన్ అధికారులు బహిరంగంగా మరణశిక్ష విధించారు. ఈ మేరకు స్థానిక మీడియా కథనాల మేరకు బుకాన్‌కు చెందిన ఓ బాలికపై అత్యాచారం, హత్య చేసిన కేసులో ఓ వ్యక్తి దోషిగా తేలాడు. అతడికి బహిరంగంగా మరణశిక్ష విధించాలని బాధిత కుటుంబసభ్యులు, ప్రజల నుంచి పెద్ద ఎత్తున అభ్యర్థనలు వచ్చాయి. మార్చిలో అతడికి మరణశిక్ష ఖరారు కాగా సుప్రీంకోర్టు కూడా దాన్ని సమర్థించింది. భావోద్వేగాలతో ముడిపడిన కేసు కాబట్టి కఠినశిక్షపై నిర్ణయం తీసుకున్నామని న్యాయ మూర్తి పేర్కొన్నారు. బాధిత కుటుం బసభ్యుల కోరిక మేరకు శిక్షను విధిస్తున్నట్లు చెబుతూ తాజాగా దాన్ని అమలు చేశారు.

## భర్త సెల్‌ఫోన్ చోరీకి భార్య సుపారీ..

**హైదరాబాద్, జూలై 12, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీలో ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఇద్దరు వ్యక్తులు వున్నట్లుండి అతన్ని అడ్డగించి సెల్‌ఫోన్‌ను లాక్కున్నారు. దీనిపై బాధితుడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేసి, సెల్‌ఫోన్ చోరీ చేసిన నిందితుల్లో ఒకరిని అరెస్టు చేసి విచారించగా అదిరిపోయే ట్విస్ట్ వెలుగు చూసింది. సెల్‌ఫోన్ చోరీ చేయమని బాధితుడి భార్య తమకు సుపారి ఇచ్చిందని నిందితుడు వాంగ్మూలం ఇవ్వడంతో పోలీసులు షాక్‌కు గురయ్యారు. బాధితుడి భార్య కొంతకాలంగా మరో వ్యక్తితో అక్రమ సంబంధం కొనసాగిస్తోంది. అయితే ప్రియుడితో సదరు మహిళ సన్నిహితంగా వున్న ఫోటోలను ప్రియుడు చిత్రీకరించి వాటిని తన సెల్‌ఫోన్‌లో దాచుకున్నాడు. దీని తరువాత తనతో అక్రమ సంబంధం నడిపే మహిళకు పంపాడు. దీంతో పాటు ఆమె భర్తకు కూడా పంపాడు. దీంతో సదరు మహిళ తన అక్రమసంబంధం వ్యవహారంకుటుంబ సభ్యులకు తెలిసిపోయి పరువుపో యేలా వుందని భావించి తన భర్త సెల్‌ఫోన్‌ను దొంగిలించాలని ఇద్దరువ్యక్తులకు సుఫారి ఇచ్చింది. సుఫారి తీసుకున్న నేరగాళ్లు సెల్‌ఫోన్‌ను దొంగిలించారు కానీ నిజాలను మాత్రం పోలీసులకు చెప్పేశారు. ఈకేసులో సెల్‌ఫోన్‌ను దొంగిలించిన నేరగాళ్లలో ఒకడితో పాటు సుఫారి ఇచ్చిన మహిళను పోలీసులు అరెస్టు చేశారు.

## జీతాలు సరిపోవడంలేదు: ఎంపి కంగనా రనౌత్



**సిమ్లా, జూలై 12 :** రాజకీయ నాయకుల వేతనాలపై ఎంపీ కంగనా రనౌత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ, రాజకీయాల్లో నిజాయితీగా పని చేసే ఎంపీలకు వేతనం సరిపోవడం లేదని అన్నారు. తమతో ఉండే సిబ్బందికి జీతాలు ఇచ్చిన తర్వాత ఎంపీలకు మిగిలేది అంతంత మాత్రమేనని అన్నారు. ప్రజాప్రతినిధులు, పీఏలతో కలిసి నియోజకవర్గాలకు వాహనాలలో వెళ్లేందుకు లక్షల రూపాయలు ఖర్చవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశం కనీసం 300 నుండి 400 కిలోమీటర్ల దూరంలో ఉండటమే ఇందుకు కారణమని పేర్కొన్నారు. రాజకీయాలు చాలా ఖర్చుతో కూడుకున్నవని ఆమె అభిప్రాయపడ్డారు. ఎంపీలకు వచ్చే వేతనం ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. అందుకే మరో ఉద్యోగం చేసుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ఇప్పటికే చాలామంది ఎంపీలకు వ్యాపారాలు ఉన్నాయని, కొందరు న్యాయవాద వృత్తిలో ఉండగా, ఇంకొందరు ఇతర వృత్తుల్లో ఉన్నట్లు చెప్పారు.

# రైతు పొలంలో పురాతన నాణేలు!



**రాయ్‌బరేలి, జూలై 12:** ఉత్తరప్రదేశ్‌లోని రాయ్ బరేలీ జిల్లా మోరవాన్ తహసీల్‌లోని బైజనాథ్ ఖేడా గ్రామంలో ఆశ్చర్యకర ఘటన వెలుగు చూసింది. జూలై 6వ తేదీ మధ్యాహ్నం గ్రామానికి చెందిన యూసుఫ్ అనే రైతు పొలంలో మేకలు మేపుతోన్న కాపరులు అకస్మాత్తుగా మట్టిలో ఏదో మెరుస్తూ ఉండటాన్ని గమనించారు. దగ్గరగా వెళ్లి చూసేసరికి అవి పాత నాణేలుగా అనిపించాయి. అక్కడే పక్కనే పాత విగ్రహం ముక్కలు, ఇటుకల భాగాలూ కనిపించాయి. వెంటనే గ్రామస్థులు ఈ విషయాన్ని స్థానిక అధికారులకు తెలియజేశారు. సమాచారం అందుకున్న పురాతత్వశాఖ జోక్యం చేసుకొని అధికారికంగా ఆ పొలాన్ని అధీనంలోకి తీసుకుంది. అక్కడి చుట్టూ బ్యారికేడింగ్ వేసి ప్రజల రాకపోకలపై తాత్కాలిక నిషేధం విధించారు. ఈ ప్రాంతంలో పరిశోధనలు జరిపేందుకు లక్నో కేంద్రంగా పని చేసే పురాతత్వశాఖ బృందం రంగంలోకి దిగింది.

# హాస్టల్ విద్యార్థులకు తల్లిదండ్రులు సంక్షేమ అధికారులే

## - ఆకస్మిక తనిఖీ చేస్తాం.. అలసత్వం వద్దు: కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

**విజయవాడ,జూలై 12,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు సంక్షేమ అధికారులు తల్లిదండ్రులతో సమానమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. విద్యార్థులు మెరుగైన విద్యను అభ్యసించడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం క్రమశిక్షణతో ఉన్నత చదువులు చదివేలా సంక్షేమ అధికారులు కృషి చేసినప్పుడు విద్యార్థి జీవితాంతం గుర్తించు కుంటారన్నారు., సంక్షేమ అధికారులు జీవితంలో మధురానిభూతి పొందగలుగుతారన్నారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతులు, గిరిజన సంక్షేమ, గురుకుల వసతి గృహాల నిర్వహణపై ఆయా శాఖల జిల్లా అధికారులు, సహాయ సంక్షేమ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులతో కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 34 సాంఘీక సంక్షేమ వసతి గృహాలలో 2218 మంది, 26 వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలలో 1259 మంది, 3 వెనుకబడిన తరగుతుల సంక్షేమ వసతి గృహాలలో 341 మంది,2 మైనార్టీ సంక్షేమ వసతి గృహాలలో 64 మంది విద్యార్థులు ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్నారన్నారు. వసతి గృహాలలో వందలాది మంది పేద విద్యార్థుల భవిష్యత్ వసతి గృహ సంక్షేమ అధికారులపై ఆదారిపడి ఉంటుందన్నారు. సంక్షేమ అధికారులు అత్యంత భాధ్యతతో విద్య ఆరోగ్యం క్రమశిక్షణ వంటి విషయాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా వసతి గృహ నిర్వహణలో పచ్చదనం, పరిశుభ్రత, పారిశుద్యానికి అత్యంత ప్రాదాన్యతనిచ్చి నిర్వహించినప్పుడు విద్యార్థులలో మానసిక ఉల్లాసం పెరిగి ఆరోగ్యంతో పాటు మెరుగైన విద్యను అభ్యసించేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. విద్యార్థులకు వసతి గృహాలలో కిచెన్ షెడ్ల నిర్వహణను నిశితంగా పరిశీలించాలని ప్రతి వసతి గృహంలోను ఎటిఎం కిచెన్ గార్డెన్‌ను నిర్వహించాలన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని వసతి గృహాల పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని దోమ తెరలను తప్పక ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఇందుకు మెడికల్ అధికారులు తప్పనిసరిగా హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు తాగునీటిని సరఫరా చేసే ఆర్వో ప్లాంట్‌లు, ఓవర్ హెడ్ ట్యాంకు లను ఎప్పటికప్పుడు శుభ్రపరచి ట్యాంకులపై మూతలు ఏర్పాటు చేయాలన్నారు. వసతి గృహాల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా అధికారుల దృష్టికి తీసుకురావాలని, హాస్టల్ మరమత్తులకు సంబంధించి తగు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. హాస్టల్ ప్రాంగణంలో ఉపాధి హామి పథకం ద్వారా కంపోస్ట్ పిట్స్, సోక్‌పిట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని రెండు ఎకరాలకు పై బడి స్థలం గల వసతి గృహాలలో ఫాంపాండ్స్ ఏర్పాటు చేస్తామన్నారు.

# పివి నరసింహారావు సేవలు చిరస్మరణీయం

## మాజీ ప్రధాని విగ్రహాన్ని ఆవిష్కరించిన తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణ రావు, చీఫ్ సెక్రటరీ శ్రీనివాసరావు, సురభివాణి



పివి నరసింహారావు విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణారావు, చీఫ్ సెక్రటరీ శ్రీనివాసరావు, సురభివాణి

**హిందూపురం టౌన్ జులై 12 ప్రభాతవార్త** దేశానికి మాజీ ప్రధాని పీ.వీ నరసింహారావు అందించిన సేవలు చిరస్మరణీయమని తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణ రావు, చీఫ్ సెక్రటరీ శ్రీనివాసరావు, పీవీ నరసింహారావు కుమార్తె సౌరబివాణిలు అన్నారు. శనివారం శ్రీసత్యసాయి జిల్లాలోనిపరిగి మండలం కొడిగెనహళ్లి ఏపీఆర్జేసీ పాఠశాలలో పీవీ నరసింహారావు కాంస్య విగ్రహాన్ని తెలంగాణ ప్రిన్సిపల్ సెక్రెటరీ రామకృష్ణ రావు, చీఫ్ సెక్రటరీ శ్రీనివాసరావు, పీవీ నరసింహారావు కుమార్తె సౌరబివాణిలు ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఆర్థిక సంస్కరణ కర్త మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ గురుకుల విద్యాలయాల స్థాపకర్త భారత మాజీ ప్రధాని భారతరత్న పి.వి నరసింహారావు విగ్రహావిష్కరణలో పాల్గొనడం చాలా సంతోషంగా భావిస్తున్నామని తెలిపారు, మేమంతా ఇదే పాఠశాలలో చదువుకొని ఇంతటి స్థాయికి వచ్చామని తెలిపారు 50 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ఈ విద్యాలయాల్లో మాలాంటి వాళ్ళు ఎంతోమంది జీవితాలు పాఠశాలలు బాగు చేశాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి దేశానికి విద్యాశాఖ మంత్రిగా, రక్షణ మంత్రిగా, విదేశాంగ మంత్రిగా, దేశ ప్రధానిగా ఆయన సేవలు ఎప్పటికీ మరువలేనివని కోట్ల మంది విద్యార్థులను బాగు చేయడమే కాకుండా దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆర్థిక సంస్థానంలో భాగంగా దశ దిశను మార్చిన గొప్ప వ్యక్తి పి.వి నరసింహా రావు అని అన్నారు.

# చెన్నైలో శ్రీకాళహస్తికి చెందిన రాయుడు మృతి!

## హత్యకేసులో జనసేన ఇన్‌చార్జి, ఆమె భర్త అరెస్టు



జనసేన ఇన్‌చార్జి వినూత, భర్త చంద్రతో రాయుడు(మధ్యలో)

**శ్రీకాళహస్తి,జూలై 12 ప్రభాతవార్త** చెన్నైకు సమీపంలోని కూపం నదిలో మూడు రోజుల క్రితం చెన్నై పోలీసులు కనిపెట్టిన గుర్తుతెలియని శవం శ్రీకాళహస్తి వాసిదిగా చెన్నై పోలీసులు శనివారం గుర్తించారు.ఈ హత్యకు సంబంధించి ఐదుగురిని అరెస్టు చేసారు. వారిలో శ్రీకాళహస్తి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వినూతకోట,ఆమె భర్త చంద్రకోట,శ్రీకాళహస్తికి చెందిన శివకుమార్, గోపి దాసర్‌లను అదుపులో తీసుకున్నట్లు చెన్నై పోలీసులు శనివారం ప్రకటించారు. చెన్నైలో ఈ నెల 8న చెన్నై పోలీసులు గుర్తించిందని శ్రీకాళహస్తికి చెందిన శ్రీనివాసులు అనే రాయుడుగా ధృవీకరించారు.చెన్నై సెవెన్ హిల్స్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది.మృతుడు రాయుడు చేతిపై పచ్చబొట్టులో వినూత పేరు ఆధారంగా మృతుని గుర్తించినట్లు ప్రకటించారు.అయితే చెన్నై పోలీసులు ధృవీకరణకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి ఎస్‌పి హర్షవర్ధన్ రాజును సంప్రదించగా ఆయన రేణిగుంట పోలీసులకు అప్పగించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో వారు విచారించారు. రాయుడు బొక్కసం పాళెం స్వగ్రామం కాగా సుమారు 10 సంవత్సరాలుగా రేణిగుంటలోని బీడికాలనీలో అక్కతో నివాసముంటున్నట్లు తెలిసింది. రాయుడుకు తల్లిదండ్రి ఉన్నారు.వారు శనివారం చెన్నై బయలు దేరి వెళ్ళారు.రాయుడు మృతదేహం చెన్నైలోని కూపం నది 4వ గేటు వద్ద ఎంఎస్‌నగర్ హౌసింగ్ బోర్డు కాలనీ వెనుక మృతదేహం ఉన్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేసారు. దాంతో విషయం బయటపడింది. మృతుని చేతి మీద ట్యాటు ఆధారంగా మారింది దాంతో పోలీసులు సమీపంలోని సిసి ఫుటేజిలను పరిశీలించారు.అందులో కారు నెంబర్ ఆధారంగా కూపి లాగారు దాంతో అసలు విషయం బయటకు వచ్చింది.అయితే ఈ కేసుకు సంబంధించి పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.అయితే రాయుడును హత్య ఎక్కడ జరిగిందనేది పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

### హత్య కేసులో ఆరోపణలు, శ్రీకాళహస్తి జనసేన ఇన్‌చార్జి కోట వినుతపై పార్టీ అధిష్టానం చర్యలు

శ్రీకాళహస్తి జనసేన ఇన్‌చార్జి కోట వినుతను ఆ పార్టీ బహిష్కరించింది. ఆ మేరకు పార్టీ అధ్యక్షుడు,ఏపీ ఉపముఖ్యమంత్రి ఆదేశాల కీలక నిర్ణయం తీసుకున్నారు. నిందితులపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు.వినుతను ఆమె భర్తను పార్టీ నుంచిబహిష్కరించారు, శ్రీకాళహస్తి మండలం బొక్కసంపాళానికి చెందిన శ్రీనివాసులు అలియాస్ రాయుడు చెన్నైలో మృతి చెందాడు. కోట వినుత వద్ద అతను డ్రైవర్‌గా పనిచేసేవాడు.

# జగన్మాతకు పెద్దఎత్తున భక్తుల ఆషాఢం సారె



సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న ఇఓ

**ఇంద్రకీలాద్రి, జూలై 12, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయానికి త్వరితంగా భక్తులు చేరుకోడానికి వీలుగా అన్ని శాఖలతో కలిసి సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని ఇఓ వికె శీనా నాయక్ అన్నారు. శనివారం దేవస్థానంలో ఆయన నగర పోలీస్ అధికారులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది, వైదిక సిబ్బందితో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్ తదితర ప్రాంతాలనుండి కొన్ని గంటల్లోనే వచ్చే భక్తులు కుమ్మరి పాలెం నుండి దేవస్థానానికి రావడానికి ఎక్కువ సమయం పడుతోందని చేసిన ఫిర్యాదులను దృష్టిలో వుంచుకుని దేవస్థానానికి చేరుకోడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. టోల్‌గేట్ మార్పు, మున్సిపల్ ఆఫీస్ వద్ద హోల్డింగ్ ఏరియా అభివృద్ధి, కనకదుర్గానగర్, దుర్గాఘాట్లలో ఇన్ఫర్‌మేషన్ సెంటర్ ఏర్పాట్లు, భక్తుల సౌకర్యార్థం పాలనా వికేంద్రీకరణ, కొండదిగువన పలు సౌకర్యాల ఏర్పాటు గురించి పోలీస్ అధికారులకు ఇఓ వివరించారు. కొండదిగువన ఆధ్యాత్మిక వాతావరణం ప్రతిఫలించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు జి రామకృష్ణ, దుర్గారావు, దేవస్థానం ఇఇ కోటేశ్వరరావు, ఏఇఓ రంగారావు తదితరులు పాల్గొన్నారు. జగన్మాత దుర్గమ్మ వారికి శనివారం భక్తబృందాలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆషాడం సారెను సమర్పించారు. మేళతాళాలు, డప్పువాయిద్యాల నడుమ పలు ప్రాంతాలకు చెందిన బృందాలు, ఉత్తరాంధ్ర భవానీ దీక్షా సేవా పీఠం అధ్యక్షులు పులపా మల్లేశ్వరరావు గురుభవానీ ఆధ్వర్యంలో విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం తదితర ప్రాంతాలనుండి 1000 మంది భక్తులు తమ ఇంటి ఆడపడుచుగా భావించి దుర్గమ్మవారికి సారె సమర్పించారు. ఆషాడం సారె సమర్పించిన భక్తుల బృందాలకు దుర్గమ్మవారి దర్శనంఏర్పాటు చేసిన అధికారులు అన్నప్రసాదాలు అందించారు. దుర్గమ్మవారికి రాజమండ్రికి చెందిన శ్రీ లలిత కళాప్రియ నృత్యనికేతన్ నాట్యాచారిణి కె నవ్య ఆధ్వర్యంలో 20 మంది శిష్యబృందం కూచిపూడి శైలి నృత్యనీరాజనం అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం కల్పించిన అనంతరం ప్రసాదం, మెమెంటోలు అందించారు.

# రెవెన్యూ సమస్యలకు మెరుగైన పరిష్కారం

## - భూపరిపాలన ముఖ్యకార్యదర్శి జయలక్ష్మి

**నెల్లూరు కలెక్టరేట్, జూలై 12, ప్రభాతవార్త** తహశీల్దార్లు కార్యాలయాలకే పరిమితం కాకుండా గ్రామాల్లో పర్యటించినప్పుడే సమస్యలకు మెరుగైన పరిష్కారం చూపగలుగుతారని భూపరిపాలన ముఖ్యకార్యదర్శి జయలక్ష్మి అన్నారు. శనివారం నెల్లూరు నగర పర్యటనకు విచ్చేసిన ఆమె, కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ఆనంద్‌తో కలిసి తహశీల్దార్లతో రెవెన్యూ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా రీసర్వే, నీటిపన్నుల వసూళ్ళు, పిజిఆర్ఎస్ అర్జీల పురోగతి, హౌసింగ్ ఫర్ ఆల్ మొద్దలైన రెవెన్యూ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా భూపరిపాలన ముఖ్యకార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ తహశీల్దార్లందరూ ప్రజలకు దగ్గరగా వెళ్లినప్పుడే సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయన్నారు. విధుల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. ప్రధానంగా రీసర్వే చేపట్టిన గ్రామాల్లో జాయింట్ ఎల్‌పిఎంను త్వరగా విడగొట్టి వ్యక్తిగతంగా పాసుపుస్తకాలు ఇవ్వాలన్నారు. జాయింట్ ఎల్‌పిఎంగా నమోదు చేయడం వల్ల చాలామంది రైతులు ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నారన్న ఆమె, తల్లికివందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అర్హులైన రైతులకు అందించేందుకు వెంటనే జాయింట్ ఎల్‌పిఎం సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. వచ్చేవారంలోగా జాయింట్ ఎల్‌పిఎం సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. రీసర్వే సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో ప్రజలు అందిస్తున్న ప్రతి అర్జీని క్షుణ్ణంగా చదివి నిర్ణయం తీసుకోవాలన్నారు. పరిష్కారం చేయకుండా తిరస్కరించిన అర్జీలను ఆడిట్ టీమ్‌లు మరొకసారి పరిశీలించాలన్నారు. ప్రతి అర్జీని నిశితంగా చదివి అర్థం చేసుకుంటే నాణ్యమైన పరిష్కారం చూపవచ్చని, ఒకవేళ పరిష్కారం కాకపోతే ఎందుకు పరిష్కారం కావడం లేదో అర్జీదారునికి ఓపిగ్గా వివరించాలని చెప్పారు. నీటితీరువా పన్నుల వసూళ్లలో ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఆర్డీవోలు రెవెన్యూ అంశాల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, మండలాల వారీగా తహశీల్దార్లతో సమావేశాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. కాస్త మనసుపెట్టి ఆలోచన చేస్తే ప్రజలకు రెవెన్యూ సేవలు సంతృప్తిగా అందించగలుగుతామని ఉద్బోధించారు.

# కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కల్యాణం



**రాపూరు, (నెల్లూరు) జూలై12ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం గోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మీ,చెంచులక్ష్మీ అమ్మవార్లతో వేదపండితులు,వేద మంత్రోచ్ఛరణలతో కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చిఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆధ్వర్యంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహ, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు.స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

# భక్తజనసంద్రంగా వాడపల్లి క్షేత్రం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,జూలై 12,(ప్రభాత వార్త)** ఏడువారాల క్షేత్రంగా భక్తజనం అలారారుతున్న కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయానికి మునుపెన్నడు రానంత భక్తులు రావడంతో క్షేత్ర పరిసరాలు జనసంద్రంగా మారాయి. నెలలో రెండో శనివారం సెలవ రోజు కావడంతో లక్షకు పైగా భక్తులు తరలి రావడంతో స్వామివారికి రికార్డు స్థాయిలో రూ 72లక్షలకు పైగా ఆదాయం సమాకూరింది. దీంతో తెల్లవారుజాము నుండి ఆలయ పరిసరాలన్నీ కిక్కిరిసాయి. వేకువజామున 3 గం టలకు సుప్రభాత సేవ, తొలి హారతితో ప్రారంభమైన భక్తుల రద్దీ., రాత్రి 10 గంటలవరకు కొనసాగింది. ఉభయ తెలుగు రాష్ట్రాలతో ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అత్యధికంగా తరలివచ్చారు. స్వామి వారిని, భక్తి శ్రద్ధలతో దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం ఒక్కరోజే.. లక్షకు పైగా భక్తులు స్వామివారిని దర్శించు కోగా.. 40వేలమంది అన్నప్రసాదాన్ని స్వీక రించారు. వాహనాలతో పార్కింగ్ ప్రాంతమంతా కిక్కిరిసింది. ప్రత్యేక దర్శనాలు తది తర ద్వారా.. స్వామివారికి 72 లక్షల వరకూ ఆదాయం సమకూరింది. భక్తులకు చలివేంద్రం మజ్జిగ చంటి పిల్లలకు పాలు బిస్కెట్లు పంపిణీ చేశారు. వివిధ జిల్లాల నుండి ఆర్టిసి అధికారులు ప్రత్యేక బస్సులను నడిపారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

## - సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



ఇంటింటికి వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేస్తున్న జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే తదితరులు.

**చిత్తూరు, జులై 12 ప్రభాతవార్త:** రాష్ట్రాభివృద్ధి సిఎం చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతుందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేకపోయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సిఎం నారా చంద్రబాబునాయుడు ఒకొక్కటి అమలు చేసి ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత మన్ననలు పొందుతున్నారని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాజూరులో శనివారం జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కాజూరు ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడు, మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి కావడంతో సిఎం నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయడానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటికే పెన్షన్ల మొత్తం పెంచి లబ్దిదారులకు ప్రతి నెలా ఒకటవ తేదీ పంపిణీ చేస్తున్నామని, నిరుపేదల ఆకలి తీర్చడానికి పట్టణ ప్రాంతాల్లో అన్న క్యాంటీన్ల ఏర్పాటు చేశామని, తల్లికి వందనం పథకంలో భాగంగా కుటుంబంలో ఎంత మంది విద్యార్థులు వుంటే అంత మంది తల్లుల ఖాతాలో నిధులు జమ చేయడం జరుగుతోందని, అలాగే మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్లు ఇస్తున్నామన్నారు. ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత అర్టీసీ ప్రయాణం అమలుకు సిఎం నారా చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టున్నారన్నారు. రాష్ట్రంను అగ్రపథంలో తీసుకెళ్ళడం ఒక్క సిఎం నారా చంద్రబాబునాయుడుకు మాత్రమే సాధ్యమవుతుందన్నారు

# ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు : మంత్రి నారాయణ

**నెల్లూరు, జులై 12, ప్రభాతవార్త-వైద్యం** ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ హెచ్చరించారు. శనివారం నెల్లూరులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కార్పొరేషన్ ఇంజనీరింగ్, ప్రజారోగ్యశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ నెల్లూరుని సమస్యలు లేని నగరంగా మార్చాలని అందుకు అధికారులు నైతిక బాధ్యత వహించాలన్నారు. కార్పొరేషన్ పరిధిలో సమస్యూలు లేకుండా చూడాలన్నారు. నగర వాసులు పురమిత్ర యాప్ ద్వారా అప్లోడ్ చేసిన సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కార మార్గం చూడాలన్నారు. స్వచ్ఛమైన తాగునీరు అందించాలని, కలుషిత నీరు వస్తుందని ఫిర్యాదు అందిన వెంటనే ఆ సమస్యను సత్వరమే పరిష్కారించాలన్నారు. డ్రైన్ల పూడికతీత పనులపై నిత్యం పర్యవేక్షణ పెట్టాలని అధికారులకు తెలియజేశారు. మంచినీటి పైపులైన్ కోసం తవ్విన రోడ్ల మరమ్మత్తుల పనులను తక్షణమే చేపట్టాలని, పార్కులు, ఎండ్‌లు, ఎండ్ సీసీ రోడ్లు త్వరగా పూర్తి చేయాలన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఏ సమస్య కూడా నా వరకు రాకుండా చేసినప్పుడే అధికారులు భాగా పని చేసినట్టన్నారు. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని చర్యలు తప్పవని సుతిమెత్తగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, టీడీపీ ముఖ్యనేతలు, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామిని దర్శించుకున్న కేంద్ర మంత్రి



**గుంతకల్లు, జూలై 12 ప్రభాతవార్త** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామిని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజ్ శ్రీనివాస్‌వర్మ శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి శేష వస్త్రం, ప్రసాదాలు అందచేశారు. ఆయన వెంట స్థానిక బిజెపి నాయకులు వున్నారు.


# తిరుపతి - చిక్కమగళూరు మధ్య నూతన రైలు ప్రారంభం

## - కుప్పం స్టేషన్‌లో పూజలు చేసిన నేతలు !!

**కుప్పం, జూలై 12 ప్రభాతవార్త** కర్ణాటకలోని చిక్కమంగళూరు - తిరుపతి నగరం మధ్య నూతనంగా ప్రవేశ పెట్టిన వీక్లీ ట్రైన్ ప్రారంభమైంది. శుక్రవారం రాత్రి కుప్పంలో కూటమి నేతలు ఈరైలుకు ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా పైలట్, లోకోపైలట్‌ను ఘనంగా సత్కరించారు. ఈ ట్రైన్ ప్రతి గురువారం రాత్రి 9గంటలకు తిరుపతిలో బయలుదేరి కుప్పానికి శుక్రవారం వేకువజామున 1గంటకు చేరుతుంది. ఉదయం 3.05గంటలకు బెంగళూరు, 10.30గంటలకు చిక్కమంగళూరుకు చేరుతుంది. అలాగే శుక్రవారం సాయంత్రం 5.30గంటలకు చిక్కమంగళూరులో బయలుదేరి శనివారం అర్ధరాత్రి 12.30గంటలకు కుప్పం, తిరుపతికి ఉదయం 7.40గంటలకు చేరుతుంది. ఈ రైలు కుప్పంలో ఆగేందుకు కృషి చేసిన సిఎం చంద్రబాబునాయుడు, రైల్వేశాఖ మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, ఎంపి దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నంలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నేతలు డా॥ వెంకటేష్, సత్యేంద్రశేఖర్, ప్రతాప్, జాకీర్, తులసినాథ్, నరేష్, శ్యాంసుందర్, మంజు, చంద్ర, చాంద్, నాగరాజు, మంజునాథ, మురళి గుప్తా, సాయిమాతా ట్రస్ట్ వ్యవస్థాపకులు ఉన్నారు.

# మోడీ 11 యేళ్లపాలనలో అభివృద్ధి శూన్యం

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**గుంతకల్లు, జూలై 12 ప్రభాతవార్త** దేశ ప్రధాని నరేంద్రమోడీ 11 ఏళ్ల పాలనలో అభివృద్ధి శూన్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ సలహా పాటించి ఆయన రిటైర్మెంట్ తీసుకుంటే బాగుంటుందని సూచించారు. శనివారం అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రామకృష్ణ మాట్లాడారు. తాము ఎప్పుడూ వ్యతిరేకించే ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను ఒక్క విషయంలో మాత్రం ఏకీభవిస్తున్నామన్నారు. 75 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న మోడీకి రిటైర్మెంట్ కావాలని సలహా ఇవ్వడం సరైనదేనన్నారు. మోడీ పాలనలో పేదరికం, నిరుద్యోగం, రైతు సమస్యలు రెట్టింపు అయ్యాయన్నారు. నల్లధనాన్ని బయటకు తీస్తానన్న మోడీ మాట తప్పారని మండిపడ్డారు. ఆర్థిక విషయాల్లో జపాన్‌ను అధికమించామంటూ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా వుందన్నారు. రాజధాని అమరావతి కోసం చంద్రబాబు 32 వేల కోట్లు అప్పు చేసి, మరో 30 వేల కోట్లు అప్పు చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. ఇప్పటికే ఈ ఏడాది లక్ష కోట్లు అప్పు చేశారని గుర్తు చేశారు. అప్పులు చేయడంలో కూటమి ప్రభుత్వం దేశంలోనే ముందంజలో వుందని ఎద్దేవా చేశారు. అప్పటి ప్రభుత్వంపై అప్పులపై నిప్పులు చెరిగిన చంద్రబాబు ఇప్పుడు ఎలా విచ్చలవిడిగా అప్పులు చేస్తున్నారని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్లను పగలగొట్టమని చెప్పిన బాబు ఇప్పుడు ఎలా ఒప్పుకుంటున్నారని ధ్వజమెత్తారు. అధికారం వుంటే ఒకలాగా లేకుంటే మరోలాగా వ్యవహరించడం చంద్రబాబుకు అలవాటేనన్నారు. గోదావరి బనకచెర్ల ప్రాజెక్టుకు 2 లక్షల కోట్లు అవసరమైతే కేవలం 86 వేల కోట్లతో అంచనా వేయడం దేనికి సంకేతమన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయమంటే కొత్తవి కడతామని చెప్పడం ప్రజలను మోసం చేయడమే అన్నారు. ఆగస్టు నెలలో జరగనున్న రాష్ట్ర మహాసభల్లో భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని ఆయన తెలిపారు.

# రూ.50 లక్షల విలువైన 250 సెల్‌ఫోన్లు రికవరీ: ఎస్పీ మణికంఠ చందోలు



**చిత్తూరు, జులై 12 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా పోలీసులు చాట్‌బాట్, సిఇఐఆర్ పోర్టల్ ద్వారా ప్రస్తుతం 50 లక్షల రూపాయల విలువైన 250 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు ఎస్పీ మణికంఠ చందోలు పేర్కొన్నారు. చిత్తూరు పోలీసు గెస్ట్‌హౌస్‌లోని కాన్ఫరెన్స్ హాలులో శనివారం ఎస్పీ మణికంఠ చందోలు మొబైల్ రికవరీ మేళాను ఏర్పాటు చేసి 12వ దశలో రికవరీ చేసిన 250 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పోలీసులు ఇప్పటి వరకు 12 దశల్లో 7.92 కోట్ల రూపాయల విలువైన 3,791 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందన్నారు. మొదటి దశలో 500, 2వ దశలో 200, 3వ దశలో 300, 4వ దశలో 200, 5వ దశలో 300, 6వ దశలో 200, 7వ దశలో 330, 8వ దశలో 305, 9వ దశలో 300, 10వ దశలో 450, 11వ దశలో 456, 12వ దశలో ప్రస్తుతం 250 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగిందని వివరించారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు కర్ణాటక, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి మొబైల్ ఫోన్లను రికవరీ చేశామన్నారు. బాధితులకు మొబైల్ ఫోన్లను రికవరీ చేసి ఇవ్వడంతో వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారని, మొబైల్ ఫోన్లపై ఫిర్యాదులు అందుతున్నాయన్నారు.



# 16, 17 తేదీలలో ప్రజల నుంచి వినతులు

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 12, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విశాఖపట్నం మాస్టర్ ప్లాన్-2041కు సంబంధించి సలహాలను, సూచనలను పరిగణలోనికి తీసుకొనేందుకు గాను ప్రజల నుంచి వినతులు ఈ నెల 16,17 తేదీల్లో స్వీకరించటం జరుగుతుందని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ తెలిపారు. మెట్రోపాలిటన్ కమిషనర్ కె ఎస్ విశ్వనాథన్ తో కలిసి బుధవారం, గురువారాల్లో ఉదయం 11.00 గం.ల నుండి సాయంత్రం 5.00గం.ల వరకు 3వ అంతస్తు సమావేశ మందిరం నందు మాస్టర్ ప్లాన్ పై సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని వీఎంఆర్‌డీఏ పరిధిలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు.

## కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు
# డీఆర్ఎంతో అభివృద్ధి పనులపై సమగ్ర సమీక్ష




విశాఖపట్నం, జూలై 12 ప్రభాతవార్త

కేంద్ర పౌర విమానయాన మంత్రి కె.రామమోహన్ నాయుడు శనివారం డిఆర్ఎం కార్యాలయంలో డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) షిర్ లలిత్ బోహ్రా, విశాఖపట్నం చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అంకుష్ గుప్తాతో కలిసి వివిధ అభివృద్ధి కార్యకలాపాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. డివిజన్ అంతటా జరుగుతున్న మౌలిక సదుపాయాలు అభివృద్ధి కార్యక్రమాలపై డిఆర్ఎం సిఏఓ మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా, స్టేషన్ పునరాభివృద్ధి పనులు, రోడ్ ఓవర్ బ్రిడ్జిలు, రోడ్ అండర్ బ్రిడ్జిలు ,ఇతర కీలక అభివృద్ధి కార్యకలాపాలతో సహా కొనసాగుతున్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల పురోగతిని డిఆర్ఎం వివరించారు. అమిర్ట్ స్టేషన్ల పురోగతి, రైలు స్టాప్‌లు పొడిగింపులను మంత్రి సమీక్షించారు, ఆంధ్రప్రదేశ్‌లోని ఈ ప్రాంతంలో కనెక్టివిటీ ప్రయాణీకుల సౌకర్యాలను పెంచడంలో తన నిబద్ధతను చెప్పారు. డివిజన్‌లోని డబుల్ లైన్, మూడవ లైన్, నాల్గవ లైన్ పనులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రయాణీకుల సౌకర్యాల కోసం జరుగుతున్న పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఆంధ్రప్రదేశ్‌లోని రైల్వే స్టేషన్లలో మెరుగుదలల పరిధిని విస్తృతం చేయడం యొక్క ప్రాముఖ్యతను మంత్రి రామమోహన్ నాయుడు చెప్పారు. రాష్ట్ర అధికారులు ఇతర విభాగాలతో సమన్వయం అవసరమయ్యే పెండింగ్ పనులను వేగవంతం చేయడంలో ఆయన తన పూర్తి మద్దతును వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఏడిఆర్ఎం (ఆపరేషన్స్) మనోజ్ కుమార్ సాహూ, ఏడిఆర్ఎం (ఇన్ఫ్రా) ఇ. శాంతారామ్, బ్రాంచ్ అధికారులు నిర్మాణ అధికారులు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

# విశాఖలో మరో అంతర్జాతీయ సదస్సు

## విశాఖ కేంద్రంగా రెండవ బిమ్స్ టెక్ పోర్టుల సదస్సు -భారత్‌తో సహా ఏడు దేశాల భాగస్వామ్యం




విశాఖపట్నం, ప్రతినిధి, జూలై 12, ప్రభాతవార్త

బంగాళాఖాతం తీర ప్రాంతంలో ప్రాంతీయ నౌకాశ్రయాలు, ఓడరవాణా, పర్యాటకం, పెట్టుబడులు తదితర రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేయడంలో బిమ్స్ టెక్ (బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ-సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్) కీలక పాత్ర పోషిస్తోంది. ఈ కోవలోనే విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఆధ్వర్యంలో జూలై 14-15న రెండవ బిమ్స్ టెక్ పోర్ట్స్ కాన్‌క్లేవ్ ను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. రెండవ ఎడిషన్‌ను "బ్లూ ఎకానమీ, ఇన్నోవేషన్ అండ్ సస్టైనబుల్ పార్ట్‌నర్‌షిప్స్" అనే థీమ్‌తో నిర్వహించను న్నారు. రెండు రోజుల కాన్‌క్లేవ్‌లో బంగ్లాదేశ్, భూటాన్, భారతదేశం, మయన్మార్, నేపాల్, శ్రీలంక మరియు థాయిలాండ్ దేశాల నుంచి మంత్రిత్వ శాఖల ప్రతినిధులు, పోర్ట్ అథారిటీల అధికార గణం, నౌకాశ్రయ నిపుణులు, పారిశ్రామిక ప్రతినిధులు పాల్గొంటారు. బంగాళాఖాతం కేవలం భౌగోళిక సముద్ర ప్రాంతమే కాకుండా ఆసియన్ మరియు దక్షిణాసియా దేశాల మధ్య అనుసంధానాన్ని కలిగించే వ్యూహాత్మక మార్గం. తీర ప్రాంత దేశాల శక్తి, వాణిజ్యం, భద్రత మరియు వ్యూహాత్మక సంబంధాలకు బంగాళా ఖాతం కీలక కేంద్రంగా నిలుస్తోంది. భారతదేశం యాక్ట్ ఈస్ట్ పాలసీ, పొరుగు దేశాలకు ప్రాధాన్యత , మరియు సాగర్ వంటి ప్రాధాన్యత అంశాలతో బంగాళాఖాతం పరిసర ప్రాంతాల అభివృద్ధికి భారత్ నిబద్ధతతో ఉన్నది. 2019 నవంబర్ 7-8 తేదీల్లో విశాఖపట్నంలో జరిగిన తొలి కాన్‌క్లేవ్ "ది బ్లూ సీస్ సెనర్జీ సమ్మిట్ "పేరుతో నిర్వహించారు. ఇందులోని చెన్నై-శ్రీలంక క్రూయిజ్ సర్క్యూట్ ప్రారంభమైంది. అలాగే భారత్‌లో 45,000 కోట్లు విలువైన ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ ప్రాజెక్టులకు ఊతం లభించింది. మయన్మార్ లోని సిత్వే పోర్ట్ ప్రారంభమైంది. పీసీఎస్ 1ఎక్స్, సాగర్ సేతు, లాజిస్టిక్స్ డేటా బ్యాంక్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ప్రారంభానికి శ్రీకారం చుట్టింది. ఇక రెండవ కాంక్లేవ్‌లో భాగంగా సభ్య దేశాల్లో ప్రైవేట్ పెట్టుబడులు, మౌలిక వసతుల అభివృద్ధికి సహకారం, కలదాన్ మల్టీ మోడల్ ట్రాన్సిట్ కారిడార్ ను వేగవంతం చేయడం, తీరప్రాంత పర్యాటక మార్గాలు, వారసత్వ క్రూయిజ్‌ల అభివృద్ధి, పోర్ట్ మానవ వనరుల పునరుద్ధరణ, నైపుణ్య అభివృద్ధి, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ మార్పిడి ద్వారా బ్లూ ఎకానమీని ముందుకు తీసుకెళ్లడం వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. మారిటైం ఇండియా విజన్ 2030, అమృత్ కాల్ విజన్ 2047 లక్ష్యాలను అనుసరిస్తూ హరితసాగర్ లక్ష్యాలపై చర్చలు, గ్రీన్ హైడ్రోజన్ వినియోగం, డికార్బనైజేషన్ మార్గాలు, స్మార్ట్ లాజిస్టిక్స్ కారిడార్‌లు, ఎస్ఈజెడ్‌లు, పోర్ట్ ఆధారిత పారిశ్రామికీకరణపై ప్రత్యేకంగా కృషి చేయనున్నారు. సదస్సులో సభ్య దేశాల రవాణా, పోర్ట్స్ మంత్రులు, భారత ప్రభుత్వం నుండి పోర్ట్స్, షిప్పింగ్ మరియు వాటర్‌వేస్ మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు, షిప్పింగ్ సంస్థలు, 10వ పేజీలో

# ఏపీఎల్ సీజన్ -4 మారుమూల ప్రాంతాల క్రికెట్ క్రీడాకారులకు చక్కటి అవకాశం




ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు, ఏసీఏ సెక్రటరీ సానా సతీష్ బాబు -ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో ఏపీఎల్ సీజన్ -4 ప్రీ ప్లానింగ్‌పై మీడియా సమావేశం -ఆగస్టు 8 నుంచి ఏపీఎల్ సీజన్-4 మ్యాచ్‌లు ప్రారంభం -ఏపీఎల్ సీజన్ -4లో 25 మ్యాచులు వైజాగ్ స్టేడియంలోనే 25 మ్యాచులు -ఈ నెల 14న రాడిషన్ బ్లూలో ఏపీఎల్ సీజన్ -4 క్రికెట్ ప్లేయర్స్ అక్షన్ -ఐపీఎల్ మ్యాచులు ఆర్గనైజ్ చేసిన టీమ్ తోనే ఏపీఎల్-4 నిర్వహణ -ఏసీఏ ఆధ్వర్యంలో త్వరలో వుమెన్ టీ-ట్వంటీ లీగ్ ఏర్పాటు

# కోతలు లేని సంక్షేమాన్ని అందిస్తున్న కూటమి ప్రభుత్వం : భీమిలి ఎమ్మెల్యే గంటా




# సేవా కార్యక్రమాలకు ఎల్లవేళలా సిద్ధం




# సూపర్ సిక్స్ హామీలు అమలులో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం

## వైసీపీ జిల్లా అధ్యక్షులు కె.కె రాజు

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 12, ప్రభాతవార్త

సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని వైసీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు కె కె రాజు అన్నారు. శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గంలో 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ' అనే కార్యక్రమం ప్రారంభోత్సవం అక్కయ్య పాలెం, షాదిఖాన కల్యాణ మండపంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ... 'బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ' కార్యక్రమం ద్వారా చంద్రబాబు నాయుడు పాలనలో చోటుచేసుకుంటున్న అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలను స్పష్టంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా కృషి చేయాలని అన్నారు త్వరలో ప్రతి వార్డులో "బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ" కార్యక్రమాన్ని నిర్వహిస్తూ చంద్రబాబు పాలనలో జరిగిన మోసాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. 2014లో రాష్ట్ర విభజన సమయంలో జరిగిన ఎన్నికల్లో పరిపాలనలో అనుభవం ఉందని చంద్రబాబు నాయుడుకి ప్రజలు అవకాశం కల్పిస్తే ప్రజలను మోసం చేసి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరించి పరిపాలించడంలో విఫలం చెందితే నాడు ప్రతిపక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి తెలుగుదేశం ప్రభుత్వంను ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయమని అనేక పోరాటాలు చేసిన 8వ పేజీలో



# స్వాతి షాపింగ్ మాల్‌కి ట్రాఫిక్ సమస్య

సరైన పార్కింగ్ స్థలం లేకపోవడంతో రోడ్ల పైనే వాహనాల పార్కింగ్ -సినీనటి శ్రీలీలను చూడడం కోసం ఎగబడి రోడ్ల పైకి వచ్చిన యువత - కనపడని ట్రాఫిక్ నియంత్రణ..? -ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకొన్న వాహన చోదకులు -షాపింగ్ మాల్ భద్రతా ప్రమాణాలపై అనుమానాలు ..!







# 15న నక్కపల్లిలో మెగా జాబ్ మేళా!



# 15న నక్కపల్లిలో మెగా జాబ్ మేళా!

నక్కపల్లి, జూలై 12, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం పరిధిలో ఉన్న నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 15న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ చెప్పారు. ఈ జాబ్ మేళా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో జరుగుతుందని, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వెంకటేష్ చెప్పారు. దాదాపు 15 ప్రముఖ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొనబోతున్నాయని, ప్రతీ ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ఉన్నవారికి ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ముందుగా వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పాత్రికేయులు సమావేశంలో ఎస్.రాయవరం మండల పార్టీ అధ్యక్షులు అమలంకంటి అబద్ధం, కోటఉరట్ల మండల పార్టీ అధ్యక్షులు లింగనాయుడు, నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, పాయకరావుపేట మండల పార్టీ అధ్యక్షులు చించలపు పద్దు,పాయకరావుపేట పట్టణ అధ్యక్షులు వరహాలు పాల్గొన్నారు.

# కోతలు లేని సంక్షేమాన్ని అందిస్తున్న కూటమి

విశాఖపట్నం ప్రతినిధి, జూలై12, ప్రభాతవార్త

ఎలాంటి కోతలు లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజల మన్ననలు అందుకుంటోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం సాగర్ నగర్ కాలనీలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని.. చేపట్టిన అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో రూ. 2 వేల పెన్షన్ రూ. 3 వేలు చేస్తానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి, ఏడాదికి రూ.250 చొప్పున అయిదేళు తీసుకున్నారని విమర్శించారు. అలాగే ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి రూ. 15 వేల వంతున ఇస్తామని చెప్పి.. అధికారంలోకి వచ్చాక ఒక బిడ్డకే అమ్మఒడి ఇస్తామని ప్లేట్ తిప్పేశారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం కూటమి అధికారంలోకి రాగానే రూ. 3 వేల పెన్షన్ ఒక్కసారిగా రూ. 4 వేలకు పెంచిందన్నారు. అలాగే ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తున్నామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో 42 లక్షల మందికి అమ్మఒడి ఇవ్వగా.. కూటమి ప్రభుత్వంలో 67 లక్షల మందికి తల్లికి వందనం ఇచ్చామని వివరించారు. అనంతరం షిర్డీ సాయి సాగరేశ్వర స్వామి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్పీలకు గంటా ట్యాబ్ లు అందజేశారు. కార్యక్రమంలో జనసేన భీమిలి ఇంచార్జ్ పంచకర్ల సందీప్, కార్పొరేటర్లు పి.వి.నరసింహం, లొడగల అప్పారావు, కూటమి నాయకులు పిల్లా వెంకట్రావు, శాఖారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రెడాయ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్

అంతకుముందు ఎండాడ ఎం.కె.1 లో భవన నిర్మాణ కార్మికులకు క్రెడాయ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ ను గంటా ప్రారంభించి మందులు పంపిణీ చేశారు. పలువురు క్రెడాయ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా రోజ్‌గార్ మేళా

### 52 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు -డిఆర్ఎం లలిత్ బోహ్రా, నార్త్ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు

విశాఖపట్నం, జూలై 12 ప్రభాతవార్త




ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా రోజ్‌గార్ మేళాను ఉద్దేశించి ప్రసంగించారు. వివిధ ప్రభుత్వ విభాగాలు, సంస్థలలో కొత్తగా నియమితులైన 51,000కు పైగా నియామక లేఖలను పంపిణీ చేశారు. కొత్త నియామకాలను ఆయన అభినందించారు, వారి విభిన్న పాత్రలు "సిటిజన్ ఫస్ట్" సూత్రం ద్వారా మార్గ నిర్దేశం చేయబడిన జాతీయ సేవ యొక్క ఉమ్మడి లక్ష్యం ద్వారా ఐక్యంగా ఉన్నాయని చెప్పారు. భారతదేశం యొక్క జనాభా ప్రజాస్వామ్య బలాలను ప్రధానమంత్రి హైలైట్ చేశారు, దేశంలోని పెద్ద యువ జనాభా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంగా హోదా దేశీయంగా ప్రపంచవ్యాప్తంగా భవిష్యత్తును రూపొందించడంలో దానిని ఉంచుతుందని పేర్కొన్నారు. యువత భారతదేశ గొప్ప రాజధానిగా ఆయన అభివర్ణించారు దీనిని దీర్ఘకాలిక శ్రేయస్సుగా మార్చడానికి ప్రభుత్వం యొక్క నిబద్ధతను చెప్పారు. నరేంద్ర మోదీ ఇటీవల తన ఐదు దేశాల పర్యటన సందర్భంగా, భారతదేశ యువత బలాన్ని అంతర్జాతీయంగా గుర్తించారని పంచుకున్నారు. రక్షణ, ఔషధాలు, డిజిటల్ టెక్నాలజీ, ఇంధనం అరుదైన భూమి ఖనిజాలు వంటి రంగాలలో కుదిరిన ఒప్పందాలు తయారీ సేవల రెండింటిలోనూ అవకాశాలను సృష్టించడం ద్వారా భారతీయ యువతకు ప్రయోజనం చేకూరుస్తాయని భావిస్తున్నారు. 21వ శతాబ్దంలో ఉద్యోగ అవకాశాలలో వేగవంతమైన పరివర్తనను ప్రధానమంత్రి అంగీకరించారు, ఆవిష్కరణలు, స్టార్టప్ ల ప్రాముఖ్యతను చెప్పారు.

## విశాఖపట్నంలో....

శనివారం కైలాసపురంలోని సాగరమాల కన్వెన్షన్ లో ఈస్ట్ కోస్ట్ రైల్వే వాల్తేరు డివిజన్ ఈస్ట్ కోస్ట్ రైల్వే ద్వారా రోజ్‌గార్ మేళా నిర్వహించారు. విశాఖపట్నంలో కొత్తగా నియమితులైన అభ్యర్థులకు కేంద్ర పౌర విమానయాన మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై నియామక పత్రాలను అందజేశారు. డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్ బోహ్రా, శాసనసభ ఉత్తర ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు హాజరయ్యారు. దేశవ్యాప్తంగా ఎంపికైన 52 మంది కొత్త నియామకాలు రైల్వేలు, తపాలా శాఖ, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, యూనియన్ బ్యాంక్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ వంటి వివిధ మంత్రిత్వ శాఖలు/విభాగాలలో ప్రభుత్వంలో చేరనున్న నియామక పత్రాలను తీసుకున్నారు. విశాఖపట్నంలో జరిగిన రోజ్‌గార్ మేళా సందర్భంగా కేంద్ర మంత్రి రామ్ మోహన్ నాయుడు 52 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను పంపిణీ చేశారు. యువత సాధికారత శ్రామిక శక్తి అభివృద్ధి పట్ల దాని నిబద్ధతను బలోపేతం చేస్తూ, వివిధ విభాగాలలో ఖాళీలను భర్తీ చేయడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుంది. రోజ్‌గార్ మేళాలో ఏ డి ఆర్ ఎం (ఆపరేషన్స్) మనోజ్ కుమార్ సాహూ, ఏ డి ఆర్ ఎం సిస్ కెమెరా పెట్రూరా (ఇన్‌ఫ్రా) శాంతారామ్, బ్రాంచ్ అధికారులు, యూనియన్ ప్రతినిధులు, సిబ్బంది, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ హామీలు అమలులో..

7వ తరువాయి ..

నాటి ప్రభుత్వం స్పందించకపోవడంతో ప్రజలకు ధైర్యాన్ని నింపాలని వారికి భరోసాగా ఉండాలని అన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో 3648 కిలో మీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేసి పాదయాత్రలో ప్రజలు దగ్గర నుండి వచ్చిన వినతులను స్వీకరించి వాటిని అధ్యయనం చేసి అనుభవజ్ఞుల పరిష్కారించడానికి ఎలాంటి పథకాలు తీసుకువస్తే రాష్ట్రంలో పేదరికం నిర్మూలించగలుగుతాము అని నవరత్నాల పథకాలు రూపొందించారని..అధికారం చేపట్టిన తరువాత ఇచ్చిన మాటమీద నిలబడి చెప్పినదానికంటే మిన్నగా చెప్పిన సమయం కన్నా ముందుగా ప్రతి సంక్షేమ పథకం కూడా అమలు చేసారని అన్నారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన,బిజెపి, పార్టీలు ఒక కూటమిగా ఏర్పడి సూపర్ సిక్స్ పేరుతో అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలందరినీ నమ్మించి,మోసగించి, అధికారంలోకి వచ్చిందని ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా చంద్రబాబు నాయుడు ఏకపక్ష నిర్ణయాలతో రాష్ట్రానికి కష్టాలను తెచ్చే విధంగా ప్రతి అంశంలో విఫలం చెందుతున్నారని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రశ్నించే ప్రతి గొంతుకను నొక్కే ప్రయత్నం చేస్తూ తప్పుడు కేసులతో అరాచకాలతో ఈరోజు రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ ఈ రాష్ట్రాన్ని పరిపాలించడంలో కూటమి ప్రభుత్వం నూటికి నూరు శాతం విఫలం చెందిందని మండిపడ్డారు..2019 నుండి 2024 వరకు జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందన్నారు. చంద్రబాబు నాయుడు ఇప్పటికి కూడా కల్లబొల్లి కబుర్లు చెబుతూ పరిపాలన చేయడం లో విఫలం చెంది నిస్సిగ్గుగా సూపర్ సిక్స్ హామీలన్నీ కూడా అమలు అయిపోయాయని వాదిస్తున్న ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కదిరి బాబూరావు మాట్లాడుతూ చంద్రబాబు మోసగాడు అని ఇప్పుడు మనం కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదని, ఆయన గురించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత 20 సంవత్సరాలుగా అందరికి తెలుసు ఎప్పుడైతే ఎన్.టి.రామారావు కి వెన్ను పోటు పొడిచి అధికారం లోకి వచ్చాడో అప్పుడు నుంచి ఆయన మాటకు విలువ లేదు గ్యారెంటీ లేదని అన్నారు. ఎందుకంటే నేను తెలుగుదేశం పార్టీ లో ఉన్నప్పుడు నాకు ఎమ్మెల్యే టికెట్ ఇస్తాను అని చివరి వరకు నమ్మించి మోసం చేసిన చరిత్ర వున్న వ్యక్తి చంద్రబాబు అని, అనేక రకాలుగా ఇబ్బంది పెట్టేవారని, ఇంకా అక్కడ ఉండలేక జగన్ తో మాటలాడి వైసీపీ లోకి రావడం జరిగిందని అన్నారు. ఆంధ్ర రాష్ట్రం భాగుపడాలంటే మరలా జగన్ సీఎం అవవలసిన అవసరం ఎంతైనా ఉందని రాబోయే వైసీపీ సైన్యం అంతా కలిసి కట్టుగా పని చేయాలని అన్నారు. ఇదే విధంగా కె.కె.రాజు బాగా కష్టపడే నాయకుడు దురదృష్టం కొద్దీ ఆయన రెండుసార్లు ఓటమి చెందారని, ఆయన సరే వెనకంజ వేయకుండా పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్నాడని ఇలాంటి వ్యక్తిని మనం ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని దీనికోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ కుమార్, రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, మాజీ వుడా చైర్మన్ రవిరాజు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు, సాడి పద్మారెడ్డి, వావిలపల్లి ప్రసాద్, రెయ్య వెంకటరమణ, బర్కత్ అలీ, కె.వి.ఎన్ శశికళ,సేనాపతి అప్పారావు, పేడాడ రమణికుమారి, బొగ్గు శ్రీను, మాజీ కార్పొరేటర్లు జి.వి రమణి,పామోటి బాబ్జి,రెడ్డి రామకృష్ణ రెడ్డి,వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి,పైడి రమణ,షీలా వెంకటలక్ష్మి,నీలి రవి,బలిరెడ్డి గోవింద్,సుకుమార్,ర.రవి కుమార్,బల్ల శ్రీనివాస్,గుడ్ల అశోక్ కుమార్ రెడ్డి,బొడ్డేటి కిరణ్, బీల్ల శ్రీను ప్రసాద్, వేణు, విశాఖ ఉత్తర నియోజకవర్గ రాష్ట్ర,జిల్లా నాయకులు,జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు,సీనియర్ నాయకులు,మాజీ డైరెక్టర్లు,నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు,బూత్ కన్వీనర్లు,%ం%ఫ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎల్ సీజన్ -4 మారుమూల ప్రాంతాల..

విశాఖపట్నం, జూలై 12 ప్రభాతవార్త

గతంలో నిర్వహించిన ఏపీఎల్ మూడూ సీజన్ల కంటే ఏపీఎల్ సీజన్ 4ను చాలా ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నాము. క్రికెట్ లో కొత్త టాలెంట్ ను ప్రోత్సహించడానికి ఆంధ్రా ప్రీమియర్ లీగ్ ఒక చక్కటి వేదిక గా నిలుస్తుందని ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు, ఏసీఏ సెక్రటరీ, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు అన్నారు. ఆంధ్రా ప్రీమియర్ లీగ్ సీజన్-4 కి సంబంధించి పూర్తి వివరాలు తెలియజేసేందుకు ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు , ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ , రాజ్య సభ ఎంపీ సానా సతీష్ బాబు శనివారం నగరంలోని ఏసీఏ వి.డి.సి.ఎ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం లో మీడియా సమావేశం నిర్వహించారు. ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు మాట్లాడుతూ ఆగస్టు 8 నుంచి ప్రారంభం కానున్న ఏపీఎల్ సీజన్-4 మ్యాచ్ లు ఐపీఎల్ తరహాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వున్న క్రికెట్ ప్లేయర్స్ టాలెంట్ ను వెలికి తీయటానికి ఏపీఎల్ వంటి టోర్నమెంట్ లు దోహదపడతాయన్నారు. గతంలో ఫ్రాంచైజీల ఫీజు 75 లక్షలు వుండగా, ఆ ఫీజు రూ.2 కోట్లకు పెరిగిందన్నారు. ఏపీఎల్-4 కి 7 ఫ్రాంచైజీ లు ముందుకొచ్చాయని, గతంలో 6 ఫ్రాంచైజీలు మాత్రమే వున్నాయన్నారు. ఏపీఎల్ -3 సీజన్‌లో 430 మంది ప్లేయర్స్ వేలంలో పాల్గొనగా, ఇప్పుడు 520 మందికి పూల్ పెంచడం జరిగిందన్నారు. వేలంలో పాల్గొనే ప్లేయర్స్ ను 4 కేటగిరీలో విభజించినట్లు చెప్పారు. ఇందులో గ్రేడ్ ఏ లో 21 మంది, గ్రేడ్ బిలో 112 మంది, గ్రేడ్ సి 378 మంది వుంటారని వివరించారు. ఇండియా క్రికెట్ టీమ్ లో, ఐపీఎల్ లో ఆడిన ప్లేయర్స్ సుమారు 9 మంది టాప్ సీడ్‌లో వుంటారన్నారు. ఏపీఎల్ సీజన్ -4 కి సంబంధించిన ప్లేయర్స్ అక్షన్ ఈ నెల 14 వ తేదీన రాడిషన్ బ్లూ లో జరుగుతుందన్నారు. మెయిన్ ప్లేయర్స్ ను ఫ్రాంచైజ్ లు రిటేయిన్ చేసుకున్నాయన్నారు.. గత సీజన్ లో 15 మ్యాచ్ లు జరగ్గా, ఈ సీజన్ లో 21 లీగ్ మ్యాచ్లు, 4 ప్లే ఆఫ్స్ మొత్తం 25 మ్యాచులు జరుగుతాయన్నారు.ఈ ఐపీఎల్ లో వైభవ్ సూర్యవంశీ లాంటి యంగ్ ప్లేయర్స్ ఏ విధంగా ప్రతిభ కనబరిచారో అలాంటి ప్లేయర్స్ నీ వెలికితీసేందుకు ఎపీఎల్ చక్కటి ప్లాట్ ఫామ్ గా ఉపయోగపడుతుందన్నారు. డొమిస్టిక్ క్రికెట్ మ్యాచులు ఆడకుండా ఎంతో మంది క్రికెట్ ప్లేయర్స్ ఐపీఎల్ లో చక్కటి ప్రతిభ చూపించి ఇండియా క్రికెట్ టీమ్ లో స్థానం సంపాదించారు. అలాగే ఎపీఎల్ లో కూడా ప్రతిభ చూపించిన క్రికెట్ ప్లేయర్స్ కు ఆంధ్రా క్రికెట్ టీమ్ ఆడే రంజీ మ్యాచ్ లో అవకాశం కల్పిస్తామన్నారు. ఈ ఏపీఎల్ మ్యాచులు ఒక ప్రముఖ ఛానెల్ లో లైవ్ ప్రసారం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం ఏసీఏ సెక్రటరీ, రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు మాట్లాడుతూ ఏపీఎల్ సీజన్ -4 లో జరగబోయే 25 మ్యాచులు వైజాగ్ స్టేడియంలోనే జరుగుతాయన్నారు. వచ్చే ఏడాది మంగళగిరి, వైజాగ్ , కడప స్టేడియాల్లో ఏపీఎల్ మ్యాచులు ప్రాంతాల వారీగా నిర్వహిస్తామన్నారు.ఏపీఎల్ లో క్రికెట్ ప్లేయర్స్ కి ఆడే ఛాన్స్ ఎక్కువగా రావటం కోసం మ్యాచులు పెంచటం జరిగిందని, అలాగే ఏపీఎల్ లో ఆడే క్రికెట్ ప్లేయర్స్ ను ప్రోత్సహించేందుకు కొత్తగా నాలుగైదు అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఐపీఎల్ నిర్వహించిన టీమ్ తో ఏపీఎల్ -4 ఆర్గనైజ్ చేయిస్తున్నట్లు చెప్పారు. ప్రైజ్ మనీ కూడా భారీగానే వుంటుందన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తరుపున రాబోయే ఐపీఎల్ సీజన్ లో వైజాగ్ కి మరిన్నీ మ్యాచులు తీసుకురావటానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. వైజాగ్ క్రికెట్ గ్రౌండ్ లో మార్చి నెలలో రెండు ఐపీఎల్ మ్యాచ్ లు ఆడిన క్రికెట్ ప్లేయర్స్ అందరూ స్టేడియం బాగుందని చెప్పటంతో ఎక్కువ మ్యాచులు రావటానికి అవకాశం వుందన్నారు. ఈ స్టేడియంలో ఐసీసీ వుమెన్ వరల్డ్ కప్ కి సంబంధించి 5 క్రికెట్ మ్యాచులు, డిసెంబర్ లో ఇండియా వర్సెస్ సౌతాఫ్రికా వన్డే మ్యాచ్, జనవరిలో ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ టీ -ట్వంటీ మ్యాచ్ జరగనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ లోని మహిళ క్రికెట్ ప్లేయర్స్ ను కూడా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఏసీఏ తన సొంత నిధులతో ఆంధ్రా క్రికెట్ వుమెన్ టీ-ట్వంటీ లీగ్ మ్యాచులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ షెడ్యూల్ త్వరలో విడుదల చేస్తామన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ క్రికెట్ ప్లేయర్స్ కు అన్ని రకాల సదుపాయలు కల్పించి క్రికెట్ లో రాణించేందుకు ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఈ ఏడాది ఏసీఏ నుంచి ఐపీఎల్ కి ఏడెనిమిది మంది క్రికెట్ ప్లేయర్స్ వెళ్లటం జరిగిందని, వచ్చే ఏడాది ఐపీఎల్ కి 15 మందిని పంపించాలనే లక్ష్యంతో ఏసీఏ కృషి చేస్తోందన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఏసీఏ ఉపాధ్యక్షుడు పి.వెంకట రామ ప్రశాంత్, ఏసీఏ కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు , కౌన్సిలర్ దంతు గౌరు విష్ణు తేజ్ లతో తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలకు ఎల్లవేళలా సిద్ధం

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 12, ప్రభాతవార్త

తమ సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని వీటీపీసీఏ అధ్యక్షులు గోవిందరావు అన్నారు. విశాఖ టాక్స్ ప్రాక్టీషనర్ %ఆ% కన్సల్టెంట్స్ అసోసియేషన్ మరియు రోటరీ క్లబ్ వైజాగ్ డైమండ్స్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన వి టి పి సి ఏ వైజాగ్ నుంచి చాలామంది భాగస్వామ్యం అవ్వడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. రోటరీ క్లబ్ వైజాగ్ డైమండ్స్ వారు మాకు కార్యక్రమ నిర్వహణకు వేదికను ఇచ్చి మాకు ఇక్కడ ఈ సేవ చేసే అదృష్టాన్ని మాకు కల్పించినందుకు వాళ్లకి మా అసోసియేషన్ తరపున ధన్యవాదములు తెలియజేస్తున్నాం అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు ఏమైనా ఉన్నా సరే మేము మా అసోసియేషన్ తరపునుంచి చేయడానికి మేము ముందు ఉంటామని తెలియజేస్తున్నామని, దీనికి అవకాశం ఇచ్చిన రాంబాబు, కామేషకి హృదయపూర్వకంగా ధన్యవాదములు తెలియజేస్తున్నామని అన్నారు.

# ఏడాది పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తం

### కూటమి సర్కార్‌పై శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స ధ్వజం

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 12, ప్రభాతవార్త



కూటమి ఏడాది పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తంగా తయారైందని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. విశాఖ పట్నం క్యాంపు కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ కూట మి పాలన పట్ల ఏ వర్గమూ సంతృప్తిగా లేదని, రైతులను దండుపాళ్యం గ్యాంగ్ అనడం అత్యంత దుర్మార్గమని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పర్యటన తర్వాతే ప్రభుత్వం కదిలిందని అన్నారు. మిర్చి, పొగాకు, మామిడి ఇలా ప్రతి రైతుకూ అన్యాయమేనని, గంజాయి పై ఉక్కుపాదం అని భారీ డైలాగులు, అభివృద్ధిలో కాదు డ్రగ్స్ లో వైజాగ్ అంతర్జాతీయ స్థాయికి చేరిందని, కూటమి పాలన నిర్వాకంపై మండిపడ్డారు. ఏడాది కూటమి పాలనలో రాష్ట్రం అల్లక ల్లోలం కాగా అరాచకర పాలన సాగుతోందని ఆయన మండిపడ్డారు. మంత్రులు ఇష్టారాజ్యంగా దోచుకుం టున్నారని కేబినెట్ లో ముఖ్యమంత్రే మాట్లాడుతున్నారన్న వార్తలు పత్రికల్లో చూస్తున్నాం. మేం స్పష్టంగా చెబుతున్నాం. యధా రాజా తథా ప్రజా అన్నట్టు రాజుగారు ఏ రకంగా దోపిడీ చేస్తున్నారో మంత్రులు కూడా అలాగే ఉంటారని అన్నారు. అధినాయకత్వం ఎందుకు దోపిడీని అరికట్టలేకపోతుంది, ఇసుక, మట్టి, మద్యం దోపిడీ, ఖాళీ జాగా కనిపిస్తే కబ్జాలకు తెరతీస్తున్నారు. ఇదంతా కేవలం ఏడాకి కాలంలోనే జరుగుతోంది. కానీ ప్రభుత్వంలో ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తులు నీతిగా ఉన్నట్టు.. కిందనున్న మంత్రులు దోచుకుంటున్నట్టు వాళ్ల అనుకూల మీడియాలో చూపించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో గతంలో ఎప్పుడూ కనీవినీ ఎరుగని రీతిలో చిన్నారుల హత్యలు, మహిళలపై అకృత్యాలు, అత్యాచారాలు, దాడులకు ప్రధాన కారణం పోలీస్ వ్యవస్థపై గౌరవం, భయం లేకపోవడం. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలే వీటికి కారణాలుగా నిలుస్తున్నాయని అన్నారు. టీడీఆర్ బాండ్లు ఇష్టారాజ్యంగా జారీ చేయడంతో పాటు ప్రభుత్వం చేస్తున్న అక్రమాలపై అన్ని పత్రికల్లోనూ వార్తలు వచ్చాయి. మరి పాలన ఎక్కడ ఉంది. గతంలో ఇదే టీడీఆర్ బాండ్లు ఇష్టారీతిన జారీ చేసుకున్నారని టీడీపీ మీడియాలో గగ్గోలు పెట్టింది. ఏడాదిగా మీరే అధికారంలో ఉన్నారు కదా వారి పేర్లు చెప్పొచ్చు కదా. విచారణ చేసి తప్పు చేసిన వారిని శిక్షించండి. గతంలో మా హయాంలో నిలుపుదల చేసిన బాండ్లనే మీరు మరలా ఇప్పుడు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

# స్వాతి షాపింగ్ మాల్‌కి ట్రాఫిక్ సమస్య

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో నూతనంగా ప్రారంభిస్తున్న షాపింగ్ మాల్స్ యజమానులు బాధ్యాతా రాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. పార్కింగ్ స్థలాలు కేటాయించకుండా షాపింగ్ మాల్స్, నిర్మించి ప్రారంభిస్తున్నారు. కట్టడి చేసి క్రమబద్ధీకరించాల్సిన జీవీఎంసీ అధికారులు ట్రాఫిక్ కరెన్సీ నోట్లకు అలవాటుపడి నిబంధనలకు తిలోదకాలు ఇస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. షాపింగ్ మాల్స్ యజమానుల బాద్యతారాహిత్యం జీవీఎంసీ అధికారులు ,ట్రాఫిక్ పోలీసుల నిర్లక్ష్యంతో ప్రభుత్వానికి భారీగా నష్టం వాటిల్లడంతో పాటుగా ట్రాఫిక్ సమస్యకు కారణమౌతున్నారు. తద్వారా అడుగడుగునా ట్రాఫిక్ అంతరాయంతో భవిష్యత్‌లో నగర జీవనం నరకప్రాయం అవుతుంది. విశాఖ నగరంలోని జగదాంబ జంక్షన్ వద్ద నూతనంగా నిర్మించిన 'స్వాతి షాపింగ్ మాల్' ఇందుకు ఉదాహరణగా నిలుస్తుందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.స్వాతి షాపింగ్ మాల్ ను శనివారం వైభవంగా ప్రారంభించారు.. కానీ తీవ్ర టాపిక్ సమస్యకు కారణమయ్యారు ..నగరం నడిబొడ్డున షాపింగ్ మాల్ అంటే ఎన్నో జాగ్రత్తలు,నిభందనలు తీసుకోవాలి.. నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా వ్యాపారం జరుపుకోవాలి.. కానీ ప్రారంభం మొదటి రోజే స్వాతి షాపింగ్ మాల్ వద్ద ట్రాఫిక్ సమస్య సంతరించుకొన్నట్టు తెలుస్తుంది. సరిపడా పార్కింగ్ సదుపాయం లేకపోవడంతో ఆ మాల్ కి వచ్చిన కొనుగోలుదారుల వాహనాలు రోడ్లపైనే అస్యవ్యస్థంగా నిలిపివేయంతో ట్రాఫిక్ సమస్య ఎదురైనట్టు తెలుస్తుంది.. దీనికి తోడు స్వాతి షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి సినీనటి శ్రీలీల ను తీసుకురావడంతో యువత ఆమెను చూడడానికి ఎగబడ్డారు.. హీరయిన్ ను చూడడానికి యువత రోడ్డు మీదకి రావడంతో ట్రాఫిక్ సమస్య మరింత పెరిగినట్టు వాహన చోదకులు అంటున్నారు. ట్రాఫిక్ పోలీసులు ఉన్నప్పటికీ రోడ్లపైనే వాహనాల పార్కింగ్ చేయడం వలన పోలీసులు సైతం ట్రాఫిక్ సమస్యను నివారించలేకపోయినట్టు స్థానిక వ్యాపారస్తులు అంటున్నారు.. స్వాతి షాపింగ్ మాల్‌లో సరైన సేఫ్టీ ప్రమాణాలు కూడా లేనట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫైర్ అండ్ సేఫ్టీ కూడా ఉందో లేదో అన్నట్టు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తద్వారా ఆ షాపింగ్ మాల్ కు వచ్చే కొనుగోలుదారుల భద్రత ప్రస్నార్ధకంగా మారుతుందని స్థానికంగా అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి..సరైన పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేయకపోవడం వలన మరో వైపు ట్రాఫిక్ సమస్యకు కారణంగ స్వాతి మాల్ నిలుస్తుందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.. ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు,ట్రాఫిక్ పోలీసులు కలిసి ట్రాఫిక్ సమస్యతో కారణంగా నిలుస్తున్న స్వాతి షాపింగ్ మాల్ యాజమాన్యం పై చర్యలు చేపట్టి ట్రాఫిక్ సమస్యలు నివారించాల్సిందిగా ప్రజల కోరుకుంటున్నారు..

# ఏపీఎల్ సీజన్ -4 మారుమూల ప్రాంతాల క్రికెట్ క్రీడాకారులకు చక్కటి అవకాశం

### ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు, ఏసీఏ సెక్రటరీ సానా సతీష్ బాబు -ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో ఏపీఎల్ సీజన్-4 ప్రీ ప్లానింగ్‌పై మీడియా సమావేశం -ఆగస్టు 8 నుంచి ఏపీఎల్ సీజన్-4 మ్యాచ్‌లు ప్రారంభం -ఏపీఎల్ సీజన్ -4లో 25 మ్యాచులు వైజాగ్ స్టేడియంలోనే 25 మ్యాచులు -ఈ నెల 14న రాడిషన్ బ్లూ లో ఏపీఎల్ సీజన్ -4 క్రికెట్ ప్లేయర్స్ అక్షన్ -ఐపీఎల్ మ్యాచులు ఆర్గనైజ్ చేసిన టీమ్ తోనే ఏపీఎల్ -4 నిర్వహణ -ఏసీఏ ఆధ్వర్యంలో త్వరలో వుమెన్ టీ- ట్వంటీ లీగ్ ఏర్పాటు




విశాఖపట్నం, జూలై 12 ప్రభాతవార్త

గతంలో నిర్వహించిన ఏపీఎల్ మూడూ సీజన్ల కంటే ఏపీఎల్ సీజన్ 4ను చాలా ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నాము. క్రికెట్‌లో కొత్త టాలెంట్‌ను ప్రోత్సహించడానికి ఆంధ్రా ప్రీమియర్ లీగ్ ఒక చక్కటి వేదికగా నిలుస్తుందని ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు, ఏసీఏ సెక్రటరీ, రాజ్యసభ ఎంపీ సానా సతీష్‌బాబు అన్నారు. ఆంధ్రా ప్రీమియర్ లీగ్ సీజన్-4కి సంబంధించి పూర్తి వివరాలు తెలియజేసేందుకు ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ, రాజ్య సభ ఎంపీ సానా సతీష్ బాబు శనివారం నగరంలోని ఏసీఏ వి.డి.సి.ఎ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ రావు వెంకట సుజయ్ కృష్ణ రంగారావు మాట్లాడుతూ ఆగస్టు 8 నుంచి ప్రారంభం కానున్న ఏపీఎల్ సీజన్-4 మ్యాచ్ లు ఐపీఎల్ తరహాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వున్న క్రికెట్ ప్లేయర్స్ టాలెంట్ ను వెలికి తీయటానికి ఏపీఎల్ వంటి టోర్నమెంట్‌లు దోహదపడతాయన్నారు. గతంలో ఫ్రాంచైజీల ఫీజు 75 లక్షలు వుండగా, ఆ ఫీజు రూ.2 కోట్లకు పెరిగిందన్నారు. ఏపీఎల్-4కి 7 ఫ్రాంచైజీలు ముందు కొచ్చాయని, గతంలో 6 ఫ్రాంచైజీలు మాత్రమే వున్నాయన్నారు. ఏపీఎల్ -3 సీజన్‌లో 430 మంది ప్లేయర్స్ వేలంలో పాల్గొనగా, ఇప్పుడు 520 మందికి పూల్ పెంచడం జరిగిందన్నారు. వేలంలో పాల్గొనే ప్లేయర్స్‌ను 4 కేటగిరీలో విభజించినట్లు చెప్పారు. ఇందులో గ్రేడ్ ఏ లో 21 మంది, గ్రేడ్ బిలో 112 మంది, గ్రేడ్ సి 378 మంది వుంటారని వివరించారు. ఇండియా క్రికెట్ టీమ్‌లో, ఐపీఎల్‌లో ఆడిన ప్లేయర్స్ సుమారు 9 మంది టాప్ సీడ్‌లో వుంటారన్నారు. ఏపీఎల్ సీజన్-4కి సంబంధించిన ప్లేయర్స్ అక్షన్ ఈ నెల 14న రాడిషన్ బ్లూలో జరుగుతుందన్నారు. మెయిన్ ప్లేయర్స్‌ను ఫ్రాంచైజ్‌లు రిటేయిన్ చేసుకున్నాయన్నారు. గత సీజన్‌లో 15 మ్యాచ్‌లు జరగ్గా, ఈ సీజన్‌లో 21 లీగ్ మ్యాచ్లు, 4 ప్లే ఆఫ్స్ మొత్తం 25 మ్యాచులు జరుగుతాయన్నారు. ఈ ఐపీఎల్‌లో వైభవ్ సూర్యవంశీ లాంటి యంగ్ ప్లేయర్స్ ఏ విధంగా ప్రతిభ కనబరిచారో అలాంటి ప్లేయర్స్‌నీ వెలికితీసేందుకు ఎపీఎల్ చక్కటి ప్లాట్ ఫామ్‌గా ఉపయోగపడు తుందన్నారు. డొమిస్టిక్ క్రికెట్ మ్యాచులు ఆడకుండా ఎంతో మంది క్రికెట్ ప్లేయర్స్ ఐపీఎల్‌లో చక్కటి ప్రతిభ చూపించి ఇండియా క్రికెట్ టీమ్‌లో స్థానం సంపాదించారు. అలాగే ఎపీఎల్‌లో కూడా ప్రతిభ చూపించిన క్రికెట్ ప్లేయర్స్‌కు ఆంధ్రా క్రికెట్ టీమ్ ఆడే రంజీ మ్యాచ్‌లో అవకాశం కల్పిస్తామన్నారు. ఈ ఏపీఎల్ మ్యాచులు ఒక ప్రముఖ ఛానెల్‌లో లైవ్ ప్రసారం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం ఏసీఏ సెక్రటరీ, రాజ్యసభ ఎంపీ సానా సతీష్‌బాబు మాట్లాడుతూ ఏపీఎల్ సీజన్-4లో జరగబోయే 25 మ్యాచులు వైజాగ్ స్టేడియం లోనే జరుగుతాయన్నారు. వచ్చే ఏడాది మంగళగిరి, వైజాగ్, కడప స్టేడియాల్లో ఏపీఎల్ మ్యాచులు ప్రాంతాల వారీగా నిర్వహిస్తామన్నారు. ఏపీఎల్‌లో క్రికెట్ ప్లేయర్స్‌కి ఆడే ఛాన్స్ ఎక్కువగా రావటం కోసం మ్యాచులు పెంచటం జరిగిందని, అలాగే ఏపీఎల్‌లో ఆడే క్రికెట్ ప్లేయర్స్ ను ప్రోత్సహించేందుకు కొత్తగా నాలుగైదు అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఐపీఎల్ నిర్వహించిన టీమ్‌తో ఏపీఎల్-4 ఆర్గనైజ్ చేయిస్తున్నట్లు చెప్పారు. ప్రైజ్ మనీ కూడా భారీగానే వుంటుందన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తరుపున రాబోయే ఐపీఎల్ సీజన్‌లో వైజాగ్‌కి మరిన్నీ మ్యాచులు తీసుకు రావటానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. వైజాగ్ క్రికెట్ గ్రౌండ్‌లో మార్చి నెలలో రెండు ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన క్రికెట్ ప్లేయర్స్ అందరూ స్టేడియం బాగుందని చెప్పటంతో ఎక్కువ మ్యాచులు రావటానికి అవకాశం వుందన్నారు. ఈ స్టేడియంలో ఐసీసీ వుమెన్ వరల్డ్ కప్‌కి సంబంధించి 5 క్రికెట్ మ్యాచులు, డిసెంబర్‌లో ఇండియా వర్సెస్ సౌతాఫ్రికా వన్డే మ్యాచ్, జనవరిలో ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ టీ -ట్వంటీ మ్యాచ్ జరగనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్‌లోని మహిళ క్రికెట్ ప్లేయర్స్‌ను కూడా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఏసీఏ తనసొంత నిధులతో ఆంధ్రా క్రికెట్ వుమెన్ టీ-ట్వంటీ లీగ్ మ్యాచులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ షెడ్యూల్ త్వరలో విడుదల చేస్తామన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ క్రికెట్ ప్లేయర్స్‌కు అన్ని రకాల సదుపాయలు కల్పించి క్రికెట్‌లో రాణించేందుకు ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఈ ఏడాది ఏసీఏ నుంచి ఐపీఎల్‌కి ఏడెనిమిది మంది క్రికెట్ ప్లేయర్స్ వెళ్లటం జరిగిందని, వచ్చే ఏడాది ఐపీఎల్ కి 15 మందిని పంపించాలనే లక్ష్యంతో ఏసీఏ కృషి చేస్తోందన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఏసీఏ ఉపాధ్యక్షుడు పి.వెంకట రామ ప్రశాంత్, ఏసీఏ కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు, కౌన్సిలర్ దంతు గౌరు విష్ణు తేజ్‌లతో తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలలో జీవిత నైపుణ్యాలను పెంపొందించడమే మా లక్ష్యం

### సిప్ అబాకస్ వ్యవస్థాపకులు దినేష్ విక్టర్

ఆరిలోవ, జులై 12, ప్రభాతవార్త




సిప్ అకాడమీ అనేది ఒక అంతర్జాతీయ సంస్థ ని, 6 నుండి 12 సంవత్సరాల చిన్నపిల్లలతో సిప్ అబాకస్ ద్వారా చిన్నారులలో జీవిత నైపుణ్యాలలో పెంపొందించడమే మా లక్ష్యమని సిప్ అబాకస్ వ్యవస్థాపకులు దినేష్ విక్టర్ మీడియా సమావేశం లో అన్నారు. ఈ మేరకు శనివారం ఎంవిపి కాలనీ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిల్లలలో ఏకాగ్రత, దృశ్య జ్ఞాపకశక్తి, అంకగణిత, శ్రవణ నైపుణ్యాలు వంటి క్లిష్టమైన నైపుణ్యాలలో అభివృద్ధి చేస్తుందని, సిప్ అబాకస్ ద్వారా పిల్లల విద్యారంగంలో మెరుగైన పనితీరు కనబరచడానికి దోహదపడుతుందని అదేవిధంగా ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తుందని తెలిపారు. మా సంస్థలో శిక్షణ పొందిన పూర్వపు విద్యార్థులు నేడు ప్రపంచవ్యాప్తంగా వివిధ కెరీర్లలో విజయవంతమయ్యారన్నారు. సిప్ అబాకస్ రాబోయే నెలలో ఎంవిపి కాలనీలో శిక్షణా కేంద్రాన్ని ప్రారంభిస్తుందన్నారు. సిప్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# జాతీయ నంది పురస్కారం అందుకున్న సింగూరు యర్రయ్య



ఆరిలోవ, జులై 12, ప్రభాతవార్త

పెదగదిలి ప్రాంతానికి చెందిన సింగూరు యర్రయ్య (కుమార్)కు డోలాక్, వాయుద్య కళాకారుడిగా అందించిన సేవలను గుర్తించి శనివారం త్యాగరాయ గాన సభ, చిక్కడపల్లి హైదరాబాద్‌లో బ్రహ్మశ్రీ డాక్టర్ దైవజ్ఞ శర్మ, బ్రహ్మశ్రీ డాక్టర్ వంగల శాంతి కృష్ణచార్య చేతుల మీదగా జాతీయ నంది అవార్డు పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 60 మందికి అన్ని రంగాలలో ఉన్న కళాకారులకు, అన్ని రకముల సేవలు చేసే వారికి అర్చక వాస్తు పురోహిత జ్యోతిష్య రంగంలో ఉన్నవారికి నంది అవార్డు, నటరాజ్ అవార్డు భారత కీర్తి పురస్కారం వారికి తెలుగు వెలుగు సంస్థ వారు కళాకారులందరికీ అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు వెలుగు రాష్ట్ర చైర్మన్ పోలోజు రాజ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ పండా, రాష్ట్ర జాతీయ గౌరవ అధ్యక్షులు డాక్టర్ రంగిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర చైన్ స్నాచింగ్ ముఠా అరెస్ట్

### ఢిల్లీ నుంచి డ్యూక్ బైకు తెచ్చి నేరాలకు పాల్పడిన వైనం -చాకచక్యంగా నేరస్తులను పట్టుకొన్న పిఎంపాలెం క్రైమ్ పోలీసులు -చోరీ సొత్తు స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఢిల్లీ నుంచి రైల్వే పార్సిల్ ద్వారా డ్యూక్ బైకును విశాఖకు తీసుకొచ్చి చైన్ స్నాచింగ్స్ పాల్పడిన అంతర్ రాష్ట్ర ముఠాను పిఎంపాలెం క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. దుర్గాబజార్, అరిలోవకు చెందిన మీసాల ఉష(36) తన భర్తతో కలిసి గత నెల 13వ తేదీ సాయంత్రం 4 గంటల సమయంలో సిబీచ్ రోడ్, ఐటీ జంక్షన్‌లోని మరిదమ్మ ఆలయానికి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. తమ ఇద్దరు పిల్లలు కలిసి స్కూటీపై వెళ్లి కార్ షెడ్ జంక్షన్ లో ఉన్న రాజమండ్రి సిల్క్ షాప్ వద్ద ఒక చీర కొని ఎండాడ మీదుగా ఐటి సెజ్, బీచ్ రోడ్ లో ఉన్న మరిదమ్మ ఆలయానికి వెళ్ళడానికి షాప్ దగ్గర నుండి సుమారు సాయంత్రం 4గంటలు సమయంలో బయలు దేరి ఎండాడ జంక్షన్ లో కొబ్బరికాయలు కొనుక్కోని గీతం మెడికల్ కాలేజి వైపు రోడ్‌లో గుడికి వెళ్తున్నారు. మార్గం మధ్యలో గీతం కాలేజి గేటు దగ్గరకి వచ్చేసరికి వెనుక నుండి కేటీఎం డ్యూక్ బండి పై ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి బండి వెనుక కూర్చున్న ఉష మెడలో ఉన్న సుమారు 32 గ్రాములు గల బంగారు చైన్ కలిగిన పుస్తెలు తాడు ని తెంపుకొని పరారయ్యారు. దీంతో బాధితురాలు పీఎంపాలెం క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసారు. క్రైమ్స్ డిసిపి లతా మాధురి, క్రైమ్స్ ఎసిపి డి.లక్ష్మణ్ రావు ఆదేశాల మేరకు నార్త్ సబ్-డివిజన్, క్రైమ్స్ సిఐ బిఎస్ఎస్ ప్రకాష్ ఆధ్వర్యంలో టీంలు ఏర్పాటు చేసారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా నేరస్తులు అంతర్ రాష్ట్ర ముఠాగా గుర్తించారు. నేరానికి ఉపయోగించిన బైక్‌ను రైల్వే పార్సెల్ ద్వార ఢిల్లీ నుండి విశాఖపట్నం తీసుకు వచ్చి సదర్ బైక్ పైన గోల్డ్ చైన్ స్నాచింగ్ చేసినట్లు గుర్తించారు. ఈ మేరకు ఈ నెల 5వ తేదీన రుషికొండ నుండి ఎండాడ రోడ్‌లో పోలీసులకు అందిన సమాచారం మేరకు వాహనాలు తనిఖీ చేస్తుండగా నేరస్తులు న్యూ డిల్లికి చెందిన దీపక్ కుమార్ సింగ్ (28),కుమోద్ కుమార్‌లు అనుమాన స్పదంగా బైక్ తిరుగుతుండగా వారిని పట్టుకొన్నారు. వారి వద్ద నుండి 32 గ్రాముల బంగారు గొలుసును, డ్యూక్ బైకును స్వాధీనం చేసుకున్నారు. నేరస్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. అంతర్ రాష్ట్ర చైన్ స్నాచింగ్ ముఠాను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనపర్చిన సిబ్బందిని డిసిపి లతా మాధురి అభినందించారు.

# చిరు వ్యాపారులపై విద్యుత్ భారం తగ్గించాలి..

నక్కపల్లి, జూలై 12, ప్రభాతవార్త




విద్యుత్ స్మార్ట్ మీటర్ వలన చిరు వ్యాపారికి 63,996 రూపాయలు విద్యుత్ బిల్లులు రావడం దారుణమని సిపిఎం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. నక్కపల్లి మండలం రాజయ్య పేట గ్రామంలో గోల్డెన్ బేకరీ షాపు యజమాని కి రాష్ట్ర ప్రభుత్వం గత ఆరు నెలలు క్రితం విద్యుత్ ప్రీపైడ్ స్మార్ట్ మీటర్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఏర్పాటు చేసి నుంచి విద్యుత్ బిల్లు అధికంగా రావడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం విద్యుత్ బిల్లు 63,996 రూపాయలు వచ్చిందని, దీని కారణంగా షాపు యజమాని ఇంత బిల్లు ఎలా చెల్లించగలను ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి జీ.కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు మండల కార్యదర్శి ఎం.రాజేష్,రాజయ్య పేట శాఖ కార్యదర్శి ఎం.మహేష్ బాబు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వ్యాపార సంస్థల కు అదానీ, షిరిడీ సాయి ఎలక్ట్రికల్ సంస్థ తో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించారని, దాని కారణంగా వేల రూపాయలలో విద్యుత్ బిల్లులు వస్తున్నాయని తెలిపారు.ఈ విద్యుత్ బిల్లులు చెల్లించలేక చిరు వ్యాపారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.నేడు విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే అవి తొలగించి పగలుకొట్టండని తెలిపారని గుర్తు చేశారు. నేడు అధికారంలోకి వచ్చిన తరువాత వారు అదే పని చేస్తున్నారని, ఇది ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు.కృటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ పదమూడు నెలలు కాలంలో రాష్ట్ర ప్రజలపై వివిధ కారణాల తో పంతొమ్మిది వేల రూపాయలు విద్యుత్ భారాలు మోపారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి కట్టుబడి పెంచిన విద్యుత్ చార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ బిగించే ప్రక్రియ నిలుపుదల చేయాలని, అదానీ, షిరిడీ సాయి ఎలక్ట్రికల్ సంస్థ తో చేసుకున్న ఒప్పందం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడా కాశీరావు, ఎం.బైరాగిరాజు, ఎం.బాపూజీ, ఎం.జాన్,వై.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుపై విచారణ.!

నక్కపల్లి, జూలై 12, ప్రభాతవార్త



పంచాయతీలో గతంలో సీపర్‌గా పనిచేసిన పనికి జీతం చెల్లించలేదంటూ మండలంలోని దేవవరం పంచాయతీలో సూపర్ గా పని చేసిన గండేపల్లి సోమరాజు ప్రజా ఫిర్యాదులు విభాగంలో ఫిర్యాదు చేయగా ఆ ఫిర్యాదు పై స్పందించిన ఎండిఓ దెందుకూరి సీతారామరాజు శనివారం సచివాలయంలో విచారణ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గొర్ల రాఘవ కుమారి, ఉప సర్పంచ్ చంటి రాజు, మాజీ ఎంపీటీసీ దండు బలరామరాజు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొర్ల నరసింహమూర్తి, గ్రామ పెద్ద అంగరాజు రామరాజు, పంచాయతీకి చెందిన ఒరిస్సా రమణ లతోపాటు అప్పట్లో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి సాయి లక్ష్మి ల సమక్షంలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు విచారణ నిర్వహించారు. ఈ మేరకు గండేపల్లి సోమరాజు 2019లో పనిచేసేటప్పుడు 14 నెలలకు చెందిన జీతం ఇవ్వలేదని ,అందుకే ఫిర్యాదు చేశానని ఎండి వేదిక చెప్పగా అందుకు సంబంధించిన రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం ప్రస్తుత సర్పంచ్ గా ఉన్న రాఘవ కుమారి అప్పట్లో పనిచేసిన సాయి లక్ష్మి స్వీపర్ కు సంబంధించిన జీతం పెండింగ్లో లేదని పూర్తిస్థాయిలో చెల్లించడం జరిగిందని, 2019 నుంచి మాకు సంబంధం లేదంటూ ఎండిఓ ఎదుట తెలియజేశారు. 2019 కు సంబంధించి రావాల్సిన 14 నెలల జీతం ప్రభుత్వానికి రాయడం జరుగుతుందని, వచ్చిన వెంటనే అందజేయడం జరుగుతుందని ఎండిఓ దెందుకూరు సీతారామరాజు పెద్దదిగా తెలియజేశారు. ఎండిఓ తో పాటు విచారణలో కార్యదర్శి మణికంఠ ఉన్నారు.

# ముగిసిన వెంకన్న పవిత్ర ఉత్సవాలు

అనకాపల్లి, జూలై 12, ప్రభాతవార్త



దేవుని గుమ్మంలో వేంచేసిన శ్రీ అలివేలు మంగ సమేత వెంకటే శ్వర స్వామి దేవస్థానం నందు పవిత్రోత్సవములు జరుగు చున్నవి. ఈ దేవాలయం సుమారు 400 సంవత్సరాల చరిత్ర కలిగినది. 1870 సంవత్సరంలో ధ్వజస్తంభ పున ప్రతిష్ట జరిగినది. ధ్వజస్తంభ పునప్రతిష్ట అయ్యి 100 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా వజ్జల నరసింహాచార్యులు ఆధ్వర్యంలో 1970 లో ఈ పవిత్రోత్సవాలు ప్రారంభించబడ్డాయి. ఆనాటి నుండి ప్రతి సంవత్సరం సప్త ఆనిహిక పవిత్రోత్సవం పాంచరాత్ర ఆగమోక్తముగా జరుగుచున్నవి. ఈ సంవత్సరం కూడా ఈనెల 6వ తేదీ ఆదివారం నుండి 12 శనివారం వరకు ఏడు రోజులపాటు పవిత్రోత్సవాలు ఘనంగా ముగిశాయి. ఆలయ అర్చకులు పులఖండం గిరిబాబు, పులఖండం విజయ్ బాబు ఆధ్వర్యంలో ఏడో రోజున శనివారం ఉదయం సుప్రభాత సేవ, నిత్య హెూమం, చూర్ణోత్సవం, అష్టదిక్పాలక బలిహరణ, వసంతోత్సవం ఉత్సవ మూర్తులకు అభిషేకం, చక్రస్నానం, పూర్ణాహుతిహెూమం, శ్రీ స్వామివారికి (1001) ఏకోత్తర సహస్ర కళాశాలతో మరియు 108 అష్టోత్తర కలసలతో అభిషేకం జరుగును, దేవాలయ శిఖరమునకు కుంభాభిషేకం జరుగును. సాయంత్రం ధ్వజ అవరోహణ, లక్ష తులసి, లక్ష కుంకుమార్చన, ఉత్సవాంత కళ్యాణముతో పవిత్ర ఉత్సవాలు పూర్తి అగును. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, ఈవో బి మురళీకృష్ణ, పులఖండం ప్రసాద్ బాబు, పులఖండం రాజేష్, ధర్మకర్తలు గోలి మురళి, నూకరాజు వేదుల సూర్య ప్రభ, కొణతాల అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మోసం చేసిన బాబు

## గాజువాక నియోజకవర్గ ఇంచార్జ్ దేవన్ రెడ్డి

అగనంపూడి, జూలై 12, ప్రభాతవార్త



జీవీఎంసీ 85వ వార్డు అగనంపూడి కొండయ్య వలస సిడబ్ల్యుసిలో 85వ వార్డు అధ్యక్షులు పూర్ణ ఆధ్వర్యంలో జరిగిన "బాబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ "కార్యక్రమం సందర్భంగా 85వ వార్డ్ వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిధిగా గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవన్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన అబద్ధతపు హామీలను, మోసపూరిత వాగ్దానాలను ప్రజలకు తెలియ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 85వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బలిరెడ్డి నాగేశ్వరరావు,, ఎలమంచిలి అప్పారావు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# నవరసభరితం నాట్య రవళి శాస్త్రీయ నృత్యం

## శాఖలో ఆల్ ఇండియా డాన్స్ ఫెస్టివల్

విశాఖపట్నం, జూలై 12, ప్రభాతవార్త

కళాభారతిలో జరుగుతున్న ఆల్ ఇండియా డాన్స్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో వివిధ రాష్ట్రాలకు చెందిన దాదాపు 150మంది చిన్నారులు శాస్త్రీయ నృత్యాలను ప్రదర్శించి ఔరా అనిపించారు. విశాఖ కు చెందిన నాట్య రవళి డాన్స్ సమస్త ఆధ్వర్యంలో శనివారం కూడా కొనసాగింది. మానసిక ఉల్లాసానికి కళలు, విజ్ఞానానికి విద్య ఈ రెంటినీ చిన్నారులు అభ్యసించడం ద్వారా వారి జీవితం ఉల్లావంతంగా సాగుతుందని వక్తలు పేర్కొన్నారు.



# నల్లరాయి క్వారీని అడ్డుకున్న రైతులు

మాకవరపాలెం జూలై 12 ప్రభాతవార్త



మాకవరపాలెం మండలం జి.కోడూరు సమీప నల్లరాయికి క్వారీ నిర్వహించకుండా రైతులు అడ్డగిం చారు. ఈ మేరకు శనివారం మండ లంలోని జి.కోడూరు రెవిన్యూ పరిధి లోని నల్లరాయి క్వారీ నిర్వహిం చేందుకు లీజు దారులు వాహనాలతో తరలి వచ్చారు. నల్ల రాయి క్వారీ నిర్వహిస్తే పంట భూములు నాశనం అయిపోతాయంటూ చుట్టుపక్కల ప్రజలు ఆందోళనకు దిగారు. నిరసన తెలుపుతున్న ఆందోళనకారులను వారించేందుకు నర్సీపట్నం సీఐ రేవతమ్మ, మాకవరపాలెం ఎస్సై దామోదరనాయుడు సిబ్బందితో తరలివచ్చారు. అప్పటికే క్వారీ సమీపంలో నిరసనకారులు ఆందోళన చేస్తూ ఎట్టి పరిస్థితిలో క్వారీ నిర్వహణ జరగనిచ్చేది లేదంటూ నినాదాలు చేశారు. ఒక దశలో వారించేదుకు ప్రయత్నించిన సిఐ రేవతమ్మతో క్వారీ చుట్టుపక్కల రైతులు వాదనకు దిగారు. గతంలో తాము ఫిర్యాదు ఇచ్చినప్పుడురైతులకు న్యాయం చేస్తామన్న పోలీసులు, క్వారీ యజమానులకు అండగా రావడం పట్ల అభ్యంతరం వ్యక్తపరిచారు. దీనిపై సీఐ ఆందోళనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ఆందోళన విరమించేది లేదని తెగేసి చెప్పారు. క్వారీ నిర్వహణకు భారీ వాహనాలు తిరగడం వలన, అతిపెద్ద పేలుళ్ల వలన పంట భూములు నాశనం అవుతాయంటూ చుట్టుపక్కల రైతులు ఆవేదన వ్యక్తపరిచారు. ఒక దశలో ఎస్సై దామోదర్నాయుడుతో వాగ్వాదాన్ని దిగిన రైతులు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలను తిరగనివ్వబోమని తెగేసి చెప్పారు. తన భూములలో వేసిన రోడ్డు సైతం మొక్కలు వేస్తామంటూ రైతులు చెబుతున్నారు. కాగా ఎస్ఐ దామోదర్ నాయుడు సమస్యకు సంబంధించి కొంతమంది తమ వద్దకు వస్తే చర్చించి న్యాయం చేస్తామని రైతులతో అన్నారు. దీనిపై విశ్వసించని ఆందోళనకారులు క్వారీ వాహనాలు ఎట్టి పరిస్థితిలో తిరగనివ్వమని భీష్మించారు.

# కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో ముందడుగు

చోడవరం, ఏప్రిల్ 12, ప్రభాతవార్త



కూటమి ప్రభు త్వం సుపరి పాలనలో తొలి అడుగు పండగ వాతావరణం లో తెలుగుదేశం కార్య కర్తలు ఇంటింటికి తిరిగి అభివృద్ధి సంక్షేమ కార్య క్రమాలను ప్రతి ఒక్కరికి వివరించారు ముఖ్యఅతిథి గా పాల్గొన్న చోడవరం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిన్న, పంచాయితీ సీనియర్ మెంబర్ శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించగా ప్రజలలో మంచి స్పందన ఎదురైనది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు లాంటివని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తారని ఈ సందర్భంగా గుర్తు చేశారు యువత ఉద్యోగ ఉపాధి కోసం అనేక కంపెనీలు తీసుకువస్తున్నారని అందువల్ల ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా వస్తాయని తెలిపారు. ప్రజల ఆనందోత్సవాలు చూసి కార్యకర్తలు మరింత హుషారుగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసి వివరించారు ఈ కార్యక్రమంలో బాలి బోయిన దేవుళ్ళు, ద్వారపు రెడ్డి శ్రీనివాసరావు, భమిడిపాటి వారి సత్రం చైర్మన్ విస్సు, నూకరత్నం, దనకొండ చినగొల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపలో హెూం మంత్రి "అనిత"కు ఆత్మీయ పలకరింపులు.!

## అమలాపురం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాం: సుపరిపాలనలో తొలి అడుగులో హెూం మంత్రి "అనిత"

నక్కపల్లి, జూలై 12, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం, అమలాపురం గ్రామం లో శనివారం ఉదయం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత పర్యటించిన సందర్భంలో గడపగడపకు మహిళలు హారతులు పడుతూ మా ఆడపడుచు వచ్చిందంటూ ఆత్మీయ పలకరింపుతో దగ్గరకు చేర్చుకొని హారతులు ఇచ్చారు. పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఎరుపల్లి అప్పలరాజు, చిన్నబ్బాయి, సూరకాసుల పెద్ద గోవిందు ,సర్పంచ్ శంకర్రావు, ఉప సర్పంచ్ గంటా నర్సింగరావు, మాజీ సర్పంచ్ అయినంపూడి చిన్న రామచంద్రరాజు లు మహిళలు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు అడుగడుగున హారతులతో మంత్రిని ఆహ్వానించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూలతో స్వాగతం పలికారు. ముందుగా గ్రామంలో కనకమహాలక్ష్మి అమ్మవారిని హెూం మంత్రి దర్శించుకున్నారు. అనంతరం "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం లో పాల్గొని ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌ల సారథ్యంలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గ్రామంలో రూ.10 లక్షల నిధులతో నిర్మించబోయే ఆర్ అండ్ బి కల్వర్టుకు శంకుస్థాపన చేశారు. ప్రజలతో ముఖాముఖీ సమావేశంలో పాల్గొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారని,వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు. గత ప్రభుత్వంలో ఫించను రూ.1000 పెంచేందుకు ఐదు సంవత్సరాలు పట్టిందని, ప్రస్తుతం ఎన్డీయే ప్రభుత్వం ఒక్కసారే రూ.1000 పెంచిందని చెప్పారు. ఎంతమంది పిల్లలు ఉన్నా, తల్లికి వందనం ఇచ్చామన్నారు. ఇప్పటికే రెండు గ్యాస్ సిలిండర్లు అందించాం అని గుర్తుచేశారు. అమలాపురం గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు తాము వేసినవేనని పేర్కొన్నారు. గ్రామ పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని ప్రజలను కోరుతూ గ్రామం పరిశుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు అన్నారు. ఇల్లు లేని వారికి 3 సెంట్ల స్థలం ఇచ్చి ఇళ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. రైతులందరికీ న్యాయం చేస్తామని, ఎలాంటి అపోహలు వద్దని స్పష్టం చేశారు. అమలాపురం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాం అని మంత్రి అనిత అన్నారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురుందాసు నూకరాజు ,మార్కెట్ చైర్మన్ దేవర సత్యనారాయణ, అధ్యక్షులు అమలకంట అబద్ధం, చించులపు పద్దు, వినోద్ రాజు, గుర్రం రామకృష్ణ ,గోసల శ్రీకాంత్ ,జానకి శ్రీను, మండల మహిళా అధ్యక్షురాలు మనిషా బేగం, పార్టీ నాయకులు అయినంపూడి అప్పలరాజు, పళ్ళ రాంబాబు, వైబోయిన వెంకటరమణ ,సూర్య గణేష్, సత్తిబాబు, గోపి, రాజు,సత్యం, జోగులు, జనసేన నాయకులు కళ్యాణ్, బాబ్జి, శ్రీను, ప్రసాద్, నానాజీ, పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు..ఇంటింటికి టీడీపీ కార్యక్రమం

విశాఖపట్నం, జూలై 12, ప్రభాతవార్త



సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమం నిర్వహించారు. శనివారం ఎలమంచిలి నియో జకవర్గం అచ్యుతాపురం మండలం నరేంద్రపు రం, మునగ పాక మండలం నరేంద్రపురం గ్రామంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్, తెలుగు మహిళ అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు ఆడారి మంజు, కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసరావు మండల గ్రామ నాయకులతో కలిసి నిర్వహించారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎలమంచిలి, జూలై 12, ప్రభాతవార్త

11 కెవి పిఎన్ఆర్ పేట సబ్ పరిధిలో 33/11 కెవి పురుషోత్తపురం సబ్ స్టేషన్ ఫీడర్ లో లైన్ నిర్వహణ పనులు (ఆర్.డి.ఎస్.ఎస్) నిమిత్తం నేడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పులపర్తి, పిఎన్ఆర్ పేట, బయ్యవరం ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ ఈఈ కె.రాజశేఖర్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

# విశాఖలో మరో అంతర్జాతీయ సదస్సు

7వ తరువాయి ..

పోర్ట్ ట్రస్టులు, లాజిస్టిక్స్ సంస్థల ప్రతినిధులు పాల్గొంటారు. విశాఖపట్నం పోర్ట్, భారత తూర్పు తీరానికి నౌకాశ్రయ ద్వారం మాత్రమే కాదు, హరిత పోర్ట్, స్మార్ట్ పోర్ట్‌గా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. అత్యాధునిక పోర్ట్ సదుపాయాలు, అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్, మల్టీ మోడల్ లాజిస్టిక్స్ వ్యవస్థల ద్వారా ఈ కాన్క్లేవ్‌కి సరైన వేదికగా నిలుస్తోంది. రెండవ బిమ్స్ టెక్ పోర్ట్స్ కాన్క్లేవ్ 2025, బంగాళాఖాతం తీర ప్రాంతాన్ని ప్రపంచ వాణిజ్యానికి గమ్యస్థానంగా తీర్చిదిద్దే దిశగా ముందడుగు వేస్తుంది. కేంద్ర నౌకా మరియు జల రవాణా మంత్రివర్యులు శర్బానంద సోనోవాల్ దూరదృష్టితో, సమగ్ర ప్రణాళికతో ఈ మహాసమ్మేళనాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించేలా చర్యలు చేపట్టారు. సదస్సులో చర్చించే అంశాలు ప్రపంచ మారిటైం రంగానికి దిక్సూచిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రిత్వ శాఖ సమగ్ర ప్రణాళికను రూపొందించింది. బిమ్స్ టెక్ సభ్యదేశాలు, ప్రపంచ నౌకాశ్రయ రంగంలో ప్రముఖుల భాగస్వామ్యం ద్వారా ...ప్రాంతీయ కలలను, ప్రపంచ స్థాయి ఆకాంక్షలతో మిళితం చేయగల అద్భుత అవకాశంగా మలచాలని కేంద్ర పోర్టులు నౌకా మరియు జలరవాణా శాఖ కృత నిశ్చయంతో ఉంది.

# అన్ని గ్రామాలలో విధిగా పారిశుధ్య పనులు చేపట్టాలి

## జిల్లా పరిషత్ సీఈఓ పి.నారాయణ మూర్తి -మంగవరం పంచాయతీలో పారిశుధ్య పనులను పరిశీలించిన సీఈవో

పాయకరావుపేట, జూలై 12, ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా గల అన్ని గ్రామ పంచా యతీల్లో విధిగా పారిశుధ్య పనులు చేపట్టాలని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ సీఈఓ పి.నారా యణ మూర్తి మండల పరిషత్ అధికారులను ఆదేశించారు. గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన స్థానిక మండల పరిషత్ పరిపాలన అధికారి (ఏవో) చింతలపాటి రవికుమార్ వర్మ సహా ఆ గ్రామ ప్రజా ప్రతినిధులతో మంగవరం పంచాయతీలో జరుగుతున్న పారిశుధ్య పనులతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా సీఈఓ నారాయణమూర్తి మండల పరిషత్, సచివాలయ సిబ్బందితో కలిసి ఆ గ్రామంలో ఇంటింటికి వెళ్లిన అయన పారిశుధ్య సిబ్బంది గ్రామంలో చెత్త సేకరణ కార్యక్రమం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారా? లేదా అని అక్కడ గల గృహిణులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో చెత్త సేకరణ కార్యక్రమం సక్రమంగా నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు చెప్పడంతో సీఈవో నారాయణమూర్తి తన సంతృప్తిని వ్యక్తం చేశారు.పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా వీధుల్లో ఎక్కడా కూడా చెత్త అనేదే కనిపించకుండా చర్యలు తీసుకోవాలని పంచాయత కార్యదర్శి కొండారావును సీఈవో నారాయణమూర్తి ఆదేశించారు. తర్వాత ఆయన గ్రామంలో గల గ్రామీణ తాగు నీటి సరఫరా రక్షిత మంచినీటి పథకం ట్యాంకును పరిశీలించారు. జల జీవన్ మిషన్ పథకం కార్యక్రమంలో భాగంగా ఎప్పటికప్పుడు మంచినీటి ట్యాంకును పరిశుభ్రం చేయడంతో పాటు క్లోరినేషన్ చేసిన మీదట గ్రామీణ వాసులకు నిత్యం పరిశుద్ధ తాగునీటిని సరఫరా చేయాలని మండల పరిషత్ అధికారులు సహా సచివాలయ సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్సీ) సందర్శించిన ఆయన అక్కడ గల వైద్య సిబ్బందిని కలిసి ఆసుపత్రిలో ఓపి నమోదు శాతం సహా ఆసుపత్రిలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పి హెచ్ సి లో ప్రధానంగా ఆపరేషన్ టేబుల్ కొరత వలన డెలివరీ సమయంలో శస్త్ర చికిత్సలు చేయడానికి ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయాన్ని ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ స్వరాజ్యం సీఈఓ నారాయణమూర్తి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆయన పంచాయతీకి వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులతో పీహెచ్ లో ఆపరేషన్ టేబుల్ కొనుగోలు చేయాలని మండల పరిషత్ రవికుమార్ వర్మను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలు, సచివాల సిబ్బంది సహా ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలను.. ముట్టుకోవద్దు : రూరల్ సీఐ రేవతమ్మ

గొలుగొండ జులై 12, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంతాల్లో యువత నిషేధిత కార్యక్రమాలపై ఆసక్తి చూపి భవిష్యత్తుని నాశనం చేసుకుంటున్నారని నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ అన్నారు. నర్సీపట్నం డి.ఎస్. పి పి శ్రీనివాసరావు ఆదేశాలతో మత్తు పదార్థాల రవాణా, వినియోగంపై రావణాపల్లి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాకు ఏజెన్సీ ముఖద్వారం గా ఉన్న గ్రామాల యువకులు వ్యసనాలకు బానిసలై భవిష్యత్తును తాకట్టు పెట్టి మరి గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని అన్నారు. దీనివల్ల భవిష్యత్తుతోపాటు కుటుంబం కూడా వీధులు పడుతుందని గమనించాలన్నారు. ప్రస్తుత రోజుల్లో భవిష్యత్తుకు బాటలు వేసే ఎన్నో అవకాశాలు ఉన్నాయని ఏదో రంగంలో ఎంచుకొని అందుకు అనుకూలంగా పాటుపడాలన్నారు. ప్రధానంగా ఏటిగైరంపేట, రావణాపల్లి, పాకలపాడు, పుత్తడి గైరంపేట కొత్తపట్నం, గబ్బాడ తో పాటు పరిసర గ్రామాల యువత గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా వాళ్ళ తల్లిదండ్రులు ఆలోచన చేసి అక్రమ మార్గాలకు స్వస్తి పలికేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగ నివారణ, వాటి దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ యొక్క ఉపయోగాలు, రిజిస్ట్రేషన్ మరియు డౌన్లోడ్ విధానం గురించి తెలియజేశారు. ప్రజల భాగస్వామ్యంతో మాదకద్రవ్యాలు నిర్మూలన సాధ్యమని అన్నారు. కార్యక్రమంలో ఎస్ ఐ పి రామారావు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువత గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తరంగలపాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు..

ఎలమంచిలి, జూలై 12, ప్రభాతవార్త



మండలం తురంగల పాలెం గ్రామంలో సుపరి పాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని జిల్లా ఉపాధ్యక్షులు కొలుకులూరు విజయరామరాజు, మండల పార్టీ అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలంలో ప్రజలకు అందించిన కార్యక్రమాలను, తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాలను ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి గుప్తా, యూనిట్ ఇంచార్జ్ దాడి లోకేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బాబురావు, భూతి ఇంచార్జ్ కరణం ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.





మండలంలోని అమలాపురం సచివాలయం పరిధిలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు గ్రామానికి వచ్చిన ఆమెకు హారతులు పడుతున్న మహిళలు, సుపరిపాలన అభివృద్ధి కరపత్రాలు అందజేస్తున్న దృశ్యాలు.. (నక్కపల్లి, ప్రభాతవార్త)

## స్నానానికి నదిలోకి దిగిన వ్యక్తి మృతి

రాంబిల్లి, జులై 12, ప్రభాతవార్త



రాంబిల్లి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన పసుల సూరిబాబు (50) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు శారదా నదిలో మునిగి మరణించాడు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కొత్తూరు గ్రామంలో నివాసం ఉంటున్న సూరిబాబు అనే వ్యక్తి ఈరోజు ఉదయం 9 గంటల సమయంలో స్నానానికి అని శారదా నదిలోనికి వెళ్లి ప్రమాదవశాత్తు మునిగి పోయాడు, ఆ సమయంలో గ్రామంలో ఉన్న కొంతమంది నది ఒడ్డున బట్టలు ఉతుకుతున్నారు, మునిగిపోతున్న వ్యక్తిని గమనించి బయటకు తీయగా అప్పటికే మరణించినాడు, ఈ విషయం గ్రామంలో ఉన్న మృతిని భార్య పసుల సుధాకు చెప్పగా హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని చనిపోయిన వ్యక్తి తన భర్త అని గుర్తించింది, మృతుడి భార్య తన భర్త మృతి పై ఎటువంటి అనుమానాలు లేవని ప్రమాదవశాత్తు మునిగి చనిపోయాడని తెలుపగా ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది, వెంటనే పోలీసులు స్పందించి కేసు నమోదు చేయడం జరిగింది, చనిపోయిన వ్యక్తి అచ్యుతాపురం ఎన్‌హెచ్‌విఎస్ కంపెనీలో సెక్యూరిటీ సూపర్వైజర్‌గా పని చేస్తున్నాడని ఎస్సై డి.నాగేంద్ర తెలిపారు.

## బకాయి పడ్డ ఉపాధి కూలీల డబ్బులు తక్షణమే చెల్లించాలి

### ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్

చింతపల్లి, జూలై 12, ప్రభాతవార్త



ఉపాధి కూలీలకు చెల్లించాల్సిన బకాయి డబ్బులను వెంటనే చెల్లించాలని గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని లోతు గడ్డ పంచాయతీ, తూర్తుంపాడు గ్రామాన్ని ఆయన సందర్శించి, గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా గ్రామ స్తులు చిరంజీవితో మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేసి నాలుగు నెలలు గడుస్తున్నా, ఏ ఒక్కరికి ఉపాధి హామీ డబ్బులు రాలేదని వాపోయారన్నారు. ఒక్కొక్కరికి ఎనిమిది వారాల ఉపాధి కూలీల డబ్బులు రావాలని వారు తెలిపారు అన్నారు. పనిచేసిన కూలీలకు చట్ట ప్రకారం 15 రోజుల్లోగా కూలీ డబ్బులు చెల్లించాలని, కానీ నెలలు గడుస్తున్నప్పటికీ కూలీలకు డబ్బులు సకాలంలో చెల్లించక పోవడం వలన ఉపాధి హామీ పనులు చేయడానికి ప్రజలు ముందుకు రావడం లేదని అన్నారు. ఆనాటి యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం తెస్తే నేటి బిజెపి కూటమి ప్రభుత్వం ఆ పథకాన్ని నేరుగా చెయ్ కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందని అన్నారు. ఉపాధి హామీ కూలీలకు రావలసిన బకాయి సొమ్మును వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ఉపాధి కూలీలతో ఉద్యమాలు చేయడం తప్పదని అన్నారు. ఉపాధి కూలీలకు ఒకరోజు కూలి 600 రూపాయలు చేయాలని 200 రోజులు పని దినాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే పని చేసే ప్రదేశంలో మెడికల్ కిట్ మరియు కూలీలు సేదతీరడానికి టెంటు ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధి కూలీలకు గుణపాలు పారలు ఇవ్వాలన్నారు ఉపాధి కూలీల సొమ్ము చింతపల్లి మండలం లో కోటి రూపాయల పైగా ఉండవచ్చునని ఇప్పటికైనా సకాలంలో చెల్లించకపోతే ఉద్యమాలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు మజ్జి రాంబాబు, ఉపాధి కూలీలు కొర్రరాజేంద్ర, గమ్మెలు సన్యాసిరావు, పాంగి భాస్కరరావు, కొర్ర సూరిబాబు, కొర్ర నాగేంద్ర పాల్గొన్నారు.

## బస్సు.. బైక్ డీ.. ముగ్గురుకి తీవ్రగాయాలు

రాజవొమ్మంగి, జూలై 12, ప్రభాత వార్త

వట్టిగడ్డ గ్రామ శివారు ఎర్రంపాడు జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై శనివారం ఉదయం రంపచోడవరం నుండి పాడేరు వెళుతున్న ఆర్టిసి బస్సును రాజవొమ్మంగి నుండి వట్టిగడ్డ వైపు ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న దాకరాయి గ్రామానికి చెందిన మర్రి అచ్చిబాబు (25)సం.కొర్రా లోవరాజు (20)సం పాంగి సూరిబాబు (19) సం.తీవ్రగాయాలు కావడంతో రాజవొమ్మంగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ముగ్గురు ద్విచక్ర వాహనంపై దాకరాయి నుండి వట్టిగడ్డకి వెళ్తుండగా ఎర్రంపాడు జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సుఎదురుగా రావడంతో ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు వైద్య సిబ్బంది ప్రాథమిక వైద్యం అందించి మెరుగైన వైద్యం కోసం నర్సీపట్నంకు తరలించారు.

## యాదవ్ వీధిలో సుపరిపాలనలో తొలిఅడుగు

### అందరికి సంక్షేమ పథకాలు అందుతాయి : మాజీమంత్రి మణికుమారి, టూరిజం డైరెక్టర్ రమేష్ నాయుడు



పాడేరు, జూలై 12, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రినారా లోకేష్ బాబు ఆదేశానుసారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఏపీ టూరిజం డైరెక్టర్ కిల్లు వెంకట రమేష్ నాయుడు ఆధ్వర్యంలో పాడేరు యాదవ్ వీధిలో 11వ రోజు సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రిమణికుమారి, టూరిజం డైరెక్టర్ రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది పాలనలోనే రాష్ట్రంలో ఎన్నో కంపెనీలు తీసుకురావడం జరిగిందన్నారు. రాష్ట్రమంతా గుంతలు లేని రోడ్లు, నిరుద్యోగులకు డీఎస్సీ ప్రకటించి 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తకి శ్రీకారం చుట్టిందన్నారు. ఉచిత గ్యాస్, తల్లికి వందనం, సబ్సిడీ విద్యుత్,204 అన్న క్యాంటీన్లు, సూపర్ సిక్స్ లో ఒకొకటి అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కోడా వెంకట సురేష్ కుమార్, బూత్ కమిటీ వియ్యపు శ్రీను,వియ్యపు వెంకట్, ఏడుకొండలు,హరి,భూషణ్, కాశీ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## 14న శాకాంబరి దేవిగా దర్శనమై ఇవ్వనున్న శ్రీ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు

పాడేరు,జూలై12, ప్రభాతవార్త



శాకాంబరి దేవిగా దర్శనమై ఇవ్వనున్న శ్రీ చక్ర అధిష్టాన దేవత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు. సకల అష్టైశ్వర్యాలు సాధించే ఆదిశక్తి శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి శాకాంబరదేవి అలంకరణ మహోత్సవము అత్యంత వైభవంగా ఈ నెల14 వ తేదీ (సోమవారం) గిరి కైలాస క్షేత్రంలో నిర్వహించనున్నారు. తూర్పు కనుమల్లో ఎత్తైన గిరిలో మధ్య వెలిసిన శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి దేవాలయ సన్నిధిలో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారు శక్తివంతమైన దేవత మూర్తిగా భక్తుల నుంచి నీరాజనాలందుకుంటున్నారు. ఆషాడ మాసంలో భక్తులు అమ్మవారిని సాకాంబర దేవిగా వివిధ రకములైన కూరగాయలతో, పండ్లత అలంకరించుకుని తనివి తీర దర్శిస్తారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి వివిధ ప్రాంతాల నుంచి విశేషమైన భక్త జనావళి శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయానికి తరలివస్తారు. స్వామివారికి అభిషేకం విశేషాలంకరణ, సకల దేవతామూర్తులకు వివిధ రకములైన కూరగాయలు పండ్లతో అలంకరణ జరుగుతుందని ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాసనం నాయుడు, ఆలయ ప్రధాన అర్చకులు రామ పంతులుగారు ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం తెలిపారు. అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కండి

### పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెంకటరమణ -మండల సమితి నూతన కార్యదర్శిగా నాలుగవసారి ఎన్నికైన పేట్ల పోతురాజు




చింతపల్లి జూలై 12 ప్రభాతవార్త

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలని సిపిఐ పార్టీ శ్రేణులకు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ దిశ నిర్దేశం చేశారు. ఆ పార్టీ 23వ మండల మహాసభ స్థానిక గిరిజన ఉద్యోగ భవన్‌లో ఆ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలేపల్లి వెంకటరమణ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణల ఆధ్వర్యంలో 17 మందితో మండల సమితిని ఏర్పాటు చేశారు. వీరిలో పేట్ల పోతురాజు ను నాలుగోసారి మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనతోపాటు సహాయ కార్యదర్శులుగా పోత్తూరు చిన్నారావు, ఎర్రబొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సెగ్గే సత్తిబాబులు, మిగిలినవారు సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు. ముందుగా మండల కార్యదర్శిగా నాలుగవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన పేట్ల పోతురాజును వారి కార్యవర్గాన్ని అభినందించారు. వారు మాట్లాడుతూ మన్య ప్రాంతంలో పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. మన్య ప్రాంతంలో సిపిఐ పార్టీకి నేటికీ ఆదరణ తగ్గలేదన్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై ప్రతిక్షణం సిపిఐ పార్టీ పోరాటం చేస్తుందన్నారు. పార్టీ ఉద్యమాల వలననే ఈ ప్రాంతంలో చాలామందికి భూమిని కల్పించడంతోపాటు గ్రామాల ఏర్పాటుకు సిపిఐ పార్టీ కృషి చేసిందని ఆయన గుర్తు చేశారు. ఆ పార్టీ ఎర్రబొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సెగ్గే సత్తిబాబు, పోత్తూరు చిన్నారావు, షేక్ రెహ్మాన్ (బుజ్జి) గంజారి రమణ, గెమ్మెల కుజ్జన్న, బాలన్న, సేందేరి రాంబాబు, గొల్లోరి కామేశ్వరరావు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## ప్రకృతి వ్యవసాయ శిక్షణ కోసం మేఘాలయ మహిళా రైతుల బృందం పాడేరు సందర్శన

పాడేరు,జూలై12, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతు సాధికార సంస్థ, మేఘాలయ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఏంఎస్‌ఆర్ ఎల్‌ఎస్, రాష్ట్ర గిరిజన రైతు సంస్థ యం నిట్టపుట్టు కలిసి గత మూడు సంవత్సరాలుగా మేఘాలయ రాష్ట్రంలోని వివిధ గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని విజయవంతంగా అమలు చేస్తూ వస్తున్నాయి. ఈ సహకార కార్యక్రమం ద్వారా ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం పెంచుతూ, మేఘాలయలోని రైతులకు శిక్షణ కల్పించడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో భాగంగా మేఘాలయ రాష్ట్రానికి చెందిన 30 మంది గిరిజన మహిళా రైతులు పది రోజుల శిక్షణ కార్యక్రమం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రాంతానికి వచ్చారు. ఈ శిక్షణ యాత్రలో భాగంగా, జూలై 12న బిర్మిశాల గ్రామం, గుర్రంపనుకు గ్రామాలను మేఘాలయ రైతులు సందర్శించారు. అక్కడి ప్రకృతి విధానంలో సాగు చేస్తున్న వరి పంట, అలాగే ఏటీఎం మోడల్ క్షేత్రాలను వారు సమీక్షించారు. ఈ క్షేత్ర సందర్శన ద్వారా వారు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, నేల సంరక్షణ, తక్కువ ఖర్చుతో సాగు చేయగల నైపుణ్యాలు మరియు స్వయం సాధికారత దిశగా పలు అంశాలపై అవగాహన పొందారు. రైతు సాధికార సంస్థ రీజనల్ టీం, ఎం నిట్టపుట్టు మ్యాక్స్ సాంకేతిక మద్దతు బృందం, సైన్స్ అండ్ రీసెర్చ్ టీం, స్థానిక ప్రకృతి రైతులు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు. ఈ చర్యలు రాష్ట్రాల మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేయడమే కాకుండా, ప్రకృతి వ్యవసాయాన్ని జాతీయ స్థాయిలో విస్తరించే దిశగా మేల్కొలుపుగా నిలుస్తున్నాయనీ పాడేరు రైతు సాధికార సంస్థ పేర్కొంది.

## అంగన్వాడి, ఆశ, మిడ్ డే మిల్క్, వివోఏలపై రాజకీయ వేధింపులు ఆపాలి

పాడేరు,జూలై12, ప్రభాతవార్త:



అంగన్వాడి, ఆశ, మిడ్ డే మిల్క్, వివోఏ, లపై రాజకీయ వేధింపులు చేస్తే సహించేది లేదని. సిఐటియు అల్లూరు జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ పాడేరులో అన్నారు. సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశం పాడేరు సిఐటియు కార్యాలయంలో జరిగింది. చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో స్కీం వర్కర్లైన. అంగన్వాడి. ఆశ, సిహెచ్ డబ్ల్యు,మధ్యాహ్న భోజనం, కార్మికులు. వెలుగు వివోఏలకు స్థానికంగా పనిచేసే గ్రామాలలో కింద స్థాయి రాజకీయ పార్టీ నాయకులు వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నో సంవత్సరాలుగా ఆ వృత్తినే నమ్ముకున్న కార్మికులు చలి చాలని జీతభత్యాల కోసం ప్రభుత్వాలు మారినప్పుడల్లా పోరాటం చేస్తుంటే ఆ పోరాటం చాలదన్నట్టు క్రింద స్థాయిలో రాజకీయ నాయకుల వేధింపులు మరోవైపు భరించవలసి వస్తుందని ఆరోపించారు. అంగన్వాడీలు ఫీడింగ్ సరిగా ఇవ్వలేదని. ఆశ వర్కర్లు సరిగా డ్యూటీ చేయలేదని. మధ్యాహ్నం భోజనం కార్మికులు మెనూ అమలు చేయలేదని మా పిల్లలు చదవలేదని ఇటువంటి ఆరోపణలతో ఇబ్బందులు గురి చేస్తున్నారని సంబంధిత అధికారులు స్పందించి తిప్పి కొట్టవలసిన బాధ్యత అధికారుల పైన ఉందని, లేనిపక్షంలో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి. లింగేరి సుందర్ రావు. జి సత్యనారాయణ. జిల్లా ఉపాధ్యక్షులు. జీనబంధు. శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజులు శరభవరంలో మొబైల్ ఆధార్ క్యాంపు..

### ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు



రాజవొమ్మంగి, జూలై 12, ప్రభాతవార్త

శరభవరం గ్రామ సచివాలయం నందు ఈనెల 14, 15, 16 తేదీల్లో మొబైల్ ఆధార్ సెంటర్ నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. ఆధార్ ఆపరేటర్ - సి.హెచ్.రమేష్ బాబు 9493962002 ను సంప్రదించవచ్చునని అన్నారు. -ప్రతి గురువారం, శుక్రవారం, శనివారం జడ్డంగి గ్రామ సచివాలయం నందు ఆధార్ క్యాంపు కొనసాగుతుందని ఎంపిడిఓ వెల్లడించారు. ఆధార్ లో పేర్లు, చిరునామా, ఫోన్ నెంబర్ లింకు, ఆధార్ అప్ డేట్ కూడా చేయడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరికి ఆధార్ అవసరమని అన్నారు.


## బైకును ఢీకొన్న లారీ బాలుడు మృతి

రాంబిల్లి, జూలై 12, ప్రభాతవార్త

రాంబిల్లి మండలం ఎన్ఏఓబి కాలనీకి చెందిన గుడాల జీవన్ కుమార్, భార్య కాశీరత్నం, కుమారుడు చార్విక్ ముగ్గురు కలిసి శుక్రవారం బైక్ పై విశాఖపట్నం వెళ్తుండగా వెంకటాపురం జంక్షన్ వద్ద %ూ 04ఖ% 3589 నెంబరు గల లారీ వెనకనుంచి అతివేగంతో నిర్లక్ష్యంగా వచ్చి ఢీకొట్టడంతో ముగ్గురు చెల్లాచెదురుగా పడిపోయారు, బాలుడికి తలపై బలమైన గాయం తగలడంతో హుటా హుటిన అంబులెన్స్ లో అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించారు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విశాఖపట్నం కేజీహెచ్ కు పంపించారు, అదే రోజు సాయంత్రం 6:30 గంటల సమయంలో బాలుడు చార్విక్ చనిపోయాడు, మృతుడి తల్లికి రెండు కాళ్లకు తీవ్రమైన గాయాలు మరియు తలపై బలమైన గాయం కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది, మృతుడి తండ్రికి చిన్నపాటి గాయాలు కావడంతో బ్రతికి బయటపడ్డాడు, జీవన్ కుమార్ శనివారం పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ సిహెచ్.నర్సింగరావు అన్నారు.

## నిర్మాణ కార్మికుల కోసం ఉచిత ఆరోగ్య శిబిరం : భీమిలి ఎమ్మెల్యే గంటా

విశాఖపట్నం, జూలై 12 ప్రభాతవార్త



నగరంలోని నిర్మాణ కార్మికుల కోసం నిర్వహిం చిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని భీమునిపట్నం ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు శనివారం ఎండాడలో ప్రారంభించారు. ఈ శిబిరాన్ని కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం చాప్టర్, గీతం ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "నిర్మాణ రంగానికి బలంగా నిలిచే కార్మికుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమం అభినందనీయం. శారీరకంగా కష్టపడే ఈ వర్గానికి ఆరోగ్య పరిరక్షణ ఎంతో అవసరం. అందుకు ప్రతి ఒక్కరూ చేతులు కలపాలి" అన్నారు. ఈ ఆరోగ్య శిబిరంలో విశాఖపట్నంలోని వివిధ నిర్మాణ ప్రాజెక్టుల్లో పనిచేస్తున్న 550 మందికి పైగా కార్మికులు పాల్గొన్నారు. వారికి ఉచిత వైద్య పరీక్షలు, రోగ నిర్ధారణ సేవలు, ఆరోగ్య సలహాలు అందించడంతో పాటు, బీపీ, షుగర్, కంటి, దంత పరీక్షలు నిర్వహించబడినట్లు జిఐఎంఎస్ వైద్య నిపుణులు తెలిపారు. జీవనశైలి వ్యాధులు, వృత్తిపరమైన ఆరోగ్య సమస్యలపై నిపుణులు మార్గదర్శనం చేశారు. శిబిరానికి హాజరైన ప్రతి కార్మికుడికి ఉచిత మందులు, ఫలహారాలు కూడా పంపిణీ చేశారు. క్రెడాయ్ కార్యనిర్వాహక సభ్యులు మాట్లాడుతూ "ఈ కార్యక్రమం మా సామాజిక బాధ్యతలో భాగంగా జరిగింది. పరిశ్రమ అభివృద్ధికి కార్మికుల కృషి మాధుర్యంగా నిలుస్తోంది. కేవలం ఉపాధి కల్పించడమే కాకుండా, వారి ఆరోగ్య రక్షణ కూడా మా బాధ్యత" అన్నారు. క్రెడాయ్ యువజన మహిళా విభాగాల ప్రతినిధులు మాట్లాడుతూ "ఇది ప్రారంభం మాత్రమే. భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం" అని వివరించారు. ఈ ఆరోగ్య శిబిరంలో పాల్గొన్న నిర్మాణ కార్మికులు, అందించిన సేవలకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వీడిన మిస్టరీ..!

### ముగ్గురు వ్యక్తుల మధ్య తోపులాటే వ్యక్తి మృతికి కారణం -దర్యాప్తులో తేల్చిన పోలీసులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



టూ టౌన్ పిఎస్ పరిధిలో జరిగిన ఓ వ్యక్తి అనుమానాస్పద మృతి విషయంలో నెలకొన్న మిస్టరీని పోలీసులు ఛేదించారు.. పెట్రోల్ కోసం ముగ్గురు వ్యక్తుల మధ్య జరిగిన తోపులాటే వ్యక్తి మృతికి కారణం అని దర్యాప్తులో తేల్చారు. అయితే పథకం ప్రకారమే ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి ఉంటారని మృతుడి సోదరి, కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేసి పూర్తిస్థాయి విచారణ చేయమని కోరగా, సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు డీపీసీ-1 అజిత వేజెండ్ల పర్యవేక్షణలో ఈస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ కె.లక్ష్మణమూర్తి నేతృత్వంలో టూటౌన్ సీఐ వీవీసీఎం ఎర్రం నాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడంతో మిస్టరీ వీడింది. వివరాల్లోకి వెళితే ఈ నెల 5వ తేదీ రాత్రి కొబ్బరితోటకు చెందిన గంట్యాడ కనకరాజు (41) తన బండి ఆగిపోయిందని, పెట్రోలు అయిపోయిందని గీత్ సంగీత్ జంక్షన్ లో ఒక టిఫిన్ బండి వద్ద టిఫిన్ చేస్తున్న పుక్కల శశికుమార్, నవీన్ రాజులను పెట్రోలు ఇమ్మని బలవంతం చేశారు. వారు కుదరదని చెప్పినా వారి బండిలో పెట్రోలు తీసేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో నిందితులు ఇద్దరు కనకరాజుని నిలువరించేందుకు ప్రయత్నించారు. ఆ సమయంలో వారి మధ్య తోపులాట జరగడంతో కనకరాజు మద్యం మత్తులో ఉండటంతో వెనుకకు తూలిపడ్డాడు. దీంతో తలవెనుక తీవ్రగాయం కావటంతో నిందితులు 108కి ఫోన్ చేసి కనకరాజును కేజీహెచ్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కనకరాజు 6వ తేదీ ఉదయం మరణించాడు. విషయాన్ని మృతుడు కనకరాజు అక్కకు తెలియజేయడంతో కనకరాజు మృతి పట్ల అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో అనుకోకుండా జరిగిన తోపులాటలో కనకరాజు తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతూ మరణించడంతో బీఎన్ఎస్ 105 కింద కేసు నమోదు చేసి నిందితులిద్దరిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్టు టూటౌన్ సీఐ వీవీసీఎం ఎర్రం నాయుడు శనివారం తెలిపారు.

## గాజువాకలో సందడి చేసిన సినీ నటి సురభి

గాజువాక,జులై 12,ప్రభాతవార్త:



ప్రముఖ సినీ నటి సురభి గాజువాకలో సందడి చేసారు. శనివారం గాజువాక చినగంట్యాడలో ఏర్పాటు చేసిన గ్రీన్ ట్రెండ్స్ సెలూన్ ప్రారంభోత్సవానికి సినీ నటి సురభి వస్తున్నారని తెలిసి ఆమె అభిమానులు అక్కడకు చేరుకున్నారు. ఆమె అభిమానుల కోలాహలంతో ఆ ప్రాంతం సందడిగా మారింది. ముందుగా సెలూన్ ప్రారంభించారు. అనంతరం అక్కడ కస్టమర్లకు ఉన్న సేవలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత బయటకు వచ్చి అభిమానులను పలకరించారు. కొంతమందితో సెల్ఫీలు దిగారు. గాజువాక చినగంట్యాడలో హనూస్ ఫిలిం ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'గ్రీన్ ట్రెండ్స్ సెలూన్' ను ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ పురుషులు, మహిళల ఆదరణ పొందుతున్న సెలూన్ ఇదన్నారు. ఈ ప్రాంతీయుల ఆదరణ పొందాలని అభిలషించారు. ప్రాంఛైజీ ప్రతినిధులు బూరాడపతి దివ్య, బాసిరెడ్డి దివ్యా రెడ్డి, అల్లు నీలవేణి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈ బ్రాండ్ కు ఎంతో పేరుందన్నారు. వినియోగదారుల అభిరుచులను దృష్టిలో పెట్టుకొని సేవలు అందిస్తామన్నారు. కూర్మన్నపాలెంలో మరో సెలూన్ కూడా ప్రారంభించామన్నారు. ఈ రెండు ప్రాంతాలలో ఉన్న ఈ సెలూన్లను ఆదరించాలని కోరారు.

## ఆర్ఎంపీల సమస్యల పరిష్కారానికి కృషి

గాజువాక,జులై12,ప్రభాతవార్త



ఆర్ఎంపీ వైదుల సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తానని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ హామీ ఇవ్వడంపై సంఘ సభ్యులు హర్షం వక్తం చేసారు. గాజువాక పారా మెడిక్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఆటోనగర్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో సంఘ అధ్యక్షులు ప్రభాకర్ రావు మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల వృత్తి భద్రత, శిక్షణలపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వడంపై సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో ఆర్ ఎం పీ వైద్యుల సేవలు మరింత విస్తృతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సంఘ కార్యదర్శి తంగుడు రామారావు, కోశాధికారి ఎస్. వరప్రసాద్, సీపాల గోవిందరావు, ఒమ్మి శంకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాపహోమ్ రజతోత్సవ వేడుకలు

### పాపహోమ్ కమిటీ, విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగాలి - నగర పోలీస్ కమిషనర్

విశాఖపట్నం, జూలై 12, ప్రభాతవార్త




పోలీస్ రిజర్వ్ బ్యారెక్స్‌లో గల పబ్లిక్ అండ్ పోలీస్ అసోసియేషన్ ఫర్ స్ట్రీట్ చిల్డ్రన్ (పాప హోమ్) ప్రాంగణం లో పాపాహోమ్ 25వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని విశాఖ నగర పోలీస్ కమిషనర్ పాపా హోమ్ చైర్మన్ శంఖబ్రత బాగ్చీ, పాపహోమ్ వ్యవస్థాపకులు కోడే దుర్గాప్రసాద్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన శంఖ బ్రత బాగ్జీ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ పాపహోమ్ కమిటీ, విద్యార్థులు ఒక ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు వెళ్లాలన్నారు. అప్పుడు ఉజ్వలమైన భవిష్యత్తు లభిస్తుందని తెలిపారు. పాపహోమ్‌లో ఆశ్రయం పొందుతున్న విద్యార్థిని విద్యార్థులు బాగా చదువుకుని ప్రయోజకులై అత్యున్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. పాప హోమ్ వ్యవస్థాపకులు కోడె దుర్గాప్రసాద్ మాట్లాడుతూ వివిధ కారణాల చేత నిరాధారణకు గురైన బాల బాలికలను చేరదీసి వారిని బాగు చేస్తే మంచి భవిష్యత్తు కలిగి చక్కగా జీవిస్తారని తద్వారా స్థిరపడతారని తెలిపారు. 25 సంవత్సరాలుగా చక్కని ఆశయాలతో పాపహోమ్ అభివృద్ధికి పాటుపడిన కమిటీ సభ్యులకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ అజిత డిప్యూటీ కమిషనర్ పోలీస్ లా అండ్ ఆర్డర్, సిడబ్ల్యుసి చైర్పర్సన్ ఎం ఆర్ ఎల్ రాధ పాప హోం ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న తీరును ప్రశంసించి అభినందించారు. డాక్టర్ అస్లాం ఆరిఫ్, రాజగోపాల రాజు, తదితరులు పాల్గొని ప్రసంగించి ప్రశంసల వర్షం కురిపించారు. పాపహోమ్ అధ్యక్షులు డి సూర్య ప్రకాశ రావు సభాధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పి వెంకటేశ్వరరావు, కార్యదర్శి ప్రకాశరావు, కోశాధికారి రమేష్ చంద్ జైన్, పాపహోమ్ మీడియా ఇంచార్జ్ ఎంవి రాజశేఖర్, సభ్యులు, కార్యవర్గ సభ్యులు, పాప హోమ్ బాలబాలికలు వారి తల్లిదండ్రులు, నగరానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. పాప హోం బాలబాలికలు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక అంశాలు అందరినీ అలరించాయి.

## అనాధులకు ఆసరాగా పెందుర్తి పోలీసులు

### ఒంటరి వృద్ధురాలిని ఆశ్రమంలో చేర్పించిన వైనం -పోలీసులకు కృషికి ప్రశంసలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఆపదలో ఉన్న వృద్ధులు, అనాధులకు పెందుర్తి పోలీసులు బాసటగా నిలుస్తున్నారు. ఒంటరిగా ఉన్న ఓ వృద్ధురాలిని ఆశ్రమంలో చేర్పించి మరోసారి పెందుర్తి పోలీసులు తమ సేవా తత్పరతను చాటుకొన్నారు. తాటి చెట్లపాలెం ప్రాంతానికి చెందిన రత్నాల సునీత అనే మహిళ పెందుర్తి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి, ఒక వృద్ధ మహిళ సహుకారి శకుంతల (61) గురించి విజ్ఞప్తి చేసారు. శకుంతల ఒంటరిగా అద్దె ఇంటిలో ఉంటూ, శ్రేయోభిలాషులు లేక, దినచర్య నిర్వహణకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు సిఐ సతీష్ కుమార్ ఈ అంశాన్ని సామాజిక దృక్కోణంతో పరిశీలించి వృద్ధురాలిని లయోలా వృద్ధాశ్రమంలో చేర్పించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసారు. ఆశ్రమ నిర్వాహకులు కూడా స్పందించి, శకుంతలని ఆదరించేందుకు అంగీకరించారు. దీంతో పెందుర్తి పోలీసులకు ప్రశంసలు వెల్లువెత్తాయి.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## ప్రజా దర్బార్‌లో వెంటనే సమస్యలు పరిష్కారం : ఎమ్మెల్యే జగదేశ్వరి



కురుపాం, జులై12, ప్రభాతవార్త

ప్రజా సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్య క్రమం నిర్వహించారు. నియోజక వర్గంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు వచ్చి మంచినీటి, రోడ్డు సౌకర్యం సమస్యలు తెలుపుతూ వినతి పత్రాలు అందజేశారు. సమస్యలు విన్న ఎమ్మెల్యే సమస్యల గురించి సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్యలు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఏఎంసి చైర్పర్సన్ కద్రక కళావతి, తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్,కలిశెట్టి కొండయ్య, పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన



గరివిడి జూలై,12 ప్రభాతవార్త

మండలంలోని రేగటి అగ్రహారం పంచాయతీ నీలాద్రపురంలో చీపురుపల్లి డివిజన్ ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ పి.వెంకటలక్ష్మి రైతులకు వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. వరి, మొక్కజొన్న కూరగాయలు పంట లకు వచ్చే చీడపురుగుల నివారణ కుపలు సూచనలు చేశారు. రైతులతో పలు పత్ర ద్రావణం తయారు చేయించారు. ఐసిఆర్పి చీడి రామకృష్ణ, లీడ్ ఫార్మర్స్ రైతులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల కొరకు నెలరోజులు ఆంక్షలు : డి.ఎస్.పి.ఎస్ రాఘవులు

చీపురుపల్లి, జూలై 12, ప్రభాతవార్త



జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈనెల 11 నుండి వచ్చే నెల 10వ తేదీ రాత్రి పది గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని డీఎస్పీ వివరించారు.. చట్టం-1861లోని సెక్షన్ 30 ప్రకారం, 11.07.2025 రాత్రి 10.00 గంటల నుండి 10.08.2025 రాత్రి 10.00 గంటల వరకు ఒక నెల రోజుల పాటు చీపురుపల్లి సబ్-డివిజన్‌లో ఊరేగింపులు లేదా బహిరంగ సభలు, ర్యాలీలు, ధర్నాలు మొదలైనవాటిని పరిమితం చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తున్నాను అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ప్రశాంతత దృష్ట్యా, వివిధ రాజకీయ పార్టీలు,సమూహాలు,సంస్థలు ఊరేగింపులు, సమావేశాలు, ధర్నాలు, బంద్ పిలుపులు, రోడ్లపై, రోడ్డు పక్కన గుమిగూడటం, రోడ్ షోలు నిర్వహించే అవకాశం ఉన్నందున ఆంక్షలు అమల్లో ఉంటాయన్నారు. శాంతిభద్రతలు ప్రజల ప్రశాంతత దృష్ట్యా, ఊరేగింపులు, బహిరంగ సభలు, ర్యాలీలు మరియు ధర్నాలు మొదలైనవాటికి చీపురుపల్లి సబ్-డివిజనల్ పోలీస్ అధికారి నుండి ముందస్తు అనుమతి లేకుండా నిషేధించబడ్డాయి అని ఆయన వివరించారు. ఉత్తర్వును ఉల్లంఘించిన వారు పోలీస్ చట్టం 1861లోని సెక్షన్లు 30, 31, వర్తించే ఇతర చట్టాల ప్రకారం ప్రాసిక్యూషన్‌కు బాధ్యులవుతారు పని డి.ఎస్.పి స్పష్టం చేశారు.

## విజిలెన్స్ అధికారులు అక్రమ కేసులు బనా ఇస్తున్నారు : ఎమ్మెల్యేకు వ్యాపారుల వినతి..



చీపురుపల్లి, జూలై 12, ప్రభాతవార్త

ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు అమ్మకాలు చేసుకుంటున్న తమ పైన విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులను జరిపి కేసులు నమోదు చేసి బయో ఆందోళనకు గురి చేస్తున్నారని చీపురుపల్లి పట్నానికి చెందిన పరువు వ్యాపారస్తులు ట్రేడర్స్ యజమానులు చీపురుపల్లి శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావుకు శనివారం నాడు ఫిర్యాదు చేశారు. విజిలెన్స్ అధికారులు దాడుల నుంచి తమను రక్షించాలంటూ మొరపెట్టుకున్నారు. తమ వ్యాపారంలో చిన్న చిన్న తప్పులు ఉన్నప్పటికీ సిక్స్ ఏ కేసులు నమోదు చేయడం ఆందోళన గురి కావాల్సి వస్తుందంటూ ఎమ్మెల్యే కుమ్మర పెట్టుకున్నారు. తమ సమస్యల పట్ల దృష్టి సారించి పరిష్కరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరారు. చీపురుపల్లి ఎరువులు విత్తన వ్యాపారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిందాల్ రైతుల సమస్యలు కలెక్టర్‌కు తెలుసా : ఎమ్మెల్సీ రఘురాజు



శృంగవరపుకోట, జూలై 12, ప్రభాతవార్త

జిందాల్ భూనిర్వాసితుల ఎదుర్కొంటున్న సమస్యలు విషయం అసలు కలెక్టర్‌కు పూర్తి స్థాయిలో తెలుసా లేదని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఆరోపించారు. శనివారం మండలంలోని బొడ్డవర ఎమ్మెల్సీ రఘురాజు నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 2007లో జిందాల్ సంస్థ బొడ్డవర ప్రాంతంలో పరిశ్రమ ఏర్పాటు చేస్తామని సుమారు 1166ఎకరాల భూములను రైతులు దగ్గర తీసుకుందని అప్పుడు చాలా హామీలు ఇచ్చిందని దీనిపై మేము రైతులకు మద్దతుగా పోరాటం సాగిస్తున్నామన్నారు. భూనిర్వాసితు లకు గతంలో ఇచ్చిన హామీలను పరిష్కారించాలని శాంతి యుతంగా నిరసనలు తెలియజేస్తుంటే పోలీసు బలగాలతో మమ్మల్ని అడ్డుకోవడం సరికాదన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించలేదని ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కారించేవరకు నిరసనలు చేస్తునే ఉంటామని ఆయన తెలిపారు. భూనిర్వాసితులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఇంచార్జ్‌పై విమర్శలు సరికాదు..



శృంగవరపుకోట, జూలై 12, ప్రభాతవార్త

ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్య నారాయణపై విమర్శలు సరికాదని ఎస్.కోట మండల పార్టీ నాయ కులు ఖండించారు. శనివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ అత్యవసర సమావేశం నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం కొంతమంది జనసైనికులు వబ్బిన్న ఇంచార్జ్ పదవినుండి తప్పించాలని నినాదాలు చేశారు...వారి ఆరోపణలు అవాస్తవని తెలిపారు. పార్టీ ఆదేశాలకు అనుగుణంగా సత్యనారాయణ పార్టీ అభివృద్ధి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారన్నారు. కూటమిలో భాగంగా ఉంటే పాటిస్తూనే పార్టీ కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలు ఏమైనా ఉంటే స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి వద్దకు తీసుకొని వెళ్లడం వంటి కార్యక్రమాలు చేయడం గమనించాలని హితవు పలికారు. పార్టీ నిర్ణయాలకు అందరూ కట్టుబడి పనిచేయాలని కోరారు. ఈసమావేశంలో టి.రవి, ఎం.కృష్ణ,దొగ్గ రమణ, పిల్లా రామదుర్గ,మల్లువలస శ్రీను,టి.రాము,వై. దేముడు,రవి,నాని, తదితరులు పాల్గొన్నారు.

## క్లౌడ్ సెంటర్‌గా సెంచూరియన్ తీర్చిదిద్దాం!

### ప్రపంచ ప్రఖ్యాత సంస్థలతో భాగస్వామ్యం-సెంచూరియన్ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డీఎన్ రావు

నెల్లిమర్ల, జూలై 12, ప్రభాతవార్త



సెంచూరియన్ విశ్వవిద్యాలయాన్ని క్లౌడ్ సెంటర్‌గా తీర్చిదిద్దామ ని ఆ సంస్థ ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి.ఎన్.రావు అన్నారు. శనివారం విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది నుంచి అన్ని విభాగాల్లో కృత్రిమ మేథ(ఏఐ) చేయనున్నామని చెప్పారు. ప్రస్తుతం సెంచూరియన్ ఒక క్లౌడ్ సెంటర్‌గా రూపొందించామన్నారు. దేశంలో అగ్రగామిగా ఉన్న 50 సంస్థలతో తాము ఎంఓయు కుదుర్చుకున్నామన్నారు. ఇతర విశ్వవిద్యా లయాలకు భిన్నంగా సెంచూరియన్ విశ్వవిద్యాలయం తయారు చేస్తున్నామన్నారు. ఇక్కడ రెండు సూపర్ పవర్ కంప్యూటర్లు ఉన్నాయన్నారు. ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్. రాజు మాట్లాడుతూ సెంచూరియన్‌ను ఒక స్కిల్ యూనివర్సిటీగా అభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, అడిషనల్ ఇన్చార్జి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## చవితికి సిద్ధమవుతున్న గణనాధుడు మట్టి విగ్రహాల తయారీకి ప్రాధాన్యత ఇస్తున్న తయారీ దారులు


లక్కవరపుకోట, జూలై 12, ప్రభాతవార్త

వచ్చే నెల 26న వినాయక చవితికి గణనాధుల ప్రతిమలు సిద్ధమవుతున్నాయి ముఖ్యంగా మారుతున్న వాతావరణం ప్రభుత్వాల ఆలోచన ధోరణి ద్వారా పర్యావరణ పరిరక్షణ అందరూ బాధ్యతగా ప్రజల ఆలోచించాల చేపడుతున్న కార్యక్రమాల్లో ఫలితంగా ప్రజల్లో రాను రాను పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యత పెరుగుతుందనే చెప్పాలి ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత పర్యావరణ కాలుష్యం తగ్గించే దిశగా పెంచడం వంటి వాటిలో ప్రజలు భాగస్వాములు అవుతున్నారు పండుగలో వాడే వస్తువులు పూజా సామాగ్రి దేవుని ప్రతిమలు సైతం వాతావరణ కాలుష్యతంగా ఉండాలని ధోరణిలో ప్రజలు ఉండటంవల్ల తయారీదారులు కూడా వాతావరణంకు హాని చేయని మట్టి జరుగుతో వస్తువులు తయారీకి శ్రీకారం చుట్టారు కోవలోనే ఎస్.కోట్ నియోజకవర్గంలో బొమ్మల తయారీకి పేరెన్నిక గల రంగారాయపురం గ్రామానికి చెందిన బొమ్మల తయారీదారులు వినాయక విగ్రహాలను పూర్తి మట్టితో గడ్డి ఇతర సహజ సిద్ధ వనరులతో తయారు చేసి అమ్మకానికి సిద్ధంగా ఉంచారు.

## విద్యార్థులకు విద్యతో పాటు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించాలి

### బీసీ సంక్షేమ శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సత్యనారాయణ

నెల్లిమర్ల, జూలై 12, ప్రభాతవార్త



విద్యార్థులకు విద్యతోపాటు కెరీర్ గైడెన్స్‌పై సమగ్రంగా అవగాహన కల్పించాలని బీసీ సంక్షేమ శాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్.సత్యనారాయణ సూచించారు. విజయనగరం జిల్లా పర్యటనలో భాగంగా ఆయన శనివారం నెల్లిమర్లలోని ఎంజెపి ఏపీ బిసి బాలురు (ఫిషర్ మెన్) గురుకుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ప్రిన్సిపల్ త్రినాథ్ రావుతోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కెరీర్ గైడెన్స్‌పై పలు ప్రశ్నలు వేశారు. బీసీ సంక్షేమ శాఖ జేడి చినబాబు, విజయనగరం అనకాపల్లి జిల్లాల జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులు జ్యోతిశ్రీ, శ్రీదేవి, జిల్లా బీసీ గురుకుల పాఠశాలలు కన్వీనర్ డాక్టర్ కేబిబి రావు, ఫిషర్మన్ గురుకులపాఠశాల ప్రిన్సిపాల్ త్రినాధరావు, ఎం జె పి బాలికల గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పి. శ్రీనివాస్, ఫిషర్మన్ పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## దేశం పార్టీ సీనియర్లు నాయకులకు నామినేట్ పదవుల్లో మంత్రి మార్క్



పాచిపెంట, జూలై 12, ప్రభాతవార్త

దేశం పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో పార్టీ బలోపేతానికి పనిచేసిన తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దశలవారీగా పాచిపెంట మండలం నాయకులకు మంత్రి సంధ్యా రాణి మార్కు పడింది అని చెప్పడంలో సందేహం లేదు. మండలంలో అధికా రం లేని సమయంలో పార్టీ కోసం శ్రమపడిన మండల కేంద్రానికి చెందిన పూసర్ల నర్సింగరావు, మాతుమూరు మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి అయిన ముఖి సూర్యనారాయణ అలాగే పాంచాలి సర్పంచ్ గూడెపు యుగంధర్ కొత్తవలసకి చెందిన మతల బలరాము అలాగే అదే గ్రామానికి చెందిన మాది రెడ్డి మజ్జే రావులకు గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి దశలో వారీగా వారికి నామినేటెడ్ పదవులు దాఖలపరిచిన ఘనత మంత్రి గుమ్మిడి సంధ్యారాణినీ పలువురు ప్రశంసిస్తున్నారు. మండలంలో తెలుగు దేశం పార్టీ బలోపేతానికి పనిచేసిన కార్యకర్తలకు నాయకులకు వారి శ్రమను గుర్తించి వారికి గుర్తింపు ఇవ్వ దానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు వెనకాడదని పలువురు దేశం పార్టీ సీనియర్ నాయకులు అంటున్నారు.

## నియోజకవర్గ స్థాయి వైసీపీ విష్ణు సాయిసమావేశాన్ని విజయవంతం



గుర్ల, జూలై 12 ప్రభాతవార్త

గరివిడిలో సోమవారం వి గ్రాండ్ ఫంక్షన్ హాల్లో నియోజకవర్గం స్థాయి విస్తృత సమావేశాన్ని విజయ వంతం చేయాలని గుర్ల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు మండల పార్టీ అధ్యక్షుడు పొట్నూరు సన్యాసినాయుడు పిలుపునిచ్చారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మోసాలను ప్రజలకు వివరించవలసి ఉందన్నారు. ఈవిషయమై శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షులు, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ దిశానిర్దేశం చేస్తారని చెప్పారు. సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీలు గుర్ల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ హెూదాలో ఉన్న నాయకులు, సోషల్ మీడియా సభ్యులు, అభిమానులు పాల్గొనాలని కోరారు.

## బాబు ష్యూరిటీ.. అబద్ధాలు గ్యారంటీ : టౌన్ ప్రెసిడెంట్

సాలూరు, జూలై 12 ప్రభాతవార్త



సాలూరు పట్టణ ఒకటి ఇంకా 29 వార్డులలో బాబు ష్యూరిటీ అబద్ధాలు గ్యారంటీ కార్యక్రమం వైసీపీ పట్టణ అధ్యక్షుడు వంగపండు అప్పలనాయుడు, మాజీ వైస్ చైర్మన్ గిరి రఘు ఆధ్వర్యంలో నిర్వహించారు. అందులో భాగంగా ఎన్నికల ముందు చంద్రబాబు సూపర్ 6 పథ కాలు హామీలు చేసిన మోసాల కరపత్రాలను ఇంటింటికి వెళ్లి పంచి పెట్టారు. అలాగే ఏడాది గడుస్తున్న కూటమి సర్కార్ ప్రజల పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టకుండా టీడీపీ అండ్ కో బ్యాచీ అభివృద్ధిపై దృష్టి పెడుతున్నారని వార్డు ప్రజలకు వివరించారు. వైసీపీ నాయకులు పిరిడి రామకృష్ణ, మజ్జి అప్పారావు, రౌతు అప్పారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు అండగా ఫ్యామిలీ ఫౌండేషన్ : మంత్రి

సాలూరు, జూలై 12, ప్రభాతవార్త



సాలూరు మండలం బాగువలసలో జిల్లా పర్షిత్ ఉన్నత పాఠశాల లో వీకే యూనివర్సిటీ ఫ్యామిలీ ఫౌండేషన్ వారు పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించగా మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు. శనివారం మంత్రి అక్కడికి చేరుకొనగా పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బంది విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. తల్లి తండ్రి లేని పేద విద్యార్థులకు ఫౌండేషన్ వారు అందించే 20 సైకిళ్లను సంధ్యారాణి చేతుల మీదుగా అందజేసారు. అలాగే పాఠశాలలో 80 శాతం మార్కు లు సాధించిన పేద విద్యార్థులకు ప్రతినెల వెయ్యి రూపాయలు వారి ఖాతాలో జమ చేస్తామని పౌండేషన్ వారు ప్రకటించారు. విద్యార్థులకు అండగా నిలచి చేయూత అందిస్తున్న ఫ్యామిలీ ఫౌండేషన్ సంస్థను మంత్రి సంధ్యారాణి అభినందించారు. మండల ప్రెసిడెంట్ ఆముదాల పరమేష్, శ్యామ్ టీడీపీ నాయకులు, పాల్గొన్నారు.

## అధిక ధరలకు మద్యం.. ప్రభుత్వ నిబంధనలకు తూట్లు.. చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ..

చీపురుపల్లి, జూలై 12, ప్రభాతవార్త



ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో అధిక ధరలకు మద్యాన్ని అమ్ముకుంటూ మద్యం వ్యాపారులు మందు బాబులను నిలువు దోపిడీ చేస్తున్నారు. ఎక్సెస్ సర్కిల్ పరిధిలో చీపురుపల్లి గరివిడి మండలాల్లో ప్రభుత్వం నిర్దేశించిన ధరలను మించి మద్యం అమ్మకాలు జరగడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సామాన్యులకు అందుబాటులో మద్యం ధరను ఉంచుతామంటూ కూటమి పాలకులు చేసిన హామీలు గాలిలో కలిసిపోయి అంటూ పలువురు ఆరోపణ చేస్తున్నారు. ప్రతి క్వార్టర్ సీసా పైన పది రూపాయలు అధిక ధరలను నిర్ణయిస్తూ వ్యాపారులు యదేచుగా అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నారు ఆరోపిస్తున్నారు. ప్రత్యేకించి చీపురుపల్లి గరివిడి మండలాల్లో మద్యం షాపు యజమానులు వారి ఇష్ట రాజ్యంగా ధరలను పెంచి నిలువు దోపిడీ చేస్తున్నారంటూ పలు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. దీనికి సంబంధించి సంబంధించిన ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చక్రవర్తిని వివరణ కోరగా ప్రభుత్వ నిర్దేశించిన ధరల ప్రకారమే మద్యం అమ్మకాలు జరపాలని లేని పక్షంలో వారి పైన చర్యలు తీసుకుంటామని ఆయన వివరణ ఇచ్చారు.




## గౌడు వీధిలో వైద్య శిబిరం

కురుపాం, జులై12, ప్రభాతవార్త

కురుపాం గ్రామంలో జ్వరాలు ప్రతి విధిలో ఉండటంతో వైద్య సిబ్బంది స్పందించారు. శనివారం కురుపాం గౌడు వీధిలో రావాడ రామభద్రపురం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ చీకటి శంకరరావు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. జ్వరాలపై అవగాహన పరిచారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. అందరికీ మలేరియా పరీక్షలు నిర్వహించమని ఎటువంటి మలేరియా పాజిటివ్‌లు రాలేదని, ప్రస్తుతం సీజనల్ వ్యాధులు మాత్రమే ఉన్నాయని డాక్టర్ అన్నారు. వైరల్ జరాలు ఉన్న ప్రాంతంలో ఇంటింటికి వైద్య సిబ్బంది చేత సర్వే నిర్వహిస్తున్న మన్నారు. ఇటువంటి వ్యాధులు వచ్చిన ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాలన్నారు.

## మినిస్టీరియల్ సంఘం అధ్యక్షుడిగా ప్రసాద్

నెల్లిమర్ల, జూలై 12, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నెల్లిమర్ల తాలూకా యూనిట్ అధ్యక్షుడుగా గుర్ల మండల పరిషత్ కార్యాలయ ఏవో ఏ.టి.వి. ప్రసాద్, కార్యదర్శిగా నెల్లిమర్ల మండల్ పరిషత్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ సర్వేశ్వర్రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక మండల పరి షత్ కార్యాలయంలో ఈ ఎన్నిక జరిగింది. సంఘం ఉపాధ్యక్షుడిగా జి.రామ్‌గోపాల్ (కల్వచర్ల), సంయుక్త కార్యదర్శిగా బి.కీర్తన (అలుగోలు), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బి.రోహిణి ( మోయిద), కోశాధికారిగా పి.శంకర రావు (నెల్లిమర్ల) ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్లుగా డిఏవిఆర్ ప్రభాకర్ (నెల్లిమర్ల), పి.శ్రీనివాసరావు (బొప్ప డం) ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా సంఘం జిల్లా నాయకుడు పి.ఎం.రవికుమార్ వ్యవహరించారు.

## సూపర్ సిక్స్ హామీలు అమలు చేసే వరకు పోరాడాలి : మాజీ ఎమ్మెల్యే కడుబండి

వేపాడ, జూలై12, ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చినందున ఆ హామీలు అమలు చేసే వరకు పోరాడాలని శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కోరారు. శనివారం మండల కేంద్రమైన వేపాడలో వైయస్సార్ సిపి విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లో చంద్రబాబు చేస్తున్నటువంటి మోసాలను, ఇచ్చిన మోసపూరిత హామీలను నాయకులు, కార్యకర్తలు ప్రతి గ్రామంలోని ప్రజలకు తెలియజేయాలని కోరారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేసే వరకు పోరాడటస్త్ర ప్రతిపక్షంగా మన బాధ్యతని, నిరంతరం రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మాజీ డిసిసిబి చైర్మన్ చినరామనాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్ కస్తూరి, ఎంపీపీ డి.సత్యవంతుడు, జడ్పిటిసి సేనాపతి అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు ముమ్ములూరి జగ్గుబాబు, వైస్ ఎంపీపీ ఈశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు దుల్ల మహేష్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకట్రావు, వైసిపి నాయకులు, పాల్గొన్నారు.

## 14న వైసిపి విస్తృత స్థాయి సమావేశం.. జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి

చీపురుపల్లి, జూలై 12, ప్రభాతవార్త



ఈనెల 14న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు సూరి టీ మోసం గ్యారంటీ కార్యక్రమంపై కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు చీపురుపల్లి జడ్పిటిసి ప్రతినిధి జిల్లా వైఎస్ఆర్సిపి ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు శనివారం విలేకరుల తెలిపారు. గరివిడిలోని వీకన్వెన్షన్ వాకాడ శ్రీను న్యూ కళ్యాణ మండపం ఆఫీసర్ ఎదురుగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అధ్యక్షతన జరగనున్న సమావేశానికి నాలుగు మండలాల నాయకులు ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు. జిల్లా పరిషత్ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బేలన్ చంద్రశేఖర్ తదితరులు హాజరుకాను నేపథ్యంలో నాలుగు మండలాల ఎంపీటీసీలు సర్పంచులు ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని ఆయన కోరారు.



## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

రామభద్రపురం, జూలై 12 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మన నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, రామభద్రపురం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు రామభద్రపురం, మండలంలోని గ్రామంలో ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండల టీడీపీ క్లస్టర్ ఇన్చార్జ్ గంటసాయి, తెలుగుదేశం నాయకులు వంగపండు భీమునాయుడు, కల్లూరు ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటికి సుపరిపాలనలో తొలి అడుగు

పార్వతీపురం, జూలై12, ప్రభాతవార్త

ప్రజల భవిష్యత్తు అవసరాలను తెలుసుకోవడమే ఇంటింటికి సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం అని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా వీరాంజనేయ స్వామి అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి అయిన సందర్భంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమం పట్టణంలోని 30 వార్డు, ఒకటో వార్డులో శనివారం ఉత్సాహంగా సాగింది. ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర ఆధ్వర్యంలో మంత్రి డోలా ముఖ్య అతిథిగా పాల్గొని వార్డు పరిధిలో తిరిగి ప్రజలను ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అభిప్రాయాలను అడిగారు, భవిష్యత్తులో వారి అవసరాల గురించి ప్రజల నుండి సమాచారం సేకరించారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి పాలన పట్ల ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని ప్రజల్లో గందరగోళం సృష్టించడానికి వైసిపి కుట్ర చేస్తూ ఉందని మండిపడ్డారు. గతంలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగుతోందని అన్నారు.

## కూటమి ప్రభుత్వం.. ప్రజల ప్రభుత్వం..



కురుపాం, జులై 12, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వము ప్రజల ప్రభుత్వమని ఇచ్చిన హామీలన్నీ ఏడాది కాలంలోనే పూర్తి చేసిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం కురుపాం మండలం పి.లేవిడి గ్రామంలో సుపరిపాలన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. వైసిపి ఐదేళ్ల పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమం కూటమి ఏడాది పాలనలోనే చేశామని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నామని అన్నారు. మండల పార్టీ కన్వీనర్ కలిశెట్టి కొండయ్య, ఏఎంసి చైర్ పర్సన్ కద్రక కళావతి, తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, మండల మహిళ సమైక్య అధ్యక్షురాలు మండంగి సుబ్బలక్ష్మి, శాంతి, లక్ష్మణరావు, చిన్నారావు, రమేష్ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## తాడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కిమిడి రామ్ మల్లిక్ నాయుడు



మెరకముడిదాం, జులై 12, ప్రభాతవార్త

మండలంలో గర్భాం గ్రామంలో అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించిన గర్భాం వన్ మాజీ ఎంపీటీసీ, కీర్తిశేషులు తాడ్డి అచ్చం నాయుడు భార్య తాడ్డి దమయంతి కుటుంబీకుల ను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు పరామర్శించి సంతాపం తెలిపారు. ఈమె మాజీ ఎమ్మెల్యే తాడ్డి రామారావు పెద్ద కోడలు. దమయంతి కుటుంబానికి సంతాపం తెలిపిన వారిలో మాజీ మండల అధ్యక్షులు కోట్ల మోతిలాల్ నాయుడు, తాడ్డి సన్యాసినాయుడు, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కెంగువ ధనంజయ, రాష్ట్ర పిఆర్టియు అసోసియేట్ అధ్యక్షుడు ఆల్తి రాంబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు తాడ్డి చంద్రశేఖర్, తాడ్డి శ్రీధర్, మండల రమణ మోహన్ రావు తదితరులు ఉన్నారు.

## పశుగ్రాసాల సాగుతో పాడి పశుసంపద అభివృద్ధి : పశు వైద్యాధికారిణి గాయత్రి

వేపాడ, జులై12, ప్రభాతవార్త



రైతులందరూ పశుగ్రాసాల సాగు చేపట్టినప్పుడే పాడి, పశుసంపదను అభివృద్ధి చేసుకోవచ్చని మండల పశు వైద్యాధికారిని కోరాడ గాయత్రి సూచించారు. పశుగ్రాస వారోత్సవాలలో భాగంగా శనివారం చినగుడిపాల గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. పాడి రైతులకు పశుగ్రాసం పెంపకం వలన కలిగే లాభాలు, పశుగ్రాస ప్రాముఖ్యత, పశుగ్రాస పెంపకం కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు పై అవగాహన కల్పించారు. ఉచిత పశు వైద్య శిబిరంలో 22 మంది పాడి రైతులకు చెందిన 27 పశువులకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోజంకి రామానాయుడు, పాల సంఘం అధ్యక్షులు కోట అప్పలనాయుడు, వి ఏ కనకరాజు, ఏ హెచ్ ఏ లు, నీలకంఠరాజపురం గోపాలమిత్ర పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న బియ్యం లారీని పట్టుకున్న విజిలెన్స్ అధికారులు



పాచిపెంట, జులై12, ప్రభాతవార్త

జాతీయ రహదారి పికోనవలస అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద శనివారం తెల్లవారు జాములో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం లారీని విజిలెన్స్ అధికారులు పట్టుకొని సీజ్ చేశారు. పార్వతిపురం మన్యం జిల్లా ప్రాంతీయ నిఘా అధికారి బి. ప్రసాదరావు వారి ఆదేశాల మేరకు విజిలెన్స్, రెవెన్యూ అధికార్లు పార్వతీపురం మన్యం జిల్లా, పాచిపెంట మండలం పి కోనవలస చెక్ పోస్ట్ వద్ద ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించు చుండగా కొత్తూరు మండలం కడుమ గ్రామం నుండి ఒడిశా రాష్ట్రం (నవరంగాపూర్)కు పిడిఎస్ బియ్యంతో ఏపి 39-యుయు-4289 లారీను తనిఖీ చేయగా వాహనం నందు దాదాపు రూ.15,83,400 విలువ గల 34,800 కిలోల బరువున్న 700 బస్తాల బియ్యంను కడుమ గ్రామం నకు చెందినరైస్ మిల్ ఓనర్ గోవింద రావు అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. విచారణలో పైన పేర్కొన్న పిడిఎస్ బియ్యం కొత్తూరు మండలం, కడుమ గ్రామంలోని తెల్ల కార్డు లబ్ధిదారుల నుండి సేకరించి ఒడిశా రాష్ట్రంలోని నవరంగాపూర్ నందు అమ్ముతామని లారీ డ్రైవరు తెలియ చేసాడు. పిడిఎస్ బియ్యం, లారీను స్వాధీనం చేసుకుని సిఎస్‌డిటి, ఈసి చట్టం 1955లోని 6(ఎ), 7(1) సెక్షన్ల కింద గోవింద రావు, మానేపల్లి వెంకటేష్ (వాహన డ్రైవర్)లపై కేసులు నమోదు చేయమని, అవసరమైన క్రిమినల్ చర్యలు తీసుకోమని సిఎస్‌డిటిపై తనిఖీలలో విజిలెన్స్ అధికారులు ఇన్స్పెక్టర్ సింహాచలం, సబ్ ఇన్స్పెక్టర్ రామా రావు, పోలీస్ కానిస్టేబుళ్లు పురుషోత్తమ, తిరుపతిరావు సిఎస్‌డిటి హేమలత, పాల్గొన్నారు.

## ఇళ్ల పట్టాల పంపిణీకి అర్హుల జాబితా సిద్ధం చేయండి

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, జులై12, ప్రభాతవార్త



ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీకి స్థలాన్ని సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ అంశాలపై శనివారం నందిగాం మండలంకు సంబంధించి, పలాస, టెక్కలి మండలాల రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ప్రస్తుతం గృహ నిర్మాణ లే అవుట్లులో ఎంతమంది లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకొన్నది, నిర్మాణం జరపవలసిన లబ్ధిదారుల వివరాలు అధికారులను ప్రశ్నించగా నందిగాం మండలంలోని లే అవుట్‌లో 1453 గృహాలు అర్హులకు మంజూరు చేయగా 236 మంది లబ్ధిదారులు ఇల్లు నిర్మాణం జరపగా, 1021 ఇళ్ల స్థలాలు ఖాళీగా ఉన్నాయని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆర్డీవోలు కృష్ణమూర్తి, వేంకటేష్, సంబంధిత తాసిల్దార్‌లు పాల్గొన్నారు.

## జోరు వానలో మంత్రి అచ్చెన్నాయుడు పర్యటన



సంతబొమ్మాళి, జులై 12,ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం దండుగోపాల పురం గ్రామంలో సూపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం జోరు వానలో పర్యటన సాగింది. వాన కురుస్తున్నా మంత్రి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు మీకు ఏమి అందయా అంటూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలో అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ మంత్రి ఇంటింటికి తిరిగారు. ఈ సందర్భంగా మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రకారం కొన్ని సంక్షేమ పథకాలు అమలు చేశామని,మరికొద్ది రోజుల్లో ఇంకా మిగిలినవి ప్రజలకు చేరువు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఎల్ ఎల్ నాయుడు, బాడాన రమణమ్మ, స్థానిక ప్రజా ప్రతినిధులు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరంగి వసంత రావు, పంగ అసిరినాయుడు, బెండి అరుణ్ కుమార్, అట్టాడ తిరుపతి రావు,తదితరులు పాల్గొన్నారు.

13-7pg10exACR.qxd/p:13-7pg10exACR.qxd 1/1/02 7:18 AM Page 1





మహిళల ప్రపంచకప్‌లో..

# వంతిక సంచలనం

## వరల్డ్ మాజీ ఛాంపియన్ ఉషెనినా ఓటమి

**న్యూఢిల్లీ:** ఫిడే మహిళల చెస్ ప్రపంచ కప్-2025లో భారత క్రీడాకారిణి వంతికా అగర్వాల్ టైబ్రేకర్లలో మాజీ ప్రపంచ ఛాంపియన్ అన్నా ఉషెనినాను ఓడించి సంచలన విజయంతో మూడో రౌండ్‌కు చేరుకుంది. ఉషెనినాతో జరిగిన రెండో క్లాసికల్ గేమ్‌లో బ్లాక్ పావులతో ఓడిపోయిన తర్వాత టైబ్రేక్‌లోకి వెళ్లాల్సి వచ్చిన అగర్వాల్, బ్లిట్జ్ టైబ్రేక్‌లలో నిర్ణయాత్మక దెబ్బ కొట్టింది. 15 నిమిషాల మరియు 10 నిమిషాల రాపిడ్ టైమ్ కంట్రోల్ టైబ్రేక్ గేమ్‌లలో అగర్వాల్ మరియు ఉషెనినా డ్రాగా ముగిసిన తర్వాత ఇది జరిగింది. టైబ్రేకర్లలో అగర్వాల్ తొలి బ్లిట్జ్ గేమ్‌ను తెల్ల పావులతో గెలిచి, తన ప్రతిభను చాటుకుంది. ముందుకు సాగడానికి ఒక డ్రా మాత్రమే అవసరం కావడంతో, నల్ల పావులతో పటిష్టమైన రక్షణాత్మక ఆటతో భారత క్రీడాకారిణి తన స్థానాన్ని నిలుపుకుంది. ఉషెనినాతో జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో అగర్వాల్ 4-5, 3-5 తేడాతో విజయం సాధించి మూడవ రౌండ్‌లోకి ప్రవేశించింది. అయితే పద్మిని రౌత్, ప్రియాంక కె ఈ టోర్నీ నుండి నిష్క్రమించారు. మరో చోట, ఇద్దరు భారతీయులు పద్మిని రౌత్ మరియు ప్రియాంక టైబ్రేకర్లలో తమ తమ మ్యాచ్‌లను ఓడిపోయి పోటీకి వీడ్కోలు పలికారు. అలెగ్జాండ్రా కోస్టెనిక్‌తో తలపడిన రౌట్, టైబ్రేక్‌లలో ఎక్కువ భాగం తన ఆధిక్యాన్ని నిలుపుకుంది కానీ చివరికి బ్లిట్జ్ సమయ నియంత్రణలో విఫలమైంది. ఇద్దరి మధ్య జరిగిన రెండు క్లాసికల్ గేమ్‌ల మాదిరిగానే, 15 నిమిషాల రాపిడ్ గేమ్‌లు డ్రాగా ముగిశాయి.




# ఎటిపి ఛాలెంజర్‌లో సెమీస్‌కు సుమిత్

## మాగ్జిమ్‌పై మూడు సెట్ల ఘన విజయం


**న్యూఢిల్లీ:** ఎటిపి ఛాలెంజర్‌లో భారత ఆటగాడు సుమిత్ నాగల్ మాగ్జిమ్ మ్రూవాపై మూడు సెట్ల విజయంతో సెమీఫైనల్‌కు దూసుకెళ్లాడు. ఈ టోర్నీలో సుమిత్ తన రెడ్‌హాట్ ఫామ్‌ను కొనసాగించాడు, చెక్ రిపబ్లిక్‌కు చెందిన రైజింగ్ స్టార్ మాగ్జిమ్ మ్రూవాను 6-1, 3-6, 6-1 తేడాతో ఓడించి సెమీఫైనల్లో స్థానాన్ని ఖాయం చేసుకున్నాడు. తొలి సెట్‌లో రెండుసార్లు మ్రూవాను బ్రేక్ చేసిన అద్భుతమైన ఆరంభం తర్వాత, చెక్ ఆటగాడు ఘనమైన రిటర్న్‌లు మరియు మెరుగైన కోర్టు కవరేజ్‌తో స్పందించడంతో నాగల్ రెండవ సెట్‌లో నెట్టబడ్డాడు. అయితే నాగల్ త్వరగా తిరిగి కోలుకుని క్లిష్టమైన క్షణాల్లో సమతుల్యత మరియు పరిపక్వతను ప్రదర్శించి, నిర్ణయాత్మక జట్టుపై ఆధిపత్యం చెలాయించాడు. నాగల్ అత్యుత్తమ స్థిరత్వాన్ని ప్రదర్శించడంతో మొత్తం 74 పాయింట్లను గెలుచుకున్నాయి, మ్రూవా 55 పాయింట్లు సాధించాడు, మ్రూవా 4/5తో పోలిస్తే 7/8 బ్రేక్ పాయింట్లను మార్చాడు, మొదటి సర్వ్‌లో 67 శాతం విజయం మరియు రెండవ సర్వ్‌లో 56 శాతం విజయం సాధించాడు. అతను 32 రిసీవింగ్ పాయింట్లను కూడా గెలుచుకున్నాడు. నాగల్ కేవలం 1 ఏస్ మాత్రమే కొట్టి 2 డబుల్ ఫాల్ట్‌లు చేసినప్పటికీ, అతను సుదీర్ఘ ర్యాలీలలో స్థిరంగా నిలిచి బేస్‌లైన్ ఎక్స్ఛేంజ్‌లలో మ్రూవాను అధిగమించాడు. వరుసగా అతనికి గరిష్టంగా 11 పాయింట్లు లభించాయి. ఈ విజయంతో, నాగల్ ఇప్పుడు ట్రీస్టేలో వరుసగా ఐదు మ్యాచ్‌లను గెలుచుకున్నాడు.

# డైమండ్ లీగ్‌లో అవినాష్ ఔట్

**న్యూఢిల్లీ:** మొనాకోలో జరిగిన 2025 డైమండ్ లీగ్ మీట్‌లో పురుషుల 3000 మీటర్ల స్టీపుల్‌చేజ్‌లో భారత అథ్లెట్ అవినాష్ సాబుల్ పరుగు పందెంలో పడిపోవడంతో మధ్యలోనే నిష్క్రమించాడు. 30 ఏళ్ల సాబుల్ తన పరుగుకు ఒక నిమిషం కంటే ఎక్కువ సమయం ఉండగా, తన ముందు నడుస్తున్న పోటీదారుని ఎదుర్కొనే ప్రయత్నంలో బ్యాలెన్స్ కోల్పోయి వాటర్ రన్ సమయంలో జారిపడ్డాడు. ఈ పతనం వల్ల ఆసియా ఛాంపియన్ రేసు నుండి వైదొలగాల్సి వచ్చింది, అతని పేరుకు ఎదురుగా దీవీనీ రికార్డ్ అయింది. స్టేడ్ లూయిస్ II స్టేడియంలో ఉన్న వాలంటీర్ల సహాయంతో సేబుల్‌ను ట్రాక్ నుండి కుంటుతూ కనిపించాడు. రెండుసార్లు ఒలింపిక్ ఛాంపియన్ అయిన మొరాకోకు చెందిన సౌఫియానే ఎల్ బక్కాలి 8:03.18 సెకన్లలో గమ్యాన్ని చేరుకుని రేసును గెలుచుకున్నాడు. ఈ సంవత్సరం మే ప్రారంభంలో జరిగిన 2025 ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో సేబుల్ బంగారు పతకాన్ని గెలుచుకున్నప్పటికీ, ఇప్పటివరకు అతను ఈ సీజన్‌లో తన అత్యుత్తమ ప్రదర్శనను కనబరచలేదు. ఈ సంవత్సరం అతను ఇంకా 8:20 సెకన్ల కంటే తక్కువ సమయం తగ్గలేదు మరియు దక్షి ణ కొరియాలోని గుమిలో జరిగిన ఆసియా ఛాంపియన్‌షిప్‌లలో నమోదు చేసిన 8:20.92 సెకన్ల సీజన్ బెస్ట్‌ను కలిగి ఉన్నాడు. టోక్యోలో 2025 ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లు వేగంగా సమీపిస్తున్న తరుణంలో, మొనాకోలో పతనం సేబుల్‌కు మరియు ప్రపంచ వేదికపై భారతదేశం మంచి ప్రదర్శన ఇవ్వాలనే ఆశలకు మరింత ఆటంకం కలిగిస్తుంది.







# ఆసియా కప్ 2025 రద్దు

## కీలక నిర్ణయం దిశగా భారత్, శ్రీలంక

**న్యూఢిల్లీ:** మరో రెండు నెలల్లో జరగాల్సిన ఆసియా కప్-2025 మరింత ఇబ్బందుల్లో పడింది. ఇప్పుడు టోర్నమెంట్ రద్దు అయ్యే అవకాశం ఉంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి, శ్రీలంక క్రికెట్ కీలక అడుగు వేసి జులై 24న ఢాకాలో జరగనున్న ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశానికి హాజరు కాకూడదని నిర్ణయించుకున్నాయి. ఆరు దేశాల అసియా కప్ టోర్నీ ప్రారంభానికి రెండు నెలల కన్నా తక్కువ సమయం మిగిలి ఉన్న నేపథ్యంలో రెండు బోర్డులు ఈ నిర్ణయం తీసుకున్నాయి. సమావేశం ప్రణాళిక ప్రకారం జరుగుతుందని ఐసీసీ ధృవీకరించినప్పటికీ, భారత్, శ్రీలంక లేకపోవడం ఈ టోర్నమెంట్ భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తోంది. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 5 నుంచి ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి. కానీ అంతకు ముందు, ఈ నెల 24న ఢాకాలో జరగనున్న ఏసీసీ సమావేశంలో బీసీసీ, శ్రీలంక క్రికెట్ పాల్గొనకపోవడం వల్ల టోర్నమెంట్ జరగడంపై ప్రశ్నలు తలెత్తాయి. ఏసీసీ సమావేశం ఢాకాలో జరగడంపై బీసీసీఐ అభ్యంతరం వ్యక్తం చేసింది. పాకిస్తాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ ప్రస్తుతం ఏసీసీ అధ్యక్షుడిగా ఉన్నారు. భారత జట్టు బంగ్లాదేశ్ పర్యటనను నిరవధికంగా వాయిదా వేయాలని బీసీసీఐ ఇటీవల బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ)ని ఒప్పించింది. ఈ పర్యటన ఆగస్టులో జరగాల్సి ఉంది. కానీ ఏసీసీ ఢాకాలో తన సమావేశాన్ని నిర్వహించింది, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) హైబ్రిడ్ మోడల్‌పై అంగీకరించిందని, దీని కింద పాకిస్తాన్ వేరే దేశంలో ఏదైనా అంతర్జాతీయ టోర్నమెంట్‌లో భారత్‌తోమ్యాచ్‌లు ఆడుతుందని స్పష్టమవుతోంది. యాదృచ్ఛికంగా బీసీసీఐ, శ్రీలంక క్రికెట్ ఆగస్టులో పరిమిత ఓవర్ల సిరీస్‌ను నిర్వహించాలని యోచిస్తున్నాయి. ఏసీసీ తన అధికారులను ఢాకాకు పంపడానికి బోర్డు నిరాకరించింది. ఆసియా కప్ వాయిదావేస్తే, బీసీసీసీ మరోసిరీస్ నిర్వహించాలని పరిశీలిస్తోంది. ఆసియా కప్ సెప్టెంబర్ 5 నుంచి జరిగే అవకాశం ఉంది. ఆ సమయంలో భారతదేశంతో క్రికెట్ ఆడటానికి శ్రీలంక, ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు ఆసక్తి చూపుతోంది. ఈ సంవత్సరం పాకిస్తాన్ హాకీ జట్లకు ఆతిథ్యం ఇవ్వడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినా క్రికెట్ విషయంలో స్పష్టత రాలేదు. ఏసీసీ శ్రద్ధ చూపకపోతే, బీసీసీఐ కూడా ఆసియా కప్ నుంచి వైదొలగవచ్చు.

ఆర్చరీ ప్రపంచ కప్‌లో..

# సెమీస్‌కు సురేఖ, ఫర్నీత్

## రెండో రౌండ్‌లోనే నిష్క్రమించిన రిషబ్, అమన్



**న్యూఢిల్లీ:** ఈ సీజన్‌లో జరిగిన ఆర్చరీ ప్రపంచ కప్ నాల్గవ దశలో భారత క్రీడాకారిణి వెన్నం జ్యోతి సురేఖ, పర్నీత్ కౌర్ కాంపౌండ్ మహిళల సెమీఫైనల్‌కు చేరారు. క్వాలిఫికేషన్ రౌండ్‌లో అగ్రస్థానంలో నిలిచిన జ్యోతి, క్వార్టర్ ఫైనల్‌లో టర్కిష్ ఆర్చర్ హాజల్ బురున్‌ను 147-144 తేడాతో ఓడించి, కొరియాకు చెందిన హాన్ సెంగ్యోన్‌తో ఫైనల్‌ఫోర్ మీట్‌కు సిద్ధమైంది. ఇక పర్నీత్ టర్కీకి చెందిన ఓజ్నూర్ క్యూర్ గిర్డిని 142-141 తేడాతో ఓడించి తన తొలి ప్రపంచ కప్ సెమీఫైనల్‌కు చేరుకుంది. అర్హత రౌండ్‌లో ఆమె 702 పాయింట్లతో తన వ్యక్తిగత అత్యుత్తమ స్కోరు 704 కంటే కేవలం రెండు పాయింట్లు దూరంలో ఉంది. ఇప్పుడు ఆమె మొదటి ప్రపంచ కప్ పోడియంకు రెండు మ్యాచ్‌ల దూరంలో ఉంది. సెమీఫైనల్‌లో కౌర్ ప్రస్తుత యూరోపియన్ ఛాంపియన్ గిబ్సన్‌తో తలపడుతుంది, ఆసియా క్రీడల ఛాంపియన్ మరియు సహచరురాలు జ్యోతి లేదా అంటాల్య రన్నరప్ హాన్‌గ్యోన్‌తో ఫైనల్ (లేదా కాంస్య ఫైనల్)లో తలపడుతుంది. పురుషుల వ్యక్తిగత ఈవెంట్‌లో టాప్ సీడ్ రిషబ్ యాదవ్, అమన్ సైని, ప్రియాంష్ అందరూ రెండో రౌండ్‌లోనే నిష్క్రమించగా, ప్రథమేష్ బాలచంద్ర ఫుగే తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు. రికర్వ్ ఆర్చరీలో, పురుషులు మరియు మహిళల జట్లు తమ తొలి రౌండ్‌లోనే నిరాశపరిచాయి. నాల్గవ సీడింగ్ కారణంగా రెండవ రౌండ్ నుండి తమ ప్రచారాన్ని ప్రారంభించిన అంకితా భకత్, దీపికా కుమారి మరియు 15 ఏళ్ల అరంగేట్రం క్రీడాకారిణి గతా ఖడకేలతో కూడిన మహిళల త్రయం ఫ్రాన్స్ చేతిలో 35 తేడాతో ఓడిపోయింది. పురుషుల త్రయం ధీరజ్ బొమ్మదేవర, రాహుల్ సింగ్ మరియు నీరజ్ చౌహాన్ బ్రెజిల్ చేతిలో 26 తేడాతో ఓడిపోయారు.



# ఐఫోన్17 తయారీ భారత్‌లోనే!


## ఇప్పటికే చైనా నుంచి విడిభాగాల దిగుమతి

**ముంబయి, జూలై 12:** ఆపిల్ ఐఫోన్17 తయారీ భారత్‌లో రెడీ అవుతోంది. ఇందుకు సంబంధించిన విడిభాగాలను ఐఫోన్‌లు తయారు చేసే ఫాక్స్‌కాన్ కంపెనీ ఇప్పటికే దిగుమతి చేసుకుంది. చైనా నుంచి ఫాక్స్‌కాన్ దిగుమతి చేసుకున్న విడిభాగాలను చూస్తే కస్టమ్స్ రికార్డుల్లో పదిశాతం ఐఫోన్ 17 విడిభాగాలే ఉన్నాయి. ఐఫోన్14, ఐఫోన్16 మోడళ్లకు సంబంధించిన విడిభాగాలతో పాటు ఐఫోన్ 17 భాగాలు కూడా ఉన్నట్లు తేలింది. అలాగే ఉత్పత్తిని పెంచడంతోపాటు ఐఫోన్ 17 తయారీ ఈనెలలోనే ప్రారంభం అవుతుంది. భారీస్థాయిలో ఉత్పత్తిని మాత్రం ఆగస్టు మొదటి వారం నుంచే ప్రారంభిస్తుంది. మొత్తంగాచూస్తే అధికారికంగా సెప్టెంబరులోనే ఐఫోన్17 లాంచ్ చేయాలన్న లక్ష్యంతో ఉన్నట్లు అంచనా. అటు చైనా, ఇటు భారత్ రెండు దేశాల్లోను ఐఫోన్17ను ఉత్పత్తి చేయాలని ఆపిల్ సంస్థ భావిస్తోంది. వాస్తవానికి ఆపిల్ కంపెనీ చైనా తయారీ ఐఫోన్ల కంటే భారత్‌లో తయారయ్యే ఐఫోన్లనే అమెరికా మార్కెట్‌కు తరలించాలని యోచిస్తోంది.2026 నాటికల్లా అమెరికా మార్కెట్‌లో భారత్ తయారీ ఐఫోన్లు ఉంటాయని అంచనా. గడచిన కొన్నేళ్లుగా ఆపిల్ కంపెనీ చైనా, భారత్ యూనిట్లలోనే ఉత్పత్తి అవుతున్నాయి. ఐఫోన్ 14 భారత్‌లో అయితే చైనాలో తయారయిన ఆరువారాల తర్వాత ప్రారంభం అవుతుంది. అయితేఐఫోన్15 మాత్రం ఏకకాలంలో రెండుదేశాల్లోను తయారయ్యాయి. తైవాన్‌కు చెందిన ఫాక్స్‌కాన్ ఆపిల్ కంపెనీ అతిపెద్ద తయారీదారుగా నిలిచింది. భారత్‌ల బెంగళూరులో అతిపెద్ద అసెంబ్లింగ్ యూనిట్‌ను ఏర్పాటుచేసింది. చైనాలో తన ఉత్పత్తిని మరింత పటిష్టం చేయడంతో బెంగళూరు యూనిట్‌లో సిబ్బందిని కుదిస్తోంది. చైనా కస్టమ్స్‌పరంగా కొన్ని ఆంక్షలవల్ల కీలక విడిభాగాలు దిగుమతులకు ఆటంకం కలగుతున్నది. దీనివల్ల భారత్ తయారీలో ఐఫోన్17కు జాప్యం జరిగే అవకాశంలేకుండా ఈ సారి ముందస్తు వ్యూహంతోనే విడిభాగాలను దిగుమతి చేసుకుంది. దీనితో ఈనెల చివరినుంచే ఐఫోన్17 తయారీ సెప్టెంబర్‌లో లాంచింగ్ జరిపే విధంగా ఆపిల్ సన్నాహాలు చేస్తోంది.




# వచ్చే వారం 127 కంపెనీల త్రైమాసిక ఫలితాలు..

**ముంబై, జులై 12:** వచ్చే వారం దాదాపు 127 కంపెనీలు తమ మొదటి త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ప్రకటించనున్నాయి. ఈ కంపెనీలు 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ఆదాయాలను సమీక్షించి ఆమోదించడానికి తమ బోర్డు సమావేశాలను నిర్వహిస్తాయి. ఈ కంపెనీలు ఫైనాన్స్, మౌలిక సదుపాయాలు, రియల్ ఎస్టేట్, హాస్పిటాలిటీతో సహ వివిధ రంగాలకు చెందినవి. ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీసంస్థ ఓలా ఎలక్ట్రిక్, అగ్రశ్రేణి రుణదాతలు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకుల ఫలితాలను కూడా నిశితంగా పరిశీలిస్తారు. టాటా గ్రూప్ సంస్థలు టాటా టెక్నాలజీస్, టాటా కమ్యూనికేషన్స్ కూడా ఈ వారం ఆదాయాలను ప్రకటించనున్నాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి కంపెనీ ఆర్థిక ఫలితాలను జులై 18న ప్రకటించనుంది. జులై 14న ఆటమ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, బెనారస్ హోటల్స్ లిమిటెడ్, సెటాడెల్ రియాల్టీ అండ్ డెవలపర్స్ లిమిటెడ్, భవానీ కేబుల్ టెల్ అండ్ డేటాకామ్ లిమిటెడ్, ఇన్ఫోమీడియా ప్రెస్ లిమిటెడ్, ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్, రాయల్ ఇండియా కార్పొరేషన్ లిమిటెడ్, సంభవ్ స్టీల్ ట్యూబ్స్ లిమిటెడ్, టాటా టెక్నాలజీస్ లిమిటెడ్, తేజస్ నెట్‌వర్క్స్ లిమిటెడ్, షార్ప్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్, స్పేస్ ఇంక్యుబాట్రిక్స్ టెక్నాలజీస్ లిమిటెడ్, శ్రీ స్టీల్ వైర్ రోప్స్ లిమిటెడ్, ఆర్‌జిఎఫ్ కేపిటల్. జులై 15న జియోజిత్ ఫైనాన్షియల్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్, ఐసిఐసిఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్. జులై 16న ఏంజెల్ వన్ లిమిటెడ్, డి.బి.కార్ప్ లిమిటెడ్, ఐటిసి హోటల్స్ లిమిటెడ్. జులై 17న హెచ్‌డిఎఫ్‌సి అసెట్ మేనేజ్‌మెంట్, హెరిటేజ్ ఫుడ్స్, ఇండియన్ హోటల్స్, జియోఫైనాన్షియల్, పాలీక్యాబ్ ఇండియా, షాపర్స్ స్టాప్ లిమిటెడ్, సౌత్ ఇండియన్ బ్యాంకు. జులై 18న ఎఎస్ఐ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఎల్‌అండ్‌టిఫైనాన్స్, మహీంద్రా ఇపిసి ఇరిగేషన్, మంగళూరు రిఫైనరీ అండ్ పెట్రోకెమికల్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్. జులై 19న ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు లిమిటెడ్, ఇండియా సిమెంట్స్ లిమిటెడ్, జెకె సిమెంట్ లిమిటెడ్, శేషసాయి పేపర్ అండ్ బోర్డ్స్ లిమిటెడ్ వంటి తదితర సంస్థలు ఫలితాలను వెల్లడించనున్నాయి.




వాణిజ్యం

# మెర్సిడెస్ బెంజ్ అమ్మకాల జోరు

**ముంబై, జులై 12:** మెర్సిడెస్ బెంజ్ ఇండియా 2025 ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 4,238 యూనిట్లకు విక్రయించినట్లు కంపెనీ తెలిపింది. ఇది గత సంవత్సరం కంటే 10శాతం వృద్ధి చెందింది. కోర్, టాప్-ఎండ్ లగ్జరీ వాహనాలకు బలమైన డిమాండ్‌తో మొదటి త్రైమాసికం 2026లో అత్యుత్తమ అమ్మకాల పనితీరు సాధించబడింది. ఈ అమ్మకాల ఊపు టాప్-ఎండ్ లగ్జరీ బిఇవి పోర్ట్‌ఫోలియోలో బలమైన త్వరణం ద్వారా కూడా నడపబడింది. ఇది మొత్తం అమ్మకాల పరిమాణంలో దాని వ్యాప్తిని పెంచింది అని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. విక్రయ ప్రవేశ విభాగంలో ధరల సవాళ్లతో సహా విదేశీ ఫోరెన్సి హెచ్చుతగ్గులు, ధరల పెరుగుదల, మార్కెట్ డైనమిక్స్ వంటి సూక్ష్మ-ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ రికార్డు అమ్మకాల పనితీరు సాధించబడిందని వెల్లడించింది. టాప్-ఎండ్ లగ్జరీని బలోపేత చేయడంపై మా పదునైన దృష్టి కస్టమర్ ప్రాధాన్యతలను ప్రభావితం చేయడంలో, మెర్సిడెస్ బెంజ్‌ను భారత దేశంలో అత్యంత లగ్గరీ బ్రాండ్‌గా విభిన్నంగా మార్చడంలో విజయవంతమైంది అని మెర్సిడెస్-బెంజ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్‌అండ్ సిఇఒ సంతోష్ అయ్యర్ అన్నారు. కంపెనీ తన బెస్ట్ సెల్లింగ్ లగ్జరీ ఎస్‌యువిలలో ఒకదానికి స్పోర్టీ డైనమిక్ క్యారెక్టర్‌ను అందిస్తూ జిఎల్‌ఎస్ ఎఎంజి లైన్ లగ్జరీ ఎస్‌యువిని ప్రారంభించినట్లు కూడా ప్రకటించింది.





# 'ఎక్స్' ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌పై భారీ తగ్గింపు

**వాషింగ్టన్, జులై 12:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన సామాజిక మాధ్యమం ఎక్స్ భారత్‌లోని యూజర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. దేశంలో ఎక్కువ మంది యూజర్లకు చేరువయ్యేందుకు ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌ను భారీగా 48శాతం తగ్గిస్తున్నట్లు తన నిర్ణయాన్ని ప్రకటించింది. భారత్‌లోని యూజర్లకు ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ కోసం ఇప్పటివరకు నెలకు రూ.900 వసూలు చేయగా.. దానిని రూ.470కి తగ్గించింది. ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌ను తీసుకున్న వినియోగదారులు బ్లూటిక్ పొందడం సహా సుదీర్ఘ పోస్టులు చేసుకోవడానికి సంస్థ వీలు కల్పిస్తోంది. వెబ్ మోడ్‌లో ఎక్స్‌ను వినియోగించే వారికి ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ కూడా ఇప్పుడు రూ.650 నుంచి నెలకు రూ.427కి తగ్గించింది. నెలవారీ బేసిక్ సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలను రూ.243.75 నుంచి రూ.170కి దాదాపు 30 శాతం తగ్గించింది. బేసిక్ వినియోగదారుల వార్షిక సబ్‌స్క్రిప్షన్‌లను కూడా రూ.2,590.48 నుంచి రూ.1,700 తగ్గించినట్లు ఎక్స్ వెల్లడించింది. తన ప్లాట్‌ఫామ్ ఆదాయాన్ని పెంచుకోనేందుకు ఎక్స్ 2023 అక్టోబర్‌లో తొలి సారి ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ తీసుకొచ్చింది. యాడ్ ఫ్రీ ఎక్స్‌పీరియన్స్, సుదీర్ఘ ఆర్టికల్స్ రాసే సౌలభ్యం, సూపర్‌గ్రోక్, గ్రోక్ 4 వంటి ఎఐ ఫీచర్ వంటి ప్రత్యేక యాక్సెస్‌ను ఇది వినియోగదారులకు అందిస్తోంది. ఈ ప్లాన్‌ను కూడా తాజాగా రూ.3,470 నుంచి రూ.2,570కి తగ్గించినట్లు ఎక్స్ వెల్లడించింది. మొబైల్‌లో ప్రీమియం ప్లస్ ప్లాన్‌ను వినియోగించే వారికి గతంలో నెలకు రూ.5,100 ఖర్చు అవుతుండగా, ప్రస్తుత తగ్గింపుతో కేవలం రూ.3,000లకే అందుబాటులోకి వస్తోంది.



# సావరిన్ ఫండ్స్ పెట్టుబడుల తేదీ పొడిగింపు

**న్యూఢిల్లీ, జులై 12:** ఆర్థిక చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత బడ్జెట్ ప్రకటనను అమలు చేయడానికి, పన్ను మినహాయింపులను పొందడానికి 40 సావరిన్ వెల్త్ ఫండ్స్ (ఎస్‌డబ్ల్యూఎఫ్‌లు), పెన్షన్ ఫండ్స్ (పిఎఫ్‌లు) పెట్టుబడి పెట్టే తేదీని మరో ఐదు సంవత్సరాలు పొడిగిస్తున్నట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫై చేసింది. ఇంతకు ముందు ఈ మినహాయింపు మార్చి 31, 2025న ముగిసింది. కానీ ఇప్పుడు మార్చి 31, 2030 వరకు చేసిన పెట్టుబడిపై వచ్చే ఆదాయానికి ఆదాయపు పన్ను మినహాయింపు లభిస్తుంది. ప్రయోజనం పొందే నిధులలో ఎంఐసి రెడ్‌వుడ్ 1 ఆర్‌ఎస్‌సి లిమిటెడ్ అబుదాబి, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన ఎస్‌డబ్ల్యూఎఫ్, డాగెన్‌హామ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, సింగపూర్‌కు చెందిన ఎస్‌డబ్ల్యూఎఫ్, ఎఐఎంసిఒ ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, కెనడా పెన్షన్ ప్లాన్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డ్, క్రైస్సే డి డిపోట్ ఎట్ ప్లేస్‌మెంట్ డు క్యూబెక్, బ్రిక్లేయర్స్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, డాగెన్‌హామ్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ నార్ఫండ్, నార్వే ప్రభుత్వంతో పాటు ఇతరులు ఉన్నారు. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 10లోని క్లాజ్ (23ఎఫ్ఇ) డివిడెండ్, వడ్డీ, దీర్ఘకాలిక మూలధన లాభాలు, భారతదేశంలో చేసిన పెట్టుబడి నుంచి ఉత్పన్నమయ్యే కొన్ని ఇతర ఆదాయంలో పేర్కొన్న వ్యక్తులకు ఆదాయం నుంచి మినహాయింపును అందిస్తుంది. నిర్దిష్ట వ్యక్తులలో ఎస్‌డబ్ల్యూఎఫ్, పిఎఫ్ ఉన్నాయి. ఇవి కొన్ని షరతులను నెరవేరుస్తాయి. కేంద్ర ప్రభుత్వం ద్వారా తెలియచేయబడతాయి. అటువంటి షరతు ప్రకారం, పేర్కొన్న పెట్టుబడి చేసిన తేదీ నుంచి ప్రారంభమై గడువు తేదీలోపు అటువంటి పెట్టుబడిని రద్దు చేసిన తేదీ వరకు గడువులోని అన్ని సంబంధిత మునుపటి సంవత్సరాలకు అసెస్సీ ఆదాయ రిటర్న్ దాఖలు చేయాలి. మరొక షరతు ప్రకారం అంచనాదారుడు భారతదేశం లోపల లేదా వెలుపల ఇలాంటి స్వభావం గల పెట్టుబడి తప్ప మరే ఇతర వాణిజ్య కార్యకలాపాలను చేపట్టకూడదు.



# ఐపిఒకు ఇన్‌ఫ్రా సామగ్రి లీజింగ్ కంపెనీ

**ముంబై, జులై 12:** ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పరికరాలను అద్దెకిచ్చే అగ్‌కాన్ ఎక్విప్‌మెంట్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకి రానుంది. ఇందుకు అనుగుణంగా కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ దాఖలుచేసింది. ఐపిఒలో భాగంగా రూ.332కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. వీటికి జతగా కంపెనీ ప్రమోటర్లు 94 లక్షల షేర్లను విక్రయానికి ఉంచనున్నారు. ఈక్విటీ జారీ నిధుల్లో రూ.168 కోట్లు రుణ చెల్లింపులకు, రూ.84 కోట్లు పరికరాల కొనుగోళ్లకు, మరికొన్ని నిధులు సాధారణ కార్పొరేట్ అవసరాలకు వెచ్చించనుంది. 2003లోఏర్పాటైన హర్యానా కంపెనీ ప్రధానంగా మౌలిక రంగ కంపెనీలకు పరిశ్రమ సంబంధిత పరికరాలను అద్దె ప్రాతిపదికన సమకూర్చుతుంది.గతేడాది ఆదాయం 20శాతం పెరిగి రూ.164 కోట్లకు చేరగా, నికర లాభం 36శాతం పెరిగి రూ.31 కోట్లకు చేరింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.